ANDHRA LEGISLATIVE ASSEMBLY.

**Friday, 3rd February 1956.**

---

The House met in the Assembly Hall, Kurnool, at One of the Clock, Mr. Speaker (The Hon. Sri R. Lakshminarasimham Dora) in the Chair.

## I. QUESTIONS AND ANSWERS.

### Starred questions

*Training of Stockman-compounders as Veterinary and Livestock Inspectors.*

286—

* 156 Q.—SRI M. RAJESWARA RAO:—Will the Hon. the Chief Minister be pleased to state whether there is a proposal with the Government to take the Stockman-compounders for training as Veterinary and Livestock Inspectors without reference to qualifications if they put in ten years of service as Stockman-compounders ?

THE HON. DR. B. GOPALA REDDI:—No, Sir.

SRI V. VISWESWARA RAO: — అధ్యక్షా, ఈ కాంపౌండర్ల విషయములో యిప్పటికే training అయినవారు ఉంటున్నారు. అందు వల్ల వీరిని Veterinary First Aid Centres లో Compounders గా నియమించే విషయము ప్రభుత్వము ఆలోచిస్తుందా ?

THE HON. DR. B. GOPALA REDDI:— ఆలోచించటానికి యేమీ అభ్యంతరములేదు.

*Staging of the Dramas.*

287—

* 380 Q.—SRI MOHAMED TAHSIL:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) whether the Government have banned the staging of the dramas "Mundadugu" and "Mabhumi";

(b) if so, from what date;

[3rd February 1956

(*c*) whether the Government propose to remove the ban on them; and

(*d*) if not, why?

THE HON. SRI N. SANJEEVA REDDI:—

(*a*) The answer is in the affirmative.

(*b*) "Mundadugu" on 18th January 1946, and "Mabhumi" on 6th April 1948.

(*c*) The answer is in the negative.

(*d*) The dramas contain objectionable matter which is likely to deprove and corrupt the persons present at the performances.

SRI MOHAMED TAHSIL:— అధ్యక్షా! "మా భూమి", "ముందడుగు" నాటకాలు ఆంధ్రదేశములో ప్రజాదరణ పొందేటప్పుడు, అటువంటివాటిల్లో అభ్యంతరకరమైన విషయాలు యేమిటో తెలియజేస్తారా?

THE HON. SRI N. SANJEEVA REDDI:— అభ్యంతర కరమైన విషయాలు ఉన్నవి. కాబట్టే, వీటిని 1946 లోనో, 1948 లోనో ban చేశారు.

SRI PILLALAMARRI VENKATESWARLU:— అధ్యక్షా! ఈ "మాభూమి", "ముందడుగు" నాటకాలను వెనుకటి రోజులలో ప్రదర్శించినప్పుడు మన కళా వెంకట్రావుగారు, గోపాలరెడ్డిగారు చూచి, యివి చాలా బాగావున్నవి, artistic గా కూడా ఉన్నవి అని ఎంతో ప్రశంశించారు. కాని ఆ తరువాత ఏ కారణముచేతనో వీటిని నిషేధించారు. అయినప్పటికినీ ఈ విషయము దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వమువారు పునరాలోచిస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:— ఆ నాటకాలు నేను చూడలేదు, చదువనూలేదు. కాబట్టి అవి చదువుతానని చెబుతున్నాను.

SRI P. SREERAMULU:— ఈనాటకాలను మన కళా వెంకట్రావుగారు చూచి ఎట్లా ప్రశంశించారో గాని, వీటిలో ప్రజలను రెచ్చగొట్టే భాగాలుకూడా ఉన్నవనే విషయము ప్రభుత్వానికి తెలుసునా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:— నాటకాలు రెండు భాగాలుగా ఉన్నప్పుడు, అందులో ఒక భాగము ప్రజలను రెచ్చగొట్టేదిగానే ఉంటుంది.

3rd February 1956]

SRI A. VENKATARAMARAJU:— ఈ రెండు నాటకాలతో బాటు అల్లూరు శీతారామరాజు బుర్రకథను గూడ నిషేధించారని యిదివరకు పత్రికలలో పడింది. అది నిజమైతే, దానిమీద ban ను తొలగింమతారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:— వేరే ప్రశ్న వేయండి.

SRI V. VISWESWARA RAO:— ఈ నాటకాలను చదువ లేదు, చూడలేదని మన డిప్యూటీ ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. ఆలాంటప్పుడు యీ ప్రశ్నకు జవాబు యే విధంగా చెబుతున్నారు? ఒకవేళ యీ ప్రశ్నకు సమాధానం తయారు చేసినవారే, యిందులో objectionable భాగాలు వున్నవని తెలియజేసినందున, మంత్రిగారు యీ విధంగా సమాధానము చెబుతున్నారేమో తెలియజేస్తారా? అయితే ఆందులో objectionable భాగాలు ఏమిటో వివరిస్తారా?

THE HON. SRI N. SANJEEVA REDDI:— ఇందులో చాల భాగములు అని లేవు. నాటకాలు మొదటనుంచి చివరదాకా చదివితే గాని objectionable భాగాలు ఏమిటో తెలియవు. అందులో States Reorganization ను గురించి, అనాడు హైదరాబాదులో జరిగిన Police action ను గురించి, యింకా యితర విషయాలనుగురించి వ్రాసినవి objectionable భాగాలు వున్నవి. అందువల్ల అవి ban చేయబడ్డవి.

SRI PILLALAMARRI VENKATESWARLU:— ఈ నాటకాలు ప్రదర్శించకూడదనే ఉద్దేశ్యముతో వీటి performances ban చేశారని ప్రభుత్వము దృష్టిలో పెట్టుకొని, అవి చదివేటప్పుడు ప్రజల ఉద్రేకాలు ఏ విధంగానూ రెచ్చగొట్టనప్పుడు performances యిచ్చినంత మాత్రాన ఉద్రేకాలు రెచ్చిపోవడంఅనేది జరగదు. అందువల్ల వీటి performances మీద వున్న ban ను lift చేయటానికి ప్రయత్నిస్తారా?

THE HON. SRI N. SANJEEVA REDDI:— కమ్యూనిస్టు సోదరులు మన ముఖ్యమంత్రిగారి అనుమతిమీద special గా అందరూ కలిసి మరల ఒకసారి ఆ నాటకములను వేస్తే, వాటిని చూచిన తరువాత ఆలోచించటానికి వీలు అవుతుందేమో కాని, ఆ నాటకాలు యింతవరకూ నేను చూడనూలేదు, చదువనూ లేదు గనుక, ఆ విషయములో యిప్పుడు నేను ఏ విధమైన సమాధానము చెప్పలేను.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— అధ్యక్షా! డిప్యూటీ ముఖ్యమంత్రిగారు, ముఖ్య మంత్రిగారి అనుమతితీసుకొని కొందరు సభ్యులు నాటకము వేస్తే అది బాగుంటుందేమో చూడాలని అన్నారు. ఇది

వరకు మద్రాసు రాష్ట్రంలో మన ముఖ్యమంత్రిగారు అక్కడ మంత్రిగా వుండగా, యీ నాటకాన్ని రాజాజీ హాలులో ప్రదర్శించగా వారు దానిని చూచి యిది చాలా బాగా వున్నదని యెంతో ప్రశంశించి అభినందించారు. అది వారికి జ్ఞాపకము వున్నదో లేదో కాని, మాకు మాత్రం బాగా జ్ఞాపకం వున్నది. ఆ నాటకానికి మన కళా వెంకట్రావుగారు కూడ వచ్చారు. వీరిద్దరూ గూడ చూచి బాగున్నదని అన్నప్పుడు, దానిమీద ban lift చేయవలసిన అవసరం వుంటుంది. కాబట్టి, యిప్పుడు ఆ నాటకాన్ని బహిరంగముగా ప్రదర్శించ టానికి అనుమతి యిస్తే ఫరవాలేదు. అప్పుడు ban ను తొలగించవచ్చు కదా? ఆ విధంగా చేస్తారా?

THE HON. SRI N. SANJEEVA REDDI:— ముందు భాగానికి మాత్రము నేను చెప్పేది ఎమీ లేదు. నాటకాన్ని చూచిన వారు యిద్దరూ మంత్రులుగా వున్నారు సరే, అప్పుడు వారు చూచి బాగానే వున్నదని కూడ అభిప్రాయపడినప్పటికినీ అప్పటి పరిస్థితులను బట్టి బాగానే వుందని అనుకునివుండవచ్చు. కాని కాలము మారుతున్నప్పుడు అభిప్రాయాలు కూడ మారుతూ వుంటాయి. ఈ ప్రశ్న నాటకము అప్పుడు వేసిన విషయమై కాదు. ఇప్పుడు ఆ నాటకము వేయుట మంచిదా కాదా అనే విషయమునుగురించి మాత్రమే.

SRI T. VEERARAGHAVULU:— నాటకములో ఏ భాగము ఆయినా ఇది అభ్యంతరము, ఇది అభ్యంతరము కాదు అని చెప్పటానికి మంత్రులు చూడటమే నిదర్శనమా? లేకపోతే యీ విషయంలో ప్రత్యేక దృష్టితో విచారించే సంఘము ఏదైనా వున్నదా?

THE HON. SRI N. SANJEEVA REDDI:— దీనికి సంఘం అవసరం లేదు. అది ప్రభుత్వోద్యోగస్థులు. యింకా యితరులు చూచి ప్రభుత్వానికి రిపోర్టు పంపుతారు. ప్రభుత్వంలో వున్న వారే ఆ నాటకాన్ని చదివి, ban చేయవలసివస్తే ban చేస్తారు. కాని ఊరకనే చేయరు. 1946, 1948 లో కూడా అప్పటి రోజులలో Home department వారు, మంత్రులు, యింకా యితర ఉద్యోగస్థులు చూచిన తరువాతనే, వారందరు ఆలోచించి ban చేసివుండవచ్చు.

SRI M. NAGI REDDI:— ఈ "మా భూమి" అనే నాటకాన్ని మంత్రులైనవారు చూచినప్పుడు, వారితోబాటు అప్పటి రాజకీయోద్యమంలో పాల్గొన్న కాంగ్రెసువాదులు కూడ ప్రశంసించి, ఆ ఉద్యమము తరఫున డ్రామాలు వేయించి, డబ్బు వసూలు చేయించి, ఆ ఉద్యమానికి చాల సహాయం చేకూర్చుకోవడం జరిగింది. ముఖ్యంగా పల్నాడు తాలూకాలో

కాంగ్రెసువాదులు యీ నాటకాన్ని యెక్కువసార్లు వేయించడం జరిగింది. కాబట్టి యీ ban lift చేయడానికి పునరాలోచించడం అవసరమని అంటు న్నాను. ఒకవేళ అందులో యేవైనా objectionable భాగాలు వుంటే అవి తీసివేయవచ్చు. ఈ విషయము ప్రభుత్వం పునఃపరిశీలన చేస్తుందా?

THE HON. SRI N. SANJEEVA REDDI:— కాంగ్రెసు వాదులు అప్పటి పరిస్థితులనుబట్టి ఏదో చేశారు కాబట్టి యీ ban lift చేయమని అంటే, ప్రయోజనం లేదు. అప్పటి కాంగ్రెసు వాదులు చేసిన పనిని ఇప్పుడు అందరు చేస్తామంటే ఏమి లాభం? ఆ కాలంలో యేవో సత్యాగ్రహాలని, యింకా యేమేమో చేసి వుంటారు. కాలమాన పరిస్థితులను బట్టి మార్పులుగూడా జరు గుతూ వుంటాయి. ఇప్పుడు అవి అన్ని మాకు quote చేసి చూపించి, అవి అన్నీ మీరు చేశారు కాబట్టి మేముకూడా చేస్తా మంటే యిప్పుడు యీ ప్రభుత్వం ఒప్పుకుంటుందా?

*Representation from ryots of Anugolanu village for relief for flood-affected people.*

288—

* 229 Q.—SRI V. VISWESWARA RAO:—Will the Hon. the Minister for Revenue be pleased to state—

(*a*) whether it is a fact that the ryots of Anugolanu village of Gannavaram taluk represented to the Collector on 14th August 1955 by wires for inspection and relief for the flood-affected people in that village;

(*b*) whether the matter was enquired into and found correct; and

(*c*) if so, whether the Government propose to grant remission to the flood-affected area?

THE HON. SRI K. CHANDRAMOULI:—

(*a*) The answer is in the negative.

(*b*) and (*c*) Does not arise.

SRI V. VISWESWARA RAO:—అధ్యక్షా, మంత్రిగారు సమా ధానము యిస్తూ "negative" అని చెప్పారు. అంటే, telegram యివ్వ డము "negative" అనియా, లేకపోతే కలెక్టరుగారు వెళ్ళి విచారించడము "negative" అనియా, ఇందులో ఏది "negative" అనేది చెబుతారా? రైతులు టెలిగ్రాము యిచ్చారుగదా!

THE HON. SRI K. CHANDRAMOULI:— కలెక్టరుగారికి టెలిగ్రాము యిచ్చినట్లుగా కలెక్టరు రిపోర్టులో ఏమీలేదు. అందు వల్ల "negative" అని సమాధానమిచ్చాను.

*Co-operative Credit Society of Nibhanupudy of Gudivada taluk.*

290—

*235 Q.—SRI V. VISWESWARA RAO:—Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state—

(a) when the Co-operative Credit Society of Nibhanupudy of Gudivada taluk was last audited and the main defects pointed out and whether those defects were got rectified, and if not, why;

(b) the total strength of the Society and of them how many are Harijans; and

(c) the drawing capacities of this Society in the years 1953, 1954, 1955 and the dues standing at the end of the years 1953, 1954 from the members ?

THE HON. SRI D. SANJIVAYYA:—

(a) The society was last audited for the year 1954-55 on the 12th and 13th October 1955. Steps have been taken to rectify the defects pointed out in the audit report.

(b) The total strength of the society as on 21st December 1955 was 88 of whom 22 were Harijans.

(c) The drawing capacities of the society and the dues outstanding against members are as follows:—

| As on | Drawing capacity (maximum borrowing power). | Loans outstanding from members. |
|---|---|---|
| | RS. | RS. A. P. |
| 30—6—53 | 50,000 | 18,419—7—0 |
| 30—6—54 | 50,000 | 485—5—0 |
| 30—6—55 | 50,000 | 12,097—5—0 |

SRI V. VISWESWARA RAO:— ఈ సొసైటీలో ఎనిమిది హరిజనులు మాత్రమే డబ్బు అప్పుతీసుకున్నట్లు కనబడుతున్నది. ఈ సొసైటీకి అప్పులు యివ్వటానికి drawing capacity యాభై వేలకుపైగా నున్నట్లు తెలుస్తున్నది. ఇందులో ఎక్కువమంది హరిజనులు చేరుతామని ధరఖాస్తులు పంపితే, అవి ఎందువల్ల తీసుకోలేదు ?

THE HON. SRI D. SANJIVAYYA:—అప్పులు కావలసివస్తే, మెంబర్లుగా యున్న వారందరూ అప్పులు తీసుకోవచ్చు. క్రొత్తగా చేరాలని ఎవరైనా అర్జీలు పెట్టుకుంటే సర్వసభ్య సమావేశములో వారు ఏకగ్రీవంగాకాని, లేక అత్యధిక సంఖ్యాకంగాగాని, వారిని మెంబర్లుగా చేర్చుకోవచ్చని నిర్ణయిస్తే అటువంటి వారినందరిని చేర్చుకోటానికి ఏలాంటి అభ్యంతరం వుండదు.

*Scale of pay of Veterinary Livestock Inspectors.*

291—

*194 Q.—SRI M. RAJARAM:—Will the Hon. the Chief Minister be pleased to state whether there is any proposal to raise the scale of pay of the Veterinary Livestock Inspectors already trained with that of the present trainees?

THE HON. DR. B. GOPALAREDDI:—The answer is in the negative.

SRI M. RAJARAM: — అధ్యక్షా! పాత ట్రైనింగు అయినవారికి కేల్సులో భేదాలువున్నవి. కారణములు వివరిస్తారా?

THE HON. DR. B. GOPALA REDDI:—ఏమీ లేదండి.

SRI P. SRIRAMULU:—వెటర్నరీ డిపార్టుమెంటులో తగినంత మంది తర్ఫీదు అయినవారు అసిస్టెంటు సర్జన్లు Lives tock Inspectors లేనందువల్ల sanction అయిన Institutions ను మూసివేస్తున్నారు. దానిని గురించి ఏమిచేస్తారు?

THE HON. DR. B. GOPALA REDDI:— హనుమంతవాక ఫారములో క్రొత్తగా ట్రైనింగు ఇస్తున్నారు.

SRI S. NARAYANAPPA:—Live Stock Inspectors ట్రెయినింగు అయినవారికి పాతవారికి రూ 60 లు, క్రొత్తవారికి రూ 80 లు ఇస్తున్నారు. ఈ విధమైన తారతమ్యం వున్నది కాబట్టి ఈ స్కేల్సు పవ

రించి కొత్తవారికి పాతవారికి సమానమైన స్కేల్సు అనగా పాతవారి స్కేల్సును కొత్తవారి స్కేల్సుకు సరిగా ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

THE HON. DR. B. GOPALA REDDI:— తప్పకుండా చేస్తాము. ఆమాదిరి వ్యత్యాసమువుంటే సవరించేదానికి ప్రయత్నము చేస్తాము.

*Handing over Kurnool-Bellary Road to National Highways.*

292—

*550 Q.—SRI G. SURYANARAYANA:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(*a*) whether there is any proposal to hand over the Kurnool-Bellary Road (via) Pattikonda to the National Highways, and

(*b*) if so, the stage at which the matter stands?

THE HON. SRI N. SANJEEVA REDDI:—

(*a*) The answer is in the negative.

(*b*) Does not arise.

*Inam villages under Rent Reduction Act.*

293—

*368-E Q.—SRI VAVILALA GOPALAKRISHNAYYA:—Will the Hon. the Minister for Revenue be pleased to state the Inam villages to which the Rent Reduction Act applies?

THE HON. SRI K. CHANDRAMOULI:—The Rent Reduction Act applies to all inam villages which constitute estates under section 3 (2) (*d*) of the Madras Estates Land Act, 1908.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— అనేక గ్రామాలకు exemption యిస్తూ Act మాత్రము pass చేసినారు. కాని అమలు జరిపినపుడు మునసబు కరణాలు ఆర్డర్లలో జోక్యము కలుగచేసుకోవద్దన్నారు. ఉదాహరణకు అసాంబాధు అగ్రహారము, గరికపాటి,

అగ్రహారము నాకు తెలిసినవి ఉన్నవి. నా Constituency లోనే ఉన్నవి. వాటి విషయమై ఏమిచేసినారు. రెంటు కలక్షను విషయములో జోక్యం కలుగచేసుకోవద్దని కలక్టరునుండి నోటీసులు వచ్చినవి.

THE HON. SRI K. CHANDRAMOULI:— Rent Reduction Act క్రిందకు వచ్చిన గ్రామాలలో అమలు పెడతారు. దానిప్రకారం వసూలు చేస్తారా?

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— రెంటు రిడక్షను అక్టుక్రింద declare చేసినారు. ఒక సంవత్సరం వసూలు చేసేరు. రెండవ సంవత్సరం వచ్చేసరికి చెయ్యనక్కర లేదన్నారు కలక్టరుగారు. కాని ఇప్పటికే అమలు జరుగలేదు.

THE HON. SRI K. CHANDRAMOULI:— కారణములు ఉండవచ్చును. కారణములు లెకుండా జరుగదు.

SRI G. YELLAMANDA REDDY:— అధ్యక్షా! ఈ ఇనాం గ్రామాలు కొన్ని disputes లో వున్నవాటికి ప్రభుత్వం రెంటు రిడక్షను వర్తింపచెయ్యడానికి వీలుకానందువల్ల పూర్తి పన్నులు వసూలు చేస్తున్నారు. అటువంటివి ఆపుచెయ్యడానికి ప్రయత్నము చేస్తారా?

THE HON. SRI K. CHANDRAMOULI:— Dispute లో ఉన్నవి. పరిష్కారము అయిన తరువాత చూడవచ్చును.

MR. SPEAKER:—Put a separate question. Bring it to the notice of the Government by a specific question.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— పార్టీ వ్యాజ్యంవేస్తే మేము ముట్టుకోనక్కర లేదన్నప్పుడు కోర్టు injunction ఇచ్చి ఆపుచేస్తే మూడు సంవత్సరాల క్రిందట వసూలు చేసినారు. అగ్రహారందారు వచ్చి అది ఇవ్వమంటున్నారు. అది Treasury లో ఉన్నది. అతను యివ్వమంటున్నాడు. ఆ సందర్భములో ప్రభుత్వం ఏమిచేస్తుందో చెప్పవలసిందని కోరుచున్నాను.

THE HON. SRI K. CHANDRAMOULI:— అట్లాంటివి కానివి, ఇట్లాంటివి ఉన్నవి అంటే లాభములేదు. ఏదైనా specific cases ఉంటే చెపితే ఆలోచిస్తాము.

MR. SPEAKER:—He is not ready with all questions.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— ' At least I will bring it to the notice of the Minister. సత్తెనపల్లి తాలూకాలో మంగళగిరిపాడు, ఫిరంగిపురంలో మూడు సంవత్సరాల డబ్బు వసూలు చేస్తారు. తరువాతనేవారు వ్యాజ్యం వేసేరు. ఇన్‌జన్‌క్షన్ ఇచ్చేరు. ఇప్పుడు రెంటు రిడక్షను అమలు జరుప వద్దన్నారు. వాళ్లువచ్చి డబ్బుఇస్తావా లేక పోతావా అని అడుగుతున్నారు. దాని విషయమై ఏమైనా శ్రద్ధ ప్రభుత్వం తీసుకొంటురా?

THE HON. SRI K. CHANDRAMOULI:— గౌరవ సభ్యులు తెలియచేస్తే వివరాలు తెప్పించి ఎందువల్ల అలాగు చేసేరో చెపుతాను.

*Credit Society of Yendapalli of Bandar taluk.*

295—

*237 Q.—SRI V. VISWESWARA RAO:—Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state—

(a) whether it is a fact that the Credit Society of Yendapalli of Bandar taluk was liquidated and if so, why and when it was done; and

(b) whether it is a fact that a member of this liquidated society, by name Sri Pinnati Pamideswara Rao was continued as a Director in the Krishna Central Bank, Masulipatnam and if so, whether the rules or bylaws of the Bank permit it ?

THE HON. SRI D. SANJIVAYYA:—

(a) The society was liquidated on 31st July 1955 after an enquiry into the affairs of the society ordered under section 38 of the Madras Co-operative Societies Act, 1932. The enquiry revealed that the panchayatdars as well as the members were not taking any interest in the affairs of the society. The affairs of the society including the financial position of the society were also not satisfactory.

(b) The member had severed his connection with the Yendapalli Co-operative Credit Society long before its registration was cancelled and he is now serving as a Director of the Krishna District Co-operative Central Bank by virtue of his being a member of the Munipeda Co-operative Society. The cancellation of registration of the Yendapalli Co-operative Society has nothing to do with the continuance of Sri P. Pamideswara Rao as a Director of the Krishna Central Co-operative Bank, Limited.

*Estate Forests taken over by the Government.*

296—

* 363 *Q.*—Sri R. B. RAMAKRISHNA RAJU:—Will the Hon. the Chief Minister be pleased to state—

(*a*) whether it is a fact that in estate forests taken over by Government the ryots are not now allowed to take green manure, wood for agricultural implements and fuel free;

(*b*) whether the Forest Department have completely prohibited the above amenities to the ryots; and

(*c*) whether the Government propose to allow such amenities to ryots within reasonable limits, by liberalising the rules?

The Hon. Dr. B. GOPALA REDDI:—

(*a*) No Sir, In the Estate Forests taken-over by the Forest Department the ryots are allowed to remove forest produce such as green manure, wood for agricultural implements and fuel free or on payment of fees, according to what has been established as the practices in force in the individual forests at the time of transfer to the Forest Department.

(*b*) The Forest Department have not completely prohibited the above amenities to the ryots.

[3rd February 1956

(c) In view of the reply to (a) and (b) above, the question of liberalising the rules does not arise.

SRI P. KOTHANDARAMAYYA:—ఎక్కడా కూడా ఈ జమీందారీ forest లలో రైతులను ఏమీ తీసుకోనియ్యడములేదు అని తమకు చెప్పి ఉన్నాము. దీనికోసము ప్రత్యేకము సమావేశము చేసినారు. సభలు జరిపి representation పంపినాము. కర్రలుకూడా కొట్టుకోనివ్వ లేదు. ఆ విషయములో ఏమి action తీసుకుంటారు?

THE HON. DR. B. GOPALA REDDI:—దీనికోసము కొంత special staff నియమించినాము. కాని చాలా square miles చూడవలసి ఉన్నది. వారు పరిశీలన చెయ్యలేదనుకుంటున్నాను, తొందరగా చెయ్యవలెనని ఉత్తర్వులు జారీ చేస్తున్నాము.

*Harijan Hostel in Pattakanur Board High School, Darisi taluk.*

298—

*396 Q.—SRI G. YELLAMANDA REDDY:—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state—

(a) whether the Government propose to open a Harijan Hostel for Backward and Scheduled Caste students in Pattakanur Board High School, Darisi taluk, Nellore district; and

(b) whether the Government propose to offer free boarding and lodging for the said classes of students in each high school?

THE HON. SRI G. LATCHANNA:—

(a) No, Sir.

(b) Does not arise.

*Liquidation of the Marketing Societies.*

299—

*446 *Q.*—SRI V. VISWESWARA RAO:—Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state—

(*a*) whether it is a fact that the Government propose to liquidate all the Marketing Societies except one for each taluk: and

(*b*) if so, why ?

THE HON. SRI D. SANJIVAYYA:—

(*a*) There is no proposal under the consideration of Government to liquidate all the Marketing Societies. But the All-India Rural Credit Survey Committee has recommended a reorganisation of the existing Marketing Societies on a rational basis with a view to establish such societies at important mandi centres or taluk centres.

(*b*) Many of the existing Marketing Societies are at present serving no useful purpose as they are located in non-market centres. The scheme of reorganisation is intended to eliminate such societies. The intention in establishing primary marketing societies at important mandi or taluk centres is to make them strong units both with regard to financial resources and business prospects in order that they may be helpful to the scheme of agricultural marketing.

SRI V. VISWESWARA RAO:—అధ్యక్షా, ఇది ముందు credit society వారి నియమము ప్రకారము తాలూకా Head Quarters లో గాని, మండీలలోగాని ఉండాలని అన్నారు. మంత్రిగారు తాలూకాకు ఒకటి సరిపోతుందని ఈ మధ్య గవర్నమెంటు Circular పంపినట్లు ఉన్నది. Co-operative Society లకు, బ్యాంకిలకు వచ్చినది లేదని మంత్రిగారన్నారు. అంట్లాటప్పుడు తాలూకాకు 2, 3 మండీలు ఉండ వచ్చును. అటువంటిచోట ఉండేటట్లు చేస్తారా ? నేను circulate చేశాను.

THE HON. SRI D. SANJIVAYYA:—ఎక్కడెక్కడ అవసరమో అక్కడక్కడంతా పెడతాము.

[3rd February 1956

SRI A. VENKATRAMA RAJU:— ఈ రాష్ట్రములో ఎక్కువ మార్కెటింగు సొసైటీలు P. C. C. ల నుండి మారినవని మంత్రి గారికి తెలుసునా? మారిన తరువాత సక్రమముగా పని చేసున్నవా?

THE HON. SRI D. SANJIVAYYA:—చాలా మటుకు సక్రమముగానే పని చేస్తున్నవి. దాదాపు 54 Societies liquidate చేసినారు. 25 amalgamate చేసినారు. 17 కొత్తవి పెట్టాలనుకుంటున్నాము. మొత్తం 110 సొసైటీలు రాష్ట్రం మొత్తంపైన ఏర్పడతవని ఆశిస్తున్నాను.

SRI P. VENKATASUBBAYYA:— ఈ క్రొత్తగా యేర్పడబోయే marketing society లకు కేంద్రప్రభుత్వం యేమయినా subsidy యిస్తుందా?

THE HON. SRI D. SANJIVAYYA:— ఇస్తుంది.

SRI B. SANKARAIAH:— అవసరమైనచోట్ల క్రొత్తగా marketing societies వేస్తాం అన్నారు. ఇప్పుడున్నవి తీసేయకూడదని మేము కోరేది. ఇప్పుడు చాలాచోట్ల వున్నటువంటివి serve చేసేటప్పుడు క్రొత్తవి area అంత cover చేయలేవు. అందువల్ల వీటిని తీసివేయకుండా చేస్తారా?

THE HON. SRI D. SANJIVAYYA:— ఇవి useful purpose serve చేయడం లేనప్పుడు తీసివేయడంలో ఏమి అభ్యంతరం?

SRI N. C. SESHADRI:— ఈ marketing society లు crop-loans యిచ్చేటటువంటి bye-law లేదు కాబట్టి యీ marketing society లు చాలా fail అవుతున్నాయి. Crop-loanయివ్వడానికి bye-law amendment కు గాను ప్రభుత్వం అనుమతిస్తుందా?

THE HON. SRI D. SANJIVAYYA:— అది పరిశీలించవలసి ఉంటుంది.

SRI V. VISWESWARA RAO:— అధ్యక్షా! ఇదివరకు marketing societies controls వున్నప్పుడు control సరుకులు అమ్మడంద్వారా కొంత వుపయోగపడుతూ ఉండేవి. ఇప్పుడు controls లేవు కాబట్టి వాటికి ఎక్కువపనిలేని దుస్థితికూడా యేర్పడుతుంది. Fertilizers ను యీ societies ద్వారా distribute చేసే విధానం ప్రభుత్వం అవలంబించి పని కల్పిస్తారా?

THE HON. SRI D. SANJIVAYYA:— ఎంత పని కావలిస్తే అంతపని కల్పించాలని ప్రభుత్వం అనుకుంటున్నది. త్వరలో అది సంభవిస్తుందని ఆశిస్తున్నాను.

SRI G. NAGESWARA RAO:—Central Government యిచ్చే subsidy ఎంతండి ?

THE HON. SRI D. SANJIVAYYA:— వేరే ప్రశ్న గా వేయండి.

SRI B. SANKARAIAH:—"Useful purpose" అనేది అక్కడి majority సభ్యుల అభిప్రాయాన్నిబట్టి పోతారా ? General గా useful గా లేదని యిక్కడనుంచి Government పంపించి తీసేస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA:— సభ్యుల అభిప్రాయం కాదు. తదితరుల అభిప్రాయం కాదు. నిజంగా పనిలేనపుడు అవి ఉండవలసిన అగత్యం ఉన్నదా, వ్యాపారం జరుగుతూ ఉన్నదా, దాని లెక్కలు అవన్నీకూడా చూచి చేస్తాంగాని ఎవరో ఒకరు చెబితే చేయడం అనేది కాదు.

*Rules concerning elections to Municipal Councillors.*

300—

*227 Q.—SRI V. VISWESWARA RAO:—Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state —

(a) the reasons for proposing to modify the rules concerning the elections to Municipal Councillors;

(b) whether any representations or objections have been received over them; and their number; and

(c) whether the Government will consider the withdrawal of the amending rules and permit the old system to continue ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—The Hon. Member is apparently referring to the proposal of the Government to introduce the system of marking on the ballot papers by voters. This

proposal has since been dropped by the Government in view of the objections received from the public to the system.

SRI PILLALAMARRI VENKATESWARLU:— ప్రజాభిప్రాయం గుర్తించి ఆ proposal ఉపసంహరించుకున్నట్లుగానే Panchayat Board election ల సందర్భంలోకూడా యిప్పుడున్న ప్రభుత్వ proposal ను ఉపసంహరించుకోడానికి ఆలోచిస్తుందా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:— ఆలోచిస్తుంది.

SRI V. VISWESWARA RAO:— అధ్యక్షా! ఈ ప్రశ్న చాలాకాలం క్రితం పంపించబడింది. Municipal Councils కు ఎలా ఎన్నికలు జరపాలి అన్న విషయం పత్రిక లలో ప్రకటించినప్పుడు ఉపసంహరించిన చాలాకాలానికి సమాధానం యివ్వడం జరిగింది. అయినప్పటికీకూడా మంత్రిగారు వెంకటేశ్వర్లుగారి ప్రశ్నకు సమాధానం చెబుతూ ఆలోచిం చుతాం అన్నారు. దానిని పూర్తిగా ఆలోచించి మార్చడం విషయమై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:— వెంకటేశ్వర్లు గారడిగింది పంచాయతీల విషయములో. Municipality ల విషయములో drop చేశామని చెప్పాము.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— పంచాయతీలకు సంబంధించిన notification time కూడా కావస్తున్నది. objections కూడా చాలా వస్తున్నాయి. శాసన సభ్యులుకూడా చాలా మంది చెప్పారు. అందువల్ల యీ దృష్టితో మంత్రిగారు దానిని విరమించి పాత పద్ధతినే secret ballot ఏర్పాటు చేసేందుకు ఆలోచిస్తారా అని అడుగుతున్నాను.

MR. SPEAKER:—చేస్తారా అని అడగండి. ఆలోచిస్తారా అంటే ఆలోచిస్తాము అని చెబుతారు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—చేస్తారా అనే అడుగుతున్నాను.

THE HON. SRI A. B. NAGESWARA RAO:— చేస్తారో చేయరో యిప్పుడు చెప్పడం కష్టం. ఆలోచించిన తరువాతగాని ఆ నిర్ధారణజేలదు.

3rd February 1956]

*Grants for Aided Schools in Gannavaram Range.*

301—

* 366-A. *Q.*—SRI V. VISWESWARA RAO:—Will the Hon. the Chief Minister be pleased to state—

(*a*) whether it is a fact that the grants for Aided Schools in Gannavaram Range were stopped for the last two months; and

(*b*) if so, the reasons therefor?

THE HON. DR. B. GOPALA REDDI:—

(*a*) and (*b*) It is reported that the District Educational Officer, Krishna West, has withheld the grants and the matter is under investigation.

SRI V. VISWESWARA RAO:— అధ్యక్షా! మంత్రిగారు దీనిని విచారణలో ఉన్నదని చెబుతున్నారు. కాని యీ ప్రశ్న పంపించిన తరువాత ఆ తాలూకాలో చాలామందికి గ్రాంట్లు యివ్వడం జరిగింది. రెండు గ్రామాలలో victimization అనేటటువంటి ఒక ధోరణిలో ఆపినట్టుగా తెలుస్తోంది. మొత్తం తాలూకాలలో అన్ని గ్రామాలలో teaching grants యిస్తూ రెండు గ్రామాలలో మాత్రమే ఎందుకు ఆపవలసిన పరస్థితు లేర్పడినాయి ?

THE HON. DR. B. GOPALA REDDI:—దీని విషయము చాలా యితిహాసం ఉన్నది. అక్కడ Teacher's Association లోని ఉపాధ్యాయులు కొందరు school ఆవరణ రాజకీయ ప్రచారాని కోసము వినియోగిస్తున్నారని complaints వచ్చినాయి. దర్యాప్తుచేసి కొంత చర్య తీసుకుంటున్నాము.

SRI G. YELLAMANDA REDDY:— అసలు తాలూకాలో యీ grants ఎందుకు ఆపారు ? రెండో విషయం. రాజకీయాలు అన్నది ఏలాంటి రాజకీయాలు ?

THE HON. DR. B. GOPALA REDDI:— రాజకీయాలని నేను చెప్పినప్పుడు యల్లమందారెడ్డిగారి రాజకీయాలే.

SRI V. VISWESWARA RAO:— రాజకీయాలవల్ల ఆపాము అంటున్నారు. Junior Inspector of schools తనను Central Class కు అధ్యక్షత వహించమని అన్నప్పటికికూడా నేను ఆ గ్రామములో యీ centre జరిగితే ఉండను, ప్రక్కగ్రామానికి యీ centre మార్చాల్సినట్టి

అవసరము ఉన్నదని centre ను నియమించే అధికారం నాకున్నదిగాని Teachers కు లేదని చెప్పడంవల్ల వచ్చిందా? రాజకీయాలు అంటే యివా లేక యితర రాజకీయాలా?

THE HON. DR. B. GOPALA REDDI:— ఈ విషయం యింతకు ముందొకసారి ప్రశ్నకు సమాధానం చెప్పినాను. ఈ విషయం కొంచం గంభీరమైన విషయంగా ఉన్నది. ఎందు కంటే వాళ్లు చెప్పినటువంటి ఉత్తరవులను ఉల్లంఘించి క్రమ శిక్షణకు విరుద్ధంగా కొంత పని జరుగుతున్నదని కూడా వారు report చేస్తున్నారు.

MR. SPEAKER:—It will prejudice that poor man's cause. Anything said by the Government will influence the inquiry going on. In your interest I may tell that.

SRI G. YELLAMANDA REDDY:— అవి ఏ పార్టీ రాజ కీయాలూ కాదు. కేవలం Teachers Federation, ప్రభుత్వం అంగీక రించిన విషయాలే. వాటిమీద కొంత మంది కక్షకట్టి యిలాంటి విషయాలు చేస్తున్న సంగతి ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

THE HON. DR. B. GOPALA REDDI:—

"The District Educational Officer, Krishna West, has therefore proposed withholding of payment of grants to the teachers who were enjoying themselves in activities other than the legitimate duties of the teachers as he feared that the growing indiscipline if not checked may spread to other centres and even to the neighbouring districts."

అని ఆయన చాలా భయపడుతున్నాడు. అందువల్ల యీ చర్య తీసుకోవలసి వచ్చింది. ఇంకా విచారిస్తాం.

SRI G. RAMI REDDI:— అధ్యక్షా, ఇలాంటి క్రమశిక్షణ లేకుండా పోయేదానికి కారణమైనటువంటిAided Schools ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోడానికి ప్రయత్నిస్తుందా?

THE HON. DR. B. GOPALA REDDI:— ఇంతకు ముందు ఒక సారి నెల్లూరు విశాఖపట్నంలలో తీసుకుందామని ఆలోచనలో ఉన్నది. ఆ విషయం గురించి budget వచ్చినప్పుడు కూడా

తెలుస్తుంది. కాని ఎట్లా అయినప్పటికీ ఉపాధ్యాయులను రాజకీయ ప్రచారకులుగా వినియోగించుకోవడం ఏ రాజకీయ పార్టీకి మంచిదికాదని నా అభిప్రాయం.

SRI PILLALAMARRI VENKATESWARLU:— అధ్యక్షా, అక్కడ teachers కు West Krishna D.E.O. కు మధ్యవచ్చిన తగాదా ఇది. ఒకచోట School centre ఉంటే అ centre ను తన యిష్టంవచ్చిన చోటకు మార్చడానికి ప్రయత్నంచేసి, teachers ఒప్పుకోక పోయినప్పటికీ కూడా District Educational Officer అయిన తానే rules కు భిన్నంగా ప్రవర్తించి తన చర్యను justify చేసుకోడానికి యీ రకమైనటువంటి report పంపించారని యిదివరకు మంత్రిగారి దృష్టికి తీసుకరాబడ్డది. ఈ D.E.O. చర్యమీద విచారణకు పంపుతారా ?

THE HON. DR. B. GOPALA REDDI:— ఈ విషయం అంతా Director of Public Instruction గారు విచారిస్తున్నారు.

*Principles laid down in Judgments in Writ Appeal No. 122.*

302—

* 563 Q.—SRI A. B. BHAGAVANTHA RAO:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) the steps the Government propose to take or have already taken for implementing the principle as laid down in the Judgments in Writ Appeal No. 122 of 1954 in the High Court of Judicature, Andhra; and

(b) if not, the reasons therefor?

THE HON. SRI N. SANJEEVA REDDI:—

(a) and (b) The Government are taking steps to prefer an appeal in the Supreme Court over the decision referred to in the question.

SRI A. BHAGAVANTHA RAO:- ఇప్పుడు ఈ Judgment మీద Supreme Court Stay తీసుకున్నారాండి? లేకపోతే stay తీసుకోవకపోయినట్లయితే judgment ను effect లో పెట్టడానికి ఏమి steps తీసుకున్నారు?

[3rd February 1956

THE HON. SRI N. SANJEEVA REDDI:—Appeal చేసివుండాలి అనుకుంటాను. దానిని గురించి ఎక్కువ చెప్పడం భావ్యంకాదు అనుకుంటాను.

*Grant for Harijan Hostel at Veldurthi, Guntur district.*

303—

* 597 Q.—SRI M. NAGI REDDI:—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state whether there is any proposal with the Government for sanctioning grant for Harijan Hostel at Veldurthi, Palnad taluk, Guntur district for this year?

THE HON. SRI G. LATCHANNA:—Yes, Sir. The matter is under consideration of the Government.

*Rural Banks in the State.*

304—

* 455 Q.—SRI N. C. SESHADRI:—Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state—

(a) the number of Rural Banks in the State now; and

(b) the requirements for such banks to be started?

THE HON. SRI D. SANJIVAYYA:—

(a) There are 11 Rural Banks in the State.

(b) The following are the essential requirements for organising Rural Banks:

(1) The area of operations of a Rural Bank is limited to contiguous villages generally within a radius of 3 to 4 miles from the proposed headquarters of the bank.

(2) Adequate share capital (ranging from Rs. 25,000 to Rs. 50,000) with due regard to the size and needs of the bank should be collected.

3rd February 1956]

(3) Possibility of raising local deposits.

(4) A full-time qualified secretary should be employed for carrying on the day-to-day work of the Bank.

(5) Educated and public-spirited men should be available to manage the affairs of the Bank.

(6) There should be suitable accommodation in the village to house the Bank.

SRI N. C. SESHADRI:— అధ్యక్షా, ఈ rural Banks organise చేసేటప్పుడు మొదటిలో 3 years office bearers ను Registrar nominate చేస్తారని by-law లో ఉంది. ఆ విధంగా కాకుండా ప్రారంభంలోనే ఎలెక్షన్ ద్వారా చేయడంలో ఏమీ తప్పు కన్పించడము లేదు. కాబట్టి ప్రజాస్వామిక పద్ధతిలో ఎలెక్షన్ జరుపడానికి ప్రభుత్వమేమైనా చర్య తీసుకుంటుందా ?

THE HON. SRI D. SANJIVAYYA:— ఆ విధము గా nominate చేస్తేనే బాగుంటుంది. గవర్నమెంటుది తర్వాత Central Bank డబ్బు కొంత వుంటుంది. ఆ కారణముచేత అట్లు చేస్తున్నాము.

SRI P. VENKATA SUBBAYYA:— కడపజిల్లాలో కోడూరు ఫిర్కాలో Bank పెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. అక్కడ ఏమైనా Bank త్వరలోనే స్థాపిస్తారా?

THE HON. SRI D. SANJIVAYYA:— నాకేమీ తెలియదు. అక్కడ ఏమి ప్రయత్నాలు జరుగుతున్నాయో నా కిప్పుడు గౌరవ నీయులైన సభ్యులు చెప్పుతుంటేనే తెలుస్తున్నది.

SRI P. NARASIMHAPPA RAO:— అధ్యక్షా, ప్రతి తాలూకాకు కూడా Headquarters లో Rural Bank పెట్టడానికి ప్రభుత్వానికి ఏమైనా ఉద్దేశము వున్నదా అని అడుగుతున్నాను.

THE HON. SRI D. SANJIVAYYA:— మాఉద్దేశము ఏమీ లేదండి. ఎక్కడెక్కడ ప్రజలు కావాలని కోరి యీ conditions fulfil చేస్తారో అక్కడల్లా పెట్టుతాము.

SRI A. VENKATARAMA RAJU:— అక్కడక్కడ ఏర్పాటైనాయని చెప్పారు. ఎన్ని దరఖాస్తులు ప్రభుత్వ దృష్టికి వచ్చినాయండి?

THE HON. SRI D. SANJIVAYYA:— నా దృష్టి కేమీ రావండి. అవన్నీ రిజిస్ట్రారే చూస్తుంటారు.

SRI G. RAMI REDDI:—ప్రజలు conditions fulfil చేస్తే ఎక్కడైనా పెట్టుతామన్నారు. ఆ conditions ఏవో సెలవిస్తారా మంత్రిగారు?

THE HON. SRI D. SANJIVAYYA:— దీనిని గురించి ఇప్పుడే చదివానండి.

SRI N. C. SESHADRI:— ఇదివరలో నేను చెప్పినట్లుగా Registrar nominate చేయడం వల్ల కొంత పలుకుబడి గల వ్యక్తులు రావడానికి వీలుంటుంది. Co-operative institutions లో కొంత చెడ్డ నడవడి గలవారు కూడా Directors కావడానికి వీలుంటుంది కాబట్టి ప్రభుత్వం కనీసం ఈ విషయాన్ని పునరాలోచించి సక్రమమైన మార్గాన్ని అనుసరిస్తుందా?

THE HON. SRI D. SANJIVAYYA:—పలుకుబడి గలవారిని వేస్తే అభ్యంతరమా లేకపోతే చెడ్డవారిని వేస్తే అభ్యంతరమా? పలుకుబడి గలవారిని వేస్తాము. చెడ్డవారిని వేయకుండా చూస్తాము.

SRI C. SUBBARAYUDU:— ఇప్పుడు maximum no. of shares గాని లేకపోతే capital మొత్తము అనేదిగాని ఒక్కొక్క shareholder కు ఏమైనా నిబంధన వుందా?

THE HON. SRI D. SANJIVAYYA:—అవన్నీ చాలా details. ఇంకొక ప్రశ్న వేస్తే అన్నీ తెప్పిస్తాను.

SRI P. GUNNAYYA:— అధ్యక్షా! అక్కడక్కడ Rural Banks వున్నాయని మంత్రిగారు సెలవిచ్చారు. శ్రీకాకుళం జిల్లాకు వున్నదా అని మనవి చేస్తున్నాము.

THE HON. SRI D. SANJIVAYYA:— శ్రీకాకుళం జిల్లాలో లేవనుకుంటానండి.

SRI P. GUNNAYYA:—లేకపోతే అది యెప్పుడు పెట్టడానికి ప్రయత్నంచేస్తారని మనవి చేస్తున్నాను.

MR. SPEAKER:—మీరు చేయాలండి. వారు చేయరు.

*Simla Conference.*

305—

* 292 Q.—Sri P. RANGA REDDI:—Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state—

(*a*) whether the Hon. Minister has attended the Simla Conference convened by the Central Minister; and

(*b*) if so, subjects discussed there and decisions taken at that conference?

The Hon. Sri A. B. NAGESWARA RAO:—

(*a*) The answer is in affirmative.

(*b*) A copy of the proceedings *vide* appendix at pages 244-246 of the conference is placed on the table of the House.

Sri S. NARAYANAPPA:—ఈ Conference pass చేసిన తీర్మానాలలో 1 వ తీర్మానములో State Govt. పంచాయతీలమధ్య ఒక intermediary unit ను ఒకదానిని యేర్పరచి, తత్సంబంధాలు ఉంచుకోవాలని అన్నారు. అట్టి unit యేదైనా యేర్పర్చడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

The Hon. Sri A. B. NAGESWARA RAO:—Intermediary వుంచడానికి ఒక జిల్లా బోర్డు అనేది ఏర్పరచాలి. ఇతర Provinces లో జిల్లా బోర్డులకు యింకొకపేరు వున్నదనుకోండి. ఏర్పరచాలని నిశ్చయించినది. ఆ జిల్లా బోర్డుకు Elections జరపాలనికూడా ప్రభుత్వం ఆలోచిస్తుంది.

Sri P. SREERAMULU:—Simla Conference లోని తీర్మానాలనన్నీ ఆయా రాష్ట్రాలు విధిగా అమలు జరుపుతారనిచెప్పి సభ్యులు భావించవచ్చునా ?

The Hon. Sri A. B. NAGESWARA RAO:— అవన్నీ ఆయా ప్రభుత్వాల ఆలోచనలో వున్నాయి. మళ్లీ సమావేశమైనపుడు ఏ ప్రభుత్వం యెంతవరకు ఆచరిస్తుందో అనేది మళ్ళీ ఆసభలో నిశ్చయించబడుతుంది.

Sri D. KONDAYYA CHOWDARY:— ఈ Local Development Works కు కూడా పంచాయతీలు contribute చేయవలసినది $\frac{1}{4}$ నుంచి $\frac{1}{8}$ వరకూ పెంచారు. కాబట్టి కనీసముపుండే ఆర్థిక స్తోమతు కూడా చేయవలసినది తగించారు. కాబట్టి యిప్పుడు పంచాయితీ limits లో

వుండేటటువంటి Tanks లోగాని లేక యితర Govt. water services లో వుండే fisheriesను వేలంవేసే హక్కు, దానినుంచివచ్చే ధనాన్ని పంచాయితీ బోర్డుకు యిచ్చేటట్లు ప్రభుత్వం యేర్పాటు చేస్తుందా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:— ఇవన్నీ కూడా ప్రభుత్వం ఆలోచిస్తోంది.

SRI S. NARAYANAPPA:— పంచాయితీలలో Sanitary Conditions improve చేసేదానికోసము slum areas ను remove చేసేదానికోసమున్న సమావేశములోజరిగిన దానినిబట్టి రాష్ట్ర ప్రభుత్వము వారు యేచర్య తీసుకొన్నారు? అది యెంతలోపల తీసుకొని పంచాయితీలను అభివృద్ధి చేస్తారో మంత్రిగారు సెలవిస్తారా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:— Slum Clearance విషయంలో Minister for Co-operation అడిగితే దానికి సమాధానం చెప్పుతారు.

SRI G. YELLAMANDA REDDY:—అధ్యక్షా ! ఈ Intermediary Boards అంటే అర్థము జిల్లా బోర్డులకు ప్రత్యామ్నాయముగా వుండాలనా ? లేకపోతే అక్కడ Conference యొక్క వుద్దేశమా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—ఒక్కొక్క రాష్ట్రానికి ఒక్కొక్క పద్ధతిగా వుండాలని, వాటికి election కూడా ఒక పద్ధతిగా వుండాలని కొంతవరకు చర్చించబడింది. తర్వాత తిరిగి సమావేశములో చర్చించబడుతుంది.

## STARRED QUESTION POSTPONED FROM THE LIST FOR 1ST FEBUARY 1956.

### *Starting of Land Mortgage Banks at Tiruvur and Nuzvid.*

263—

*449 Q.—SRI V. VISWESWARA RAO:—Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state—

(a) whether there is any proposal to start two separate Land Mortgage Banks one at Tiruvur and the other at Nuzvid in Krishna district; and

(b) if so, when ?

THE HON. SRI D. SANJIVAYYA:—

(a) No, Sir.

(b) Does not arise.

SRI V. VISWESWARA RAO:—లోగడ నూజివీడుకు ఒక అర్బన్ బ్యాంకు పెట్టుతామని చెప్పారు. తిరువూరు నూజివీడు రెండూ కూడా చాల దూరం ఉన్నవి. కాబట్టి రెండిటికీ రెండు బ్యాంకులు పెట్టే విషయం పరిశీలిస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA:— అందులో కొన్ని Estate villages ఉన్నాయి. అవి సర్వే కావాలి. అయిన తరువాత ఆలోచిస్తాము.

SRI P. GUNNAYYA:– అధ్యక్షా! ఈ భూమి తనఖా రైతులు షాహుకార్ల బాధ భరించలేక బ్యాంకులకు అర్జీలు పెట్టుకుంటున్నారు. సంవత్సరాల కొలది అప్పులు యివ్వకుండా ఉన్నారు. అలాంటప్పుడు దరఖాస్తులు పెట్టుకొన్నటువంటి మూడు, నాలుగు మాసాల్లోగా ప్రభుత్వం రైతులకు అప్పులుయిచ్చే ఏర్పాటుచేయిస్తారా ? అని మనవి చేసు కొంటున్నాను.

THE HON. SRI D. SANJIVAYYA:—ఆ ఏర్పాటులు అప్పుడే చేసినాము. తగు చర్యలు తీసుకొన్నాము. ఈ రోజు ఒక సమావేశంకూడా జరుగుతున్నది. లాండు మార్టుగేజి బ్యాంకు సమావేశం అందులో యీ చర్చలే సాగిస్తున్నాము.

*Tractors and bulldozers Unit in Tiruvur, Krishna district.*

345—

*247 Q.—SRI V. VISWESWARA RAO:—Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether the Government have received any representation for opening a tractors and bulldozers unit in Tiruvur, Krishna district in view of its long distance; and

(b) if so, the action taken thereon?

THE HON. DR. B. GOPALA REDDI:—

(a) The Government have not received any representation as such, but it is reported that some ryots of Tiruvur taluk made oral representations to the District Agricultural Officer, Vijayavada, requesting him to keep some tractors and bulldozers in the Tiruvur area, as Vijayavada is too distant for taking the units whenever needed;

(b) A bulldozer has been supplied to that area and it is now working at Putrela village near Tiruvur.

SRI G. YELLAMANDA REDDY:—అధ్యక్షా! ఈ విషయంలో ప్రతి జిల్లాలోను యీలాంటి విజ్ఞప్తులే ప్రభుత్వానికి వస్తున్నాయి. ఎందువల్లనంటే కేవలం జిల్లా కేంద్రంలో ఉండటంమూలంగా ఆ కొసకు వెళ్ళి రావటానికి ప్రభుత్వానికి, పార్టీకికూడా చాలా ఖర్చు అవుతుంది. అందువల్ల కొన్ని కొన్ని సెంటర్సులో ఉండటం మంచిది అని ప్రభుత్వానికి యిదేరకంగా నెల్లూరు జిల్లా ప్లానింగు బోర్డు తీర్మానంచేసి పంపించింది. కాబట్టి ఈ విషయం ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా, కొన్ని కొన్ని సెంటర్సులో యీ లాంటివి యేర్పాటు చెయ్యడానికి?

THE HON. DR. B. GOPALA REDDI:- అక్కడక్కడ పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నది.

*Superintending Engineers, Assistant Engineers, etc., in the Public Works Department.*

346—

*348 Q.—SRI A. VENKATARAMA RAJU:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) the number of Superintending Engineers, Assistant Engineers, Executive Engineers, Deputy Chief Engineers in the Public Works Department; and

(b) the number of Andhras and Non-Andhras out of them?

THE HON. SRI N. SANJEEVA REDDI:—

(a) Number of officers working in the Public Works Department:

| | | |
|---|---|---|
| Superintending Engineers | ... | 8 |
| Assistant Engineers | .. ... | 293 |
| Executive Engineers | ... ... | 63 |
| Deputy Chief Engineers | ... .. | 4 |

(b) Number of Andhras and Non-Andhras:

| | *Andhras.* | *Non-Andhras.* |
|---|---|---|
| Superintending Engineers | 6 | 2 |
| Assistant Engineers. | 293 | Nil. |
| Executive Engineers. | 62 | 1 |
| Deputy Chief Engineers. | 4 | Nil. |

*Fixation of cash rents in Chemudu Estate.*

347—

* 223 Q.—SRI B. APPA RAO:—Will the Hon. the Minister for Revenue be pleased to state—

(a) whether any representations have been received by the Government from the ryots about fixing high cash rents to the tune of Rs. 50 to Rs. 60 per acre in certain villages in Chemudu Estate, Visakhapatnam district, where rent in kind was in force before the Estate was taken over by the Government; and

(b) if so, the action taken thereon?

THE HON. SRI K. CHANDRAMOULI:—

(a) and (b) Representations have been received from certain ryots of the Chemudu Estate that the rates of rent fixed under the R.R. Act in this estate area are far in excess of the highest ryotwari rates prevailing in the district. The representations have been examined in consultation with the Board of Revenue and the Collector of

Visakhapatnam. The Collector has been instructed to stay all further collections of enhanced rates of rents in respect of Anakapalli and Thotada villages in Chemudu estate pending further orders. The question as to how best the difficulty can be removed, is being considered by the Government.

SRI B. APPA RAO:—అధ్యక్షా! మంత్రిగారు దయతో తోటాడకి అనకాపల్లికి ఆ ఉత్తరువులు ప్యాసు చేశారు. తతిమా గ్రామాల విషయంలో కూడా చాలా కాలంగా ఆందోళనవుంది. ప్రత్యేకంగా అనకాపల్లి తానా ఏరియాలో వున్నట్టి గ్రామాలు ఉమ్మిడాల, నాగులాపల్లి, ఒంపోటు, అరవ పాళెం, తుమ్మపాళెం, ఆనే తిమ్మరాజుపేటలోని రైతులు శిస్తులు అధికంగా యిస్తున్నారు. ఈ ఫసలీ జాస్తీతో ఎకరానికి వంద రూపాయలు కట్టుకోవలసి వస్తుంది. మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వేగం పరిష్కారం చేస్తారని ఆశిస్తున్నాను.

THE HON. SRI K. CHANDRAMOULI:—ఈ విషయంలో అనకాపల్లి, తోటాడ, బయ్యావరం ప్రాంతాల్లోనుంచే complaintలు వచ్చినవి. వాటిని గురించి విచారణ జరిగింది. Stay Order యిచ్చాము. ఆటువంటి ప్రాంతా లెక్కడ వున్నావాటిని ఆపివుంచి విచారించటానికి ప్రభుత్వానికి యేలాంటి అభ్యంతరంలేదు.

SRI G. YELLAMANDA REDDY:— ప్రక్కనవున్న రైత్వారి రేట్లప్రకారం Rent Reduction ఆక్టు ప్రకారం యివి శిస్తుతరం నిర్ణయించాలనేటప్పుడు యీరకంగా 60, 50 రూపాయలు నిర్ణయించడానికి ఆసలు ఎట్లా అవకాశం కల్గింది. ఆంధ్ర దేశంలో మొట్టమొదట ఆటువంటి రేట్లు అసలు యెక్కడా లేవుగదా. ఆ రకంగా యెట్లా నిర్ణయింపబడిందో ప్రభుత్వం యేమైన విచారిస్తుందా ?

THE HON. SRI K. CHANDRAMOULI:—ఎట్లా నిర్ణయించబడిందో అన్నవిషయాన్నిగురించే యిప్పుడు విచారణ జరుగుతుంది కూడాను. అందువల్ల దానిని గురించి Stay Order యిచ్చాము. కాబట్టి రైతులకెవ్వరికి ఇప్పుడేమి యిబ్బందిలేదు. నష్టంలేదు కూడాను. అవి విచారణకు వచ్చినతర్వాత దీనినేమైనా సవరణ చేయవలసివుంటే చేస్తాం.

3rd February 1956]

SRI B. APPA RAO:—బయ్యవరం కాశీంకోట సంస్థానంలోనిది. యింకా కాశీం కోటలోగూడా కొన్ని గ్రామాలున్నవి Chemudu Estate లో నేను పేర్కొన్న తతిమా గ్రామాల విషయములో Secretary చెప్పిన దానిమీదను second లిస్టుక్రింద ఆannounced rates మీద Stay Order యిస్తాము, Enquiry చేసి మీరు స్వయంగా రాయండి. అంటే నేను స్వయంగా enquiry చేసి వ్రాశాను. తమకున్నూడా copy పంపించాను, కాబట్టి త్వరగా action తీసుకొంటారని ఆశిస్తున్నాను.

THE HON. SRI K. CHANDRAMOULI:—నాదగ్గరకువచ్చినట్లు జ్ఞాపకం లేదండి. వస్తేమాత్రం త్వరగా దానినిగురించి చూస్తాము.

*Representation from the Andhra Mill Mazdoor Sangh, Guntakal.*

348—

*537 Q.—SRI C. V. SOMAYAJULU:—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state—

(a) whether the Government have received any representation from the Andhra Mill Mazdoor Sangh, Guntakal, on behalf of the workers employed in the Andhra Co-operative Spinning Mills, Ltd., regarding the fixation of wages plus dearness allowance; and

(b) if so, the action taken thereon?

THE HON. SRI G. LATCHANNA:—

(a) Yes, Sir.

(b) Conciliation was held and the Andhra Mill Mazdoor Sangh, agreed to wait till the management concludes efficiency tests.

(ఎ) అవునండి.

(బి) వివాద పరిష్కార సందర్భంలో factory యజమానులు సామర్థ్యపరీక్షలనుముగించువరకుAndhra Mill Mazdoor సంఘము వేచివుండడానికి అంగీకరించింది.

*Executive Officers in Panchayats.*

349—

* 544 Q.—SRI G. SURYANARAYANA:—Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state—

(a) whether there is any proposal to provincialise the services of the Executive Officers of the Panchayats; and

(b) if so, at what stage the matter stands?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—

(a) There is no proposal to make the service of Executive Officers of Panchayats a State Government Service.

(b) Does not arise.

SRI M. NAGI REDDI:—State పంచాయితీ యూనియన్లమహాసభనుంచీ Executive Officers అనేది తీసివేసి వీళ్లను సెక్రట్రీలుగా చెయ్యాలని ఒక తీర్మానం పంపారు. దానినిగురించి చాలారోజులనుంచి ఆందోళన గూడా జరుగుతోంది. దానిమీద ప్రభుత్వము ఏమి ఆలోచించింది ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:- ఇప్పుడు వేసిన ప్రశ్నకి వారడిగినదానికి ఏమీ సంబంధములేదు. వేరే ప్రత్యేకంగా ప్రశ్న వేయించండి.

SRI PILLALAMARRI VENKATESWARLU:—ఇప్పుడు యీ Executive Officers ని తీసివేసి, వారిస్థానే సెక్రట్రీలుగా నియమించాలని State Panchayat Board తీర్మానము. అందువల్ల యీ ప్రశ్నలో State పంచాయితీ విషయం Provincialise చేస్తారనివున్నది. అసలు వీరిని పూర్తిగా తొలగించి సెక్రట్రీలను నియమించే విషయం ప్రభుత్వం యేమైనా ఆలోచిస్తుందా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:— ఇక్కడ సెక్రట్రీల విషయంకాదు. ఇప్పుడువున్న Executive Officers ని Government Service కు తీసుకొంటారా అని ప్రశ్న. తీసుకోవటంలేదని చెప్పాను.

3rd February 1956]

*Opening of District Public Library in Darsi Town.*

350—

*400 Q.—SRI G. YELLAMANDA REDDY:—Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether the Government propose to open a branch of the District Public Library in Darsi town, Darsi taluk.

(b) whether the Government propose to open the branch of the said Library intended for Darsi taluk at Tallur; and

(c) if so, why?

THE HON. DR. B. GOPALA REDDI:—

(a) The answer is in the negative.

(b) A representation has been received requesting the Government to open a Branch Library at Tallur and the matter is under examination.

(c) Does not arise.

SRI N. C. SESHADRI:—అధ్యక్షా! యీ District Libraries లో 8 గంటలు కాలం పనిచేస్తున్నప్పటికి యీతాలూకు లైబ్రరీసులో 5 గంటలుమాత్రమే పనిచేస్తున్నారు. యీవిధమైనటువంటి భేదం యెందుకు పెట్టినారు? తాలూకు లైబ్రరీలుకూడా 8 గంటలు పనిచేసేటట్టు యీప్రభుత్వం యేమైనా ఆలోచిస్తుందా ?

THE HON. DR. B. GOPALA REDDI:—ఆలోచిస్తుంది.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—
ఈ డిస్ట్రిక్టు లోకల్ అథారిటీసు చేసే పనులు అటానమస్ బాడీసుగా వారు చేస్తుంటారా లేకపోతే వాళ్లకుయేమైన Government Instructions ఇచ్చి నిర్ణయిస్తుందా ?

THE HON. DR. B. GOPALA REDDI:—వాళ్లు అటానమస్ బాడీ. దానికి D. E. O. Secretary గా వుంటారు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— వారు అటానమస్‌బాడి అయితే మీరు వారిని 5 గంటలు 6 గంటలుపెట్టమని అడగటానికి గవర్నమెంటుకు హక్కువుందా ?

THE HON. DR. B. GOPALA REDDI:— హక్కు వుందో లేదో ఆలోచిస్తాము.

*Area covered by Darsi, Podili, etc., to be irrigated by Nandikonda.*

351—

*377-A Q.—SRI SHEIK MOULA SAHEB:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state whether the area covered by Darsi, Podili, Kanigiri of Udayagiri taluks will be included in the Ayacut under the Nandikonda main channel or a sub-channel from the main channel?

THE HON. SRI N. SANJEEVA REDDI:—Yes, under the main canal the following extents in these taluks will be benefited by the Right Bank canal of the Nagarjunasagar Project.

| | Dry. (ACS.) | | Wet. (ACS.) |
|---|---|---|---|
| Darsi Kocharlakota .. | 100,733 | ... | 50,366 |
| Podili ... ... ... | 59,613 | ... | 29,807 |
| Kanigiri .. ... | 71,104 | ... | 35,552 |
| Udayagiri ... ... | 17,171 | ... | 8,586 |

SRI G. YELLAMANDA REDDY:— ఇదివరకు ప్రభుత్వము యిచ్చిన లెక్కలు కాకుండా, ఇప్పుడు కొత్తగా నియమించినటువంటి Chief Engineer గారు మరల కాలువను కొలవడానికి ఆలోచిస్తున్నారన్న ఆందోళనకొద్ది ఈ ప్రశ్న వస్తున్నది. ముఖ్యముగా ఇప్పుడు Chief Engineer గారు కొలుస్తున్నారు కాబట్టి ఒక పర్యాయము కొలతలు సాగిన తరువాత, నిర్ణయించిన తరువాత ఆయకట్టు పొందడం సాధ్యము కాదు. కాబట్టి మొదట్లో ఇటువంటి జాగ్రత్తలు తీసుకొనడానికి ప్రభుత్వము ఎటువంటి చర్యలు తీసుకొంటుందని ఈ ప్రశ్నయొక్క ఉద్దేశ్యం.

THE HON. SRI N. SANJEEVA REDDI:— ఇంజినీరుని appoint చేస్తూనే కొలతలు అయనదగ్గరకు రావు. Level maintain చేయడానికి చాలాకాలం పడుతుంది. వారిని appoint చేసి 2 నెలలు అయింది. ఇంకా high level canal investigation, final investigation అన్నీ కావడానికి చాలా కాలము పడుతుంది. 6, 7 నెలలు అయినా మీరు ఓపికపట్టి తరువాత ప్రశ్న వేస్తే తప్పకుండా జవాబు చెబుతాను.

3rd February 1956]

SRI SHEIK MOULA SAHEB:— అధ్యక్షా! ఈ ఖోస్లా కమిటీవారు సూచించినటువంటి high level గా కాకపోయినప్పటికి low level గా తీసుకొనిపోతే ఈ main channel నుండి ఈ నాలుగు తాలూకాలకు పూర్తిగా నీరు పారేటటువంటి ఈ రెండవ కాలువను నిర్మించుటకు, ఒక division ను వేసి investigation ప్రభుత్వం వెంటనేచేస్తే వచ్చే నష్టము ఏమిటి ? ఆ నీరు పారుదలలేదని ప్రభుత్వానికి ఏమైనా సందేహాలు ఉన్నాయా ?

(No Answer.)

SRI D. KONDAIAH CHOWDARY:— దర్శి, పొదిలి, కనిగిరి, ఉదయగిరి ప్రాంతాలకు నీరు యిస్తామని చెప్పుతున్నారే ఇది ప్రథమ దశలో ఇచ్చే ఏర్పాటు చేస్తారా? లేనిచో రెండవ దశలో ఇస్తారా? ప్రజలకు అసలురాదని చాలా అనుమానముగా ఉన్నది. ఈ విషయంలో మంత్రిగారు ప్రయత్నిస్తారా?

THE HON. SRI N. SANJEEVA REDDI:— ప్రథమదశలో రావడానికి వీలు లేదు. కొండయ్యగారికికూడా తెలుసు. రెండవ దశలో కొంతకాలములో వస్తుంది. ఇప్పుడు first phase మాత్రమే sanction అయింది. రెండవ phase కూడ చెయమనే మేము plans అన్ని అంగీకరించి వ్రాస్తున్నాము. కాని ఇంకా sanction first phase అని second phase అని ఏమీకాలేదు. అయినతరువాత సంపాదించుకోవచ్చును అని ఆశిస్తున్నాను.

SRI S. K. V. KRISHNAVATHARAM:— నందికొండ left bank canal ను West Godavari జిల్లాలో చింతలపూడి, ఏలూరు తాలూకాలలోనివారు కూడా ఎక్కువ ఫలితము పొందేటట్లు మంత్రివర్గము ప్రయత్నము చేస్తుందా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:— హైదరాబాదు పక్షాన వచ్చేకాలువ మూలంగానే West Godavari కి తీసుకు పోయేందుకు వీలవుతుంది. ఆ canal యొక్క capacity ప్రకారంగా అక్కడకుతీసుకుపోవడానికి వీలులేదు. అక్కడ capacity పెంచితే తీసుకుపోయేందుకు వీలవుతుంది. కృష్ణాజిల్లా మిత్రులు కొంతమంది నందికొండ బోర్డు సమావేశమునకు నాగార్జునసాగరు వద్దకువచ్చి బోర్డువారికి one representation చేశారు. ఆ బోర్డు వారు దానిని గురించి పరిశీలన చేస్తున్నారు. ఇంకా కృష్ణాజిల్లాకు పశ్చిమగోదావరికి పొడిగించాలంటే ఎన్నోకోట్లు ఖర్చు అవుతుంది.

అవి పరిశీలనలో ఉన్నాయి. వాటిని బోర్డువారు యింకా పరిశీలించినట్లు లేదు. అది ప్లానింగు కమీషను ఒప్పుకోవాలి. ఒప్పుకుంటే ఆంధ్రప్రభుత్వం చాలా సంతోషిస్తున్నది. ఒప్పుకునేట్లు చెయ్యడానికి ఆంధ్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుంది.

SRI K. VENKATARAMANIAH:— అధ్యక్షా! నాగార్జున సాగరు first phase ఎక్కడవరకు వస్తుంది.?

THE HON. SRI N. SANJEEVA REDDI:— మూసీవరకు వస్తుందని అంచనా.

SRI G. YELLAMANDA REDDY:— అధ్యక్షా! మంత్రి గారిని రెండవదశలో పని అడగడానికి అర్థము ఏమిటంటే, 7 ఏండ్లలోను మొత్తము పూర్తిచేయాలని అర్థముకాదు. అసలు మొట్టమొదటి దశలోనే నందికొండ అంతా పూర్తిగా sanction చేయాలని కోరారని మంత్రిగారు సమాధానము చెప్పారు. ఈ విషయమై ప్రభుత్వం ఎంతవరకు ప్రయత్నించింది? కేంద్ర ప్రభుత్వం దీనికి ఏమి సమాధానముచెప్పింది?

THE HON. SRI N. SANJEEVA REDDI:— మేము investigation plan అంతా పంపాము. first phase, second phase అని కాదు. వారు first phase మాత్రమే ఆలోచిస్తున్నారు. ఇంతవరకు ఏదీ అంగీకరించలేదు. first phase ను మాత్రమే అంగీకరించడానికిగాను Planning Commisssion వారికి కావలసిన information అంతా నాగార్జనసాగరు బోర్డును అడిగారు. వారు ఇస్తున్నారు.

SRI N. VENKAYYA:— అధ్యక్షా! కేంద్ర ప్రభుత్వము గుండ్ల కమ్మ దక్షిణభాగము మొదట stage లో పొడిగించాలన్నట్లు తెలుస్తున్నది. మూసీనది వరకు పొడిగించటానికి అంగీకరించారా?

THE HON. SRI N. SANJEEVA REDDI:— మొదట, మీకు information ఎలా తెలిసిందో మాకు తెలియదు. అసలు మీకు ఎదో గాలికబుర్లు వస్తుంటాయి. వాటికంతా సమాధానము చెప్పాలంటే, అసెంబ్లీలో ఎక్కడైనా అవుతుందా?

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—అధ్యక్షా! ఖోస్లా కమిటీ 25 వేలకు రికమెండుచేస్తే మన గవర్నమెంటు 21 వేల క్యూసెక్కులతోటి కుడికాలువను చేస్తున్నాము అని చెప్పారు. కాని కేంద్ర ప్రభుత్వము 14 వేలకు ఆంధ్ర ప్రభుత్వం ఒప్పుకుంది అని వ్రాశారు. అది ఎంతవరకు నిజమో చెబుతారా?

THE HON. SRI N. SANJEEVA REDDI:— ఇది ఎవరికి వ్రాశారు, ఎప్పుడు వ్రాశారో మొదట చెబితే తరువాత సమాధానం చెబుతాను.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— మాకు వారు వ్రాసిన letter లో వ్రాశారు. Central Government లో Irrigation and Public Works Department వారికి రాస్తే వారు మీ ఆంధ్ర ప్రభుత్వం 14 వేల క్యూసెక్కులకు ఒప్పుకొన్నది అని వ్రాశారు. అవిషయంగురించి మళ్లీ నేను వారికి వ్రాస్తున్నాను.

THE HON. SRI N. SANJEEVA REDDI:— వారికి వ్రాసే తెలుసుకోండి.

*Encroachments in Vijayawada town for dwelling purposes.*

352—

* 260 Q.—SRI V. VISWESWARA RAO:—Will the Hon. the Minister for Revenue be pleased to state—

(a) the number of encroachments in Vijayawada town limits on Public Works Department, Government and Municipal sites for dwelling purposes and also for commercial purposes;

(b) whether the Government have already issued orders to evict the persons who encroached; and

(c) if so, whether the Government propose to provide alternative house sites before they are evicted?

THE HON. SRI K. CHANDRAMOULI:—

(a) Encroachments on Public Works Department Porambokes:

| | |
|---|---|
| Dwelling purposes ... ... ... | 3,163 |
| Commercial purposes ... ... | 173 |
| Encroachments on Government Porambokes. ... | 4,120 |
| Encroachments on Municipal Porambokes ... ... ... | 421 |

Almost all the encroachments on the Municipal poramboke lands are for commercial purposes while the encroachments on the Government poramboke lands are for dwelling purposes.

(*b*) and (*c*) Though notices of eviction have been served in some cases, the squatters have not been actually evicted as the question of finding them alternative accommodation is under the consideration of the Government.

SRI V. VISWESWARA RAO:—అధ్యక్షా! ఈ ప్రశ్నలో 'సి' కి సమాధానము చెబుతూ, Government consideration లో ఉన్నదని చెప్పారు. ఇప్పుడు సుమారు 13 వేల వరకు ఆక్రమించినటువంటి ఇండ్ల స్థలముల్లో చిన్న చిన్న పాకలు, గుడిశలు వేసుకొని ఉన్నవారు వున్నారు. వారందరికి వేరే స్థలాలు చూపించేవరకు అక్కడనుంచి evict చేయకుండా చర్య తీసుకుంటారా ?

THE HON. SRI K. CHANDRAMOULI:— విజయవాడ పట్టణములో ఒక్క అంగుళము స్థలము కూడా లేకుండా అన్నిటికి కూడా ఆటంకదాయకంగా ఆక్రమణలు జరుగుతున్నాయి. అందువల్ల దీనినిగురించి కొంచెము బాగా ఆలోచించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది కాబట్టి ఆలోచిస్తాము.

SRI PILLALAMARRI VENKATESWARULU:— అధ్యక్షా! విజయవాడలో ఒక్క అంగుళము స్థలము కూడా లేకుండా ఎందుకు ఆక్రమించుకొనవలసిన పరిస్థితి వచ్చింది ? ఆ పరిస్థితిని సరిదిద్దడానికి ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకుంటున్నది ?

THE HON. SRI K. CHANDRAMOULI:– కేవలం గౌరవనీయులైన సభ్యులే కారణం కావచ్చునుకాని ఏ కారణమువల్ల అయినప్పటికి ఇది మాత్రము public interest కు వాంఛనీయము కాదు. దీనిని సాధ్యమైనంతవరకు అరికట్టడము అందరికి శ్రేయస్కరము.

SRI PILLALAMARRI VENKATESWARULU:— అధ్యక్షా! చుట్టుప్రక్కల గ్రామాలనుంచి అక్కడకు విపరీతంగా జనం వచ్చి ఇండ్లు వేసుకొని అక్కడ కాపురము ఉంటూ ఉండటమువల్ల పట్టణము పెరుగుతూ ఉంటె అది ఏ మాత్రము కూడా ఆలోచించకుండా వారిని తొలగించడమే ప్రధానముగా పెట్టుకొని ప్రభుత్వం ఆలోచిస్తున్నారా ? కష్టపడి పని చేయడానికి జనము అక్కడకు వస్తున్నారు. వారికి

ఇండ్ల స్థలాలు ప్రభుత్వంవారు చూపించడములేదు. అందువల్ల వారు ఖాళీ ఉన్న చోట గుడిశలు వేసుకొని ఉంటున్నారు. అవి కూడా పీకివేయడానికి ప్రయత్నము చేస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :— చుట్టుప్రక్కల ఎక్కడ అయినా విశాలంగా ఉన్నచోటు ఆక్రమించుకోవచ్చును గాని, కాలువ కట్టలు, మురుగు గళ్ళీలు అన్నీ ఆక్రమించుకొంటూ ఉంటే అది గౌరవనీయులైన సభ్యులు హర్షిస్తారా ?

SRI PILLALAMARRI VENKATESWARULU :— పట్టణాలలో ఎక్కడ కూడా ఒక్క అంగుళం స్థలం లేకుండా అవస్థ పడుతున్నారని వారు చెప్పారు. చుట్టుప్రక్కల అంతా ప్రయివేటు స్థలములు ఉన్నవి. వాటిని ఆక్రమణను మీరు ప్రోత్సాహిస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :— అది మీరు చేస్తారేమో కాని, మేము మాత్రం చేయము. అది కొని ఇటు వంటి బీద వారికి పంచిపెడతాము. కాని వాటిని ఆక్రమించుకొని అల్లరులు చేయమని లేదు.

SRI M. NAGI REDDI :— చుట్టుప్రక్కల పొలాలు కొని వారికి ఇస్తాము అంటున్నారు. కొని ఇచ్చేంతవరకు అక్కడవారు ఉండటానికి ఇప్పుడు ఏమైనా అవకాశాలు ఉన్నాయా ?

THE HON. SRI K. CHANDRAMOULI :— అందువల్లనే ఇంతవరకు వారిని అక్కడనుంచి వెళ్లగొట్టలేదు. ఆ సమస్య ఆలోచనలో ఉన్నదని మనవి చేస్తున్నాను. ఇట్లు ఆక్రమణలు చేయడము వాంఛనీయము కాదని చెబుతున్నాను.

SRI D. KONDAYYA CHOWDARI :—విజయవాడ పట్టణమునకు చుట్టుప్రక్కల ప్రదేశాలనుంచి వచ్చి ప్రజలకోసము ఇండ్ల స్థలాలు చూపించే పూచీ ప్రభుత్వం పెట్టుకుందా ?

THE HON. SRI K. CHANDRAMOULI :— అందరికీ పెట్టుకోలేదు, పేదవారికి కొంతవరకైనా సహాయము చేయాలని ప్రభుత్వ ఉద్దేశ్యము.

*Relaxation of General Rule* 10 (*b*) *in favour of Supervisors and Junior Engineers.*

353—

*504 *Q.*—SRI S. VEMAYYA:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state whether the Government propose to relax the provisions of General Rule 10 (*b*) of the Madras State Subordinate Service now as adopted in the State of Andhra, in favour of Supervisors and Junior Engineers in Public Works Department and Highways to draw their increments whose service was under emergency?

THE HON. SRI N. SANJEEVA REDDI:—The answer is in the negative.

**[Note.— *An asterisk at the commencement of a speech indicates revision by the member.]**

## II. ADJOURNMENT MOTION *re*: TREATMENT OF ANDHRA PRISONERS IN ALIPUR JAIL.

MR. SPEAKER:—The Hon. Member Sri G. Yellamanda Reddi has give nnotice of a nadjournment motion which reads as follows:—

"అలీపూర్ జైలులో ఉన్న మన ఖైదీలను, ముఖ్యంగా రాజకీయ ఖైదీలను, అచ్చటి ఉద్యోగులు బూతులు తిట్టులు, అమానుషంగా ప్రతి దినము వాళ్లను కొట్టుటవలన ఏర్పడిన అత్యవసర పరిస్థితులు చర్చించుటకు, ఈ సమావేశమును వాయిదా వేయవలెను,"

He may speak on the facts of it, only for one minute.

SRI G. YELLAMANDA REDDI:— అధ్యక్షా! ఈ జైలు ముఖ్యంగా బళ్ళారిలో ఉండడం మూలాన, అప్పుడు అక్కడ ఏర్పడిన ఉద్రిక్తతకు కారణమేమో తెలియదుగాని మన రాష్ట్రం నుంచి పోయినటువంటి ఖైదీలను, ఈ లోపల రాజకీయ ఖైదీలను కూడా, ప్రతివారిని బూతులు తిట్టడము, కొట్టడము, ఎక్కడపడితే అక్కడ pick.pocketing చాలా దారుణంగా జరుగుచున్నది. అక్కడవారు నివసించడానికి చాలా దుర్భరంగా వున్నది. అందువల్ల ప్రభుత్వము ఈ విషయము చూడవలసిన. అవసరమున్నది. అది చాలా serious గా వున్న విషయము. చాలా కుటుంబాలకు ఆందోళన కలుగజేస్తున్న విషయమని నేను మనవి చేస్తున్నాను.

3rd February 1956]

THE HON. SRI N. SANJEEVA REDDI:— ఇప్పుడు ఆంధ్రరాష్ట్రము వచ్చినతరువాత మనకు జైళ్లు లేకపోవడంవల్ల మన ఖైదీలు అక్కడ ఉండడం జరుగుతూ వున్నది. ఇదివరకు అలాంటి complaints నేను వినలేదు. ఇప్పుడు ఆ విషయము నా దృష్టికి తీసుకరాబడింది. ఈ విషయాన్ని వారికి వ్రాసి అక్కడి పరిస్థితులు తెలుసుకోడానికి ప్రయత్నం చేస్తాను. మన చట్టానికి విరుద్ధంగా ఏదైనా అక్కడ చేసూవుంటే ఆవిధంగా చేయకుండా వుండేందుకు వీలైనంతవరకు ప్రయత్నం చేస్తాను. తరువాత ఖయిదీలను అక్కడనుంచి మార్చే విషయము నేను చెప్పలేను. రాజమండ్రి జైలు చాలా crowdedగా ఉన్నదేమో అనుకుంటాను. ఖైదీలను మారుస్తారా అంటే జైలు కట్టినతరువాత మారుస్తామని చెప్పవలసిందేగాని యీదినమే మారుస్తామని చెప్పితే, అక్కడ ఉన్నటువంటి వేలకొలది ఖైదీలను ఎక్కడకు మార్చడానికి వీలవుతుంది? ఇవన్నీ చెప్పడం కష్టము.

MR. SPEAKER:—The motion is ruled out.

## III. MOTION UNDER RULE 11 OF THE ASSEMBLY RULES.

MR. SPEAKER:—Sri D. Gopala Rao will move a motion for granting leave of two hon. Members.

SRI D. GOPALA RAO:—Mr. Speaker, Sir, I rise now to seek permission of this House to move:—

(1) "That under rule 11 of the Assembly Rules, leave of absence be granted by this House to Sri Adusumilli Venkata Subrahmanyam, for a period of two months from the date of his absence."

(2) "That under rule 11 of the Assembly Rules, leave of absence be granted by this House to Sri V. Chandra Chudamani Deo, for a period of sixty days from the date of his absence."

The motion was duly seconded.

MR. SPEAKER:—The question is:—

(1) "That under rule 11 of the Assembly Rules, leave of absence be granted by this House

to Sri Adusumilli Venkata Subrahmanyam, for a period of two months from the date of his absence."

(2) "That under rule 11 of the Assembly Rules, leave of absence be granted by this House to Sri V. Chandra Chudamani Deo, for a period of sixty days from the date of his absence."

The motions were carried and leave was granted.

## IV. GOVERNMENT BILL.

### (1) THE ANDHRA LAND REVENUE (SURCHARGE) BILL, 1956.

MR. SPEAKER:—The discussion on the Bill may be closed as early as possible, so that people may go to train.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:- అధ్యక్షా! రేపు non-official day ఉన్నదని announcement కూడా చేశారు ..

MR. SPEAKER:—I will make an announcement at the end of the day.

SRI K. V. S. PADMANABHA RAJU:— అధ్యక్షా! నిన్నటి రోజున యీ land revenue surcharge బిల్లును రివిన్యూ మంత్రిగారు మనముందు ప్రవేశపెట్టారు. చాలామంది సభ్యులు. ప్రతి పక్షంనుంచి, ప్రభుత్వ పక్షమునుంచికూడ వారికి తోచినటువంటి సలహాలు ఇచ్చారు. కాని యీరోజు ప్రవేశపెట్టినటువంటి యీ Land surcharge Bill అసలు యీ పరిస్థితులలో రావలసినటువంటిది కాదు. ఆంధ్రరాష్ట్రము ఏర్పడిన తరువాత, taxation కు సంబంధించి తీసుకొన్న బిల్లులలో ఇప్పటికి ఇది 5 వ బిల్లు అనుకొంటాను. Water cess కు సంబంధించి, betterment tax కు సంబంధించి, ఇంకా ఇతర taxes కు సంబంధించినవన్నీ తీసుకువచ్చారు. ఈ రోజున యీ land revenue surcharge బిల్లు తీసుకువచ్చి మనముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భములో ఒక విషయము మాత్రము ప్రభుత్వము గుర్తించవలసిన అవసరమున్నది. అది వారి జ్ఞప్తికి తీసుకొని వస్తున్నాను. ఈనాడు దేశములో ధరలు పడిపోయి సామాన్య రైతులంతా ఇబ్బందులపాలు అవుతున్న పరిస్థితులలో ఇప్పుడు యీ land revenue surcharge బిల్లు తీసుకరావడంఅనేది వారిని ఇంకా పతనావస్థలో పడవేయడానికేనని మనవి చేస్తున్నాను. ఈ విషయము

మాత్రము ప్రభుత్వము దృష్టిలో వుంచుకొని, ఏవిధంగా యీ surcharge ని వేస్తే సామాన్య రైతులు దీంట్లోనుంచి exclude అయి మనకు ఆదాయము వస్తుంది అనేటటువంటిది ప్రభుత్వముబాగా ఆలోచించాలని నేను కోరు తున్నాను. ఇదివరకు ప్రకాశం మంత్రివర్గము ఉన్నప్పుడు, ఆ మంత్రివర్గము, 10 రూపాయలకు లోపుగా శిస్తు కట్టేటటువంటి సామాన్య రైతులు అసలు పన్ను కట్టలేనటువంటి స్థితిలోవుంటారు గనుక వారిని మినహాయించాలని ఆరోజు నిర్ణయం తీసుకున్నది. ఆ రోజున ఆ నిర్ణయం తీసుకొన్నప్పుడు, ఉన్నటువంటి శాసనసభ్యులలో అటుపక్షమువారు, ఇటు పక్షమువారుకూడ ఇప్పుడున్నారు. ఆ మంత్రివర్గములో ఉన్నవారుకూడ యీరోజున Cabinet లో ఉన్నారు. ఈరోజున ఈ విధంగా ధరలుపడిపోయి రైతులు చితికిపోతున్న పరిస్థితులలో దానికి ప్రత్యామ్నాయంగా యీ బిల్లు తీసుకురావడంలో అర్థమేమిటి ? మీ కాంగ్రెసువారే ఇదివరకు చెప్పినదానికి ఇప్పుడు చేస్తున్నదానికి చాలా వ్యత్యాసమున్నదని చాలా contradictory గా వున్నదనిమాత్రము మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. పోతే, యీ బిల్లు వల్ల వచ్చే ఆదాయం ఎంత అన్నట్లైతే, వారేమో 45 లక్షలవరకు రావచ్చు నని చెప్తూన్నారు. అసలు పన్నులు కట్టుకోలేనటువంటి పరిస్థితులలో సామాన్య రైతులు వుంటున్నప్పుడు, వారిమీద యింకా యీ 45 లక్షలు వేసి వారిని బాధపెట్టడం ఏమాత్రం మంచిదికాదని మీకు తెలియపరుస్తున్నాను. ఈవేళ ఆంధ్ర ప్రభుత్వానికి లోటుబడ్జెటు వున్నమాట నిజమే కనుక పన్నులు కావలసినదే, కాని పన్నులు కావాలంటే యిది ఒక్కటేనా మార్గము ? ఈవేళ యీ సామాన్య రైతులుతప్ప వుండేవారు లేరా ? సామా న్యంగా పగలు రాత్రి అనక కష్టపడుతున్నటువంటి సామాన్య బీద రైతుల మీద యిదివరకే ఇంటిపన్ను, betterment tax, water tax యివన్నీ వేసి, ఈనాడు మరల యీ surcharge పన్ను వేయడమనేది చాలా విచార కరంగా వుంటున్నది. ఏ ఒక్కటి తీసుకొని వచ్చినాసరే, ఎంతసేపటికి మీదృష్టి వారిమీదే వెళ్లుతుందితప్ప రెండవమార్గమేమి మీకు కన్పించుటలేదా అని అడుగుతున్నాను. అందుచేత యీ విషయాన్ని బాగా ఆలోచించండి. ఇప్పటికైనా మించిపోయిందేమిలేదు. సామాన్యరైతు ఎంతవరకు పన్ను కట్టకలుగుతాడు, ఎంతవరకు కట్టుకోలేడు అనేటటువంటిది యిప్పుడైనా మీరు అర్థంచేసుకొంటే, ముఖ్యంగా విశాఖపట్టణము, శ్రీకాకుళం జిల్లాలు రాయలసీమ జిల్లాలవారి విషయము ఆలోచించండి. మీరు యీ surcharge బిల్లులో యిచ్చినటువంటి calculations బట్టి చూస్తే, ఒక రూపాయ విడిచిపెట్టి, ఒకటినుంచి పది రూపాయలవరకు యీ పన్ను విధించామని చెప్పారు. నాకు తెలిసినంతవరకు మా జిల్లాలో 2, 3 ఎకరాలు కలవాళ్ళే చాలామంది వున్నారు. వాళ్ళు సాధారణంగా 45, 46 రూపాయలు పన్ను కట్టవలసియుంటుంది. ఆ మూడు ఎకరాలలో పండే పంటనుబట్టి, వాడు

SRI K. V. S. PADMANABHA RAJU]

ఎంతవరకు పన్ను కట్టకలుగుతాడో, ఎంతవరకు తన కుటుంబమును పోషించగలుగుతాడో ఆలోచించుకోండి. అందులో ధాన్యానికి ధరలు పడిపోయినటువంటి పరిస్థితులలో వారి ధాన్యాన్ని అమ్ముకోడానికికూడా సరియైన marketing వసతులు లేనటువంటి పరిస్థితులలో, ఈ బిల్లు తీసుకువచ్చి వారిని మరొకవిధంగాకూడా బాధపెడుతున్నారు. వారి ధాన్యాన్ని అమ్ముకోడానికి వారికి marketing societies ఏర్పాటు చేసేందుకు ఒక ప్రణాళిక తీసుకువచ్చి వారికిసహాయముచేసేదిపోయి వారు ఆ విధంగా కష్టపడుతున్నటువంటి సమయములో దీన్ని తీసుకువచ్చి పెట్టారు. ఈ బిల్లువల్ల చాలా ప్రమాదమున్నదని చెప్పుచునా(ను.

అందుచేత యిదిఅంతాగూడ ఆలోచించి నేను నా amendment ను యీ సభముందు పెట్టాను. అందులో "యాభైరూపాయలలోపు శిస్తు" కట్టేవారిని మినహాయించవలసిందిగా కోరుతున్నాను. యాభై రూపాయల శిస్తు కట్టేవారు అంటే సాధారణముగా మా డెల్టా తాలూకాలలో 3, 4 ఎకరాల భూమివున్న సామాన్య రైతులు అన్నమాట. అటువంటివారిని యీ బిల్లునుంచి తప్పించి, అంతకు పైగా శిస్తు చెల్లించేవారిమీద యీ పన్ను ప్రభుత్వమువారి అంచనా ప్రకారము వేసి, వసూలుచేయండి అని అంటున్నాను. ఈ రోజులలో సంవత్సరానికి శిస్తురూపములో ప్రభుత్వానికి 400, 500 రూపాయలు కట్టేవారు ఎంతోమంది వున్నారు. ప్రభుత్వమువారు యిచ్చిన లెక్కలప్రకారముకాకుండా మరొక అణానో, రెండు అణాలో వారిమీద ఎక్కువచేసి వసూలుచేస్తే, ప్రభుత్వము యీ బిల్లుప్రకారము అంచనా వేసుకున్న మొత్తము అంతయు రావటానికి అవకాశమున్నది, అంతేకాని యాభైరూపాయలలోపు వారు సామాన్య కుటుంబమునకు చెందినవారు. వారు యిప్పటికే ప్రభుత్వానికి కట్టవలసిన పన్ను కట్టటానికే ఎంతో బాధపడుతున్నారు. ఇంకను యీ బిల్లుప్రకారము ఎక్కువగా కట్టవలసివస్తే, వారియొక్క బాధను ప్రభుత్వము యింకను అధికము చేసినట్లు అవుతుంది. ఇప్పటికే వారికి వస్తున్న ఆదాయము చాలక, తిండికి సరిపోవు సామగ్రి వస్తువులు, యితర ధాన్యాదులు, బట్టలు వగైరాలు కొనుక్కోటానికి చాలకుండా, అప్పులుచేస్తూ జీవిస్తున్నారు. అటువంటివారిమీద యింకను అధికముగా శిస్తు విధిస్తే, యిది ఎంతటి న్యాయమో ఆలోచించగోర్తాను. ఈవిధంగా పను(వేయడము మేము అంగీకరించలేక పోతున్నాము. గత కాంగ్రెసు ప్రభుత్వము పదిరూపాయలలోపు శిస్తు చెల్లించేవారు ప్రభుత్వానికి శిస్తు చెల్లించనక్కరలేదని ప్రకటించారు. ఆ నిర్ణయాన్నిబట్టి అయినా యిందులో కొంతమందిని మినహాయింపు చేయాలి అనే దృష్టి లేకుండా, ఏదో మాకు అధికారము వున్నది, మాకు మెజారిటీ వున్నది అనే వుద్దేశ్యముతో యీవిధముగా బిల్లుతెచ్చి ప్యాసుచెయించడము ఏమాత్రము

మంచిదికాదు. దీనివల్ల సామాన్య రైతు కుటుంబాలు మరింత ఆర్థికంగా దెబ్బతింటారు. ప్రభుత్వము యీ బిల్లుద్వారా అంచనా వేసుకున్న 40, 45 లక్షలున్ను, యాభై రూపాయలలోపు వారిని మినహాయించి, తక్కిన రైతులమీద వేసి వసూలుచేస్తే, ఆ డబ్బు అంతయు చేకూరగలదు, ఈ బిల్లు యీ ఒక సంవత్సరమునకని మంత్రిగారు చెబుతున్నారు. ఈ ఒక్క సంవత్సరమునకైనా, సామాన్య రైతు కుటుంబాలను బాధపెట్టేకన్న, ప్రభుత్వము ఎన్నో యితర రూపములలో యీ సొమ్మును రాబట్టవచ్చును. ప్రభుత్వ డిపార్టుమెంటులలో చాలాచోట్ల డబ్బు దుర్వినియోగము అవుతున్నట్లుగా మనము వింటున్నాము. అటువంటి దుర్వినియోగాలు జరుగకుండా కట్టుదిట్టముచేస్తే, యీ సొమ్మును భర్తీ చేసుకొనవచ్చునుగదా! ప్రభుత్వము బాగా పరిశీలించి చూస్తే యీమాత్రపు సొమ్మును రాబట్టటానికి మార్గములు లేకుండా వున్నవా? సామాన్య రైతులమీదనేనా ప్రభుత్వము చెయ్యి పెట్టవలసింది? అని అడుగుతున్నాను. కాబట్టి ప్రభుత్వమువారు యింతటితో యీ బిల్లును ఉపసంహరించుకొన్నాసరే, లేకపోతే యాభై రూపాయలలోపు శిస్తు కట్టేవారినైనా మినహాయించి, తక్కినవారిమీద వసూలు చేసేటట్లు యీ బిల్లును సవరించి ప్యాసుచేయించినాసరే ప్రభుత్వము దీనిని గురించి తీవ్రంగా ఆలోచించాలని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

(At this stage Mr. Deputy Speaker occupied the Chair.)

SRI RAJA V. V. KRISHNAM RAJU BAHADUR :— అధ్యక్షా! ఇప్పుడు మన రెవిన్యూ మంత్రిగారు ప్రతిపాదించిన Land Revenue Surcharge Bill విషయములో యింతకుముందు సోదర సభ్యులు చాలామంది మాట్లాడారు. కాని, సాధారణ పరిస్థితులలో యీ బిల్లును తీసుకొని రావడము మాత్రము రైతు లోకానికి చాలా కష్టమవుతుందనిన్ని, వాళ్ళకు ఆర్థిక దుస్థితి ఏర్పడుతుందనిన్ని, దానివల్ల చాలా బాధపడుతారనిన్ని కొంతమంది సభ్యులు మాట్లాడుతూ వారి వారి అభిప్రాయాలను చెప్పారు. కాని నా వుద్దేశ్యము అదికాదు. వర్తమానములో మనకు ఆంధ్ర రాష్ట్రం వచ్చిన తరువాత, మన రాష్ట్ర పరిస్థితుల దృష్ట్యా, దాన్ని ముందుకు తీసుకొనిపోవాలి. రైతులకు వున్న అష్ట కష్టములను తొలగించి, దేశాన్ని సస్యశ్యామలముగా ఏ విధముగా చేసుకోగలము, ప్రజల ఆర్థిక స్తోమత ఏ విధంగా పెంపొందింపజేసుకోగలము అనేవి మనకు మనమే విచారించుకోవాల్సి వుంటుంది. ఇంతేకాకుండా రాబోవు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో రాష్ట్రములో వున్న రైతు లోకానికి ఎంతమటుకు ఆర్థిక స్తోమత చేకూర్చుకొని దేశాన్ని సస్యశ్యామలముగా చేసుకోగలము, ఈ పంచవర్ష ప్రణాళికను ముందుకు తీసుకొని పోవడానికి ప్రభుత్వమువారు తలపెట్టినవి, అవి ప్రాజెక్టులనండి, కట్టడములనండి, యింకను అనేక రకములుగా తుకు

[3rd February 1956

SRI V. V. KRISHNAM RAJU BAHADUR]

కావలసిన యితర సౌకర్యాలు అనండి యివన్నీ దృష్టిలో పెట్టుకుని, ప్రప్రథమముగా రాష్ట్రముయొక్క కర్తవ్యాన్ని ఆలోచించి, ప్రభుత్వమునకు డబ్బు అవసరమనే ఆలోచనతో యీ బిల్లును యీనాడు ప్రవేశ పెటుతున్నారు. ప్రభుత్వము ఏ బిల్లు తెచ్చినా, రైతుయొక్క బాగుకొరకేనని మన మందరము గ్రహించాలి. ప్రభుత్వం రాష్ట్రములో ఏ ప్రాజెక్టు తలపెట్టినా, ఏ పన్నును గురించిన బిల్లు తెచ్చినా అది రైతులకు సంబంధించినదేగాని, కాదని చెప్పటానికి వీలులేదు. ఏ ప్రాజెక్టు కట్టినా అది రైతుకొరకే కాబట్టి రైతే ప్రభుత్వానికి సహాయపడాలి. రాష్ట్రంలో రైతు ఉత్పత్తి చేయాలి. ఉత్పత్తిలోనుంచి వచ్చే ప్రతి వస్తువుమీదకూడ ప్రభుత్వం పన్ను విధిస్తున్నది. రైతులు చేసే ఉత్పత్తిమీదనే ప్రజల జీవితము ఆధారపడివున్నది. ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వం ద్వారా రైతుకు లభించే ఉపకారమువల్ల ఎక్కువగా ఉత్పత్తి చేయగలగడము సంభవిస్తున్నప్పుడు, రైతు ఉత్పత్తి చేయటానికి సహాయపడడానికి ప్రభుత్వముకు డబ్బు వుండాలిగదా ? అందువల్ల ప్రభుత్వం చేసే వుపకారమునకు గాను ప్రభుత్వం పన్ను వేయడం తప్పుకాదు. దీనికి రైతు బాధపడతాడు అని చెప్పడముగాని, బాధపడుతున్నాను అని రైతు అనుకోవడముగాని ఉండకూడదు. ప్రభుత్వం ఏ పన్ను విధించినప్పటికినీ, దానికి ప్రత్యామ్నాయముగా రైతు ఉపకారము పొందుతున్నాడు కాబట్టి, రైతు తనపైన విధించిన పన్ను కట్టడము బాధ అని అనుకోవటానికి అవకాశము లేదు. అందువల్ల సభ్యులు రైతు బాధపడతాడు అని చెప్పే దానిలో విలువలేదని నా అభిప్రాయము. రైతు ఉత్పత్తి చేయటానికి ప్రభుత్వం ప్రాజెక్టులు కట్టించి, వాటిద్వారా నీరు సప్లయి చేయటానికి చూస్తున్నది. ఆ ఉపకారము వల్ల రైతు ఎక్కువగా ఉత్పత్తి చేయగలుగుతాడు. దీనికి ప్రభుత్వం పన్ను విధిస్తే, అది కట్టటానికి బాధ ఎందుకో అర్థము కావడము లేదు. ఒక వేళ ప్రస్తుత పరిస్థితులను బట్టి యీ పన్ను కట్టటానికి రైతు బాధపడినప్పటికినీ, ఉత్తరోత్రా, రైతుకు యిది బాధ అనిపించదు. కాబట్టి యిలాంటి పన్నులు కట్టడములో రైతు జంకడు అని నా నమ్మకము. యాభై రూపాయల లోపు శిస్తు కట్టేవారిని యీ పన్నునుండి మినహాయించండి అని ప్రతిపక్షములో వున్న కొంతమంది సభ్యులు చెబుతున్నారు. ఆ విధంగా మినహాయిస్తే తక్కినవారి నుండి ప్రభుత్వానికి యీ నలభై అయిదు లక్షలలో పది లక్షలు అయినా చేకూరే అవకాశము లేదు. ఇంతకుముందు మాట్లాడిన సభ్యులు నాబోటి పెద్ద రైతులమీద యీ పన్ను వేయరాదా, పేద వాళ్ళుగా వున్న యీ సామాన్య రైతులమీద వేయడం ఎందుకు, వారిని మినహాయించండి అని అంటున్నారు. మాబోటి పెద్ద రైతులమీద యీ విధముగా మాట్లాడిన సభ్యులకు ఏ విధమైన అభిప్రాయము వున్నప్పటికినీ వారి దురభిప్రాయాన్ని మాత్రము మాబోటి పెద్ద రైతులమీద వెలిబుచ్చి, యీ పన్ను మాబోటి పెద్ద రైతులమీద వేసేటట్లుగా సూచిస్తున్నారు. కాని, ఒక

3rd February 1956]

[SRI V. V. KRISHNAM RAJU BAHADUR

విషయము మాత్రము గ్రహించాలంటాను. రాష్ట్రములో మాబోటి పెద్ద రైతులు ఎంతమంది వుంటారో లెక్క వేయండి. ఉదాహరణకు మా తాలూకా సంగతే చెబుతాను. మా తాలూకాలో మాత్రము Single Pattadars 41 మంది, Joint Pattadars 39 మంది ఉన్నారు. వీరు పెద్ద రైతుల క్రిందకు వస్తారు. వీరిమీద యీ పన్ను ప్రభుత్వముయొక్క లెక్కల ప్రకారము విధిస్తే ఎంత సొమ్ము వస్తుందో ఆలోచించండి. ఈ విధముగా రాష్ట్రము అంతటా చూస్తే ఎక్కువమంది లేరు. ఎక్కువ డబ్బు చేకూరదు. ఈ విషయము ప్రతిపక్ష సభ్యులు గ్రహిస్తారని ఆశిస్తున్నాను. కాబట్టి ప్రతిపక్ష సభ్యుల సూచన సమంజసముకాదని అంటున్నాను. వర్తమాన పరిస్థితుల దృష్ట్యా మన బడ్జటుయొక్క పరిస్థితినిబట్టి, కేంద్ర ప్రభుత్వమువారు యిచ్చే డబ్బును బట్టి, మన రాష్ట్రము సశ్యశ్యామలము కావాలంటే ప్రభుత్వానికి యీ డబ్బు చాలదు. అందువల్లనే ప్రభుత్వము యీ బిల్లు ద్వారా కొంత డబ్బు రైతులనుంచి సేకరించే వుద్దేశ్యముతో దీన్ని తెచ్చారు.

మరొక విషయము పది రూపాయల లోపు శిస్తు వారిని మినహాయించాలని కొందరు, యాభై రూపాయలవారిని మినహాయించాలని కొందరు మాట్లాడారు. ఒక్క విషయము ఆలోచించండి. పది రూపాయలు కట్టేవాడు పది అణాలు మాత్రమే కట్టుతున్నాడు. ఈ రోజులలో ఒక చిన్న గడ్డి మోపు పది అణాలు ఖరీదు చేస్తున్నది. ఈ పది అణాలు ఒక పూటలో యీ సామాన్య రైతు సంపాదించగలడు. అటువంటిది పెద్ద రైతులు ఎంత డబ్బు కట్టవలెనో ఆలోచించండి. పది అణాలు కట్టడము సామాన్య రైతుకు ఎంత తేలికో, దరిదాపు ఎప్పుడూ కట్టే శిస్తుకు సగము వేసి కట్టాలంటే పెద్ద రైతుకు అంత కష్టము. సామాన్య రైతుకు వున్న కష్టాలకంటే పెద్ద రైతులకు ఎక్కువ కష్టాలు వున్నవి. పెద్ద రైతులకే ఖర్చులు అనేక రకాలుగా ఎక్కువగా వుంటూ వుంటవి. ప్రతిపక్షములోనుండి సభ్యులు ఎంతో ఉత్సాహపూరితముగా మాట్లాడినందువల్ల ప్రయోజనము లేదు. ఎంతసేపు చెప్పినా, సామాన్య రైతులమీద పన్ను వద్దు, పెద్ద రైతులమీదనే వేయండి, వేయండి అని వక్కాణించి చెప్పడము అంత మంచిదికాదు. రైతు అనేవాడు ప్రభుత్వము చేసే నీటి పారుదల వగైరా సౌకర్యాలు అనుభవిస్తున్నప్పుడు పెద్దవాడు అయినా, చిన్నవాడు అయినా, పన్ను ఎంత విధించినను కట్టటానికి నిరాకరించడు, అది కష్టమని భావించడు అని నమ్మండి. ఈ విషయము మాత్రము నేను ధైర్యముగా చెప్పగలను. కాబట్టి మన రాష్ట్రముయొక్క ఆర్థిక దుస్థితిని తొలగించి, డబ్బు చేకూర్చుకొని, ప్రజలను, రాష్ట్రమును ముందుకు తీసుకొనిపోవాలి గనుక, రైతులేకాదు, తదితరులేకాదు, ప్రతివారుకూడ ప్రభుత్వము విధించే పన్ను కట్టటానికి సిద్ధపడి,

SRI V. V. KRISHNAM RAJU BAHADUR]

ప్రభుత్వానికి చేయూతనిచ్చి ప్రభుత్వమును సక్రమపంథాలో నడిపింపజేయ టానికి దోహదమివ్వాలని కోరుతున్నాను. కాబట్టి యీలాంటి వుపన్యాసాలు చేసేబదులు, మన రాష్ట్రముయొక్క పరిస్థితి ముందుముందు ఏ రూపములో మారబోతుందో గ్రహించి, కేవలము కేంద్ర ప్రభుత్వమువారి నుంచే ధనము చేకూర్చాలనే ఉద్దేశ్యము త్రోసిపుచ్చుతుని, మనము మన రాష్ట్రము మీదనే ఆధారపడి వుండవలెననే ఆలోచన మరచిపోయి, మన ప్రభుత్వం సక్రమంగా నడిపింపబడుతున్నదా, లేదా, దానియొక్క ఆర్థిక పరిస్థితి ఏ విధంగా వున్నది అనేది విచారించకుండా, పెద్ద రైతుల మీదనే పన్ను వేయండి, పేదవాళ్లను మినహాయించండి అని చెప్పటము ఎంత సబబో ప్రతిపక్ష సభ్యులే గ్రహించాలని చెబుతున్నాను. మనమంద రము ప్రజలచేత ఎన్నుకోబడి యిక్కడ సభకు వాళ్ళ ప్రతినిధులుగా వచ్చాము. ప్రజలయొక్క ఉద్దేశ్యాలు, వాళ్ళ అవసరాలు మనము దృష్టిలో పెట్టుకొని, యిక్కడ మాట్లాడాలి గాని, ఎంతసేపటికిని పేదవాళ్ళు, పేద వాళ్ళు అని ఉపన్యాసాలు చేయడము ఎంతమాత్రము సబబుగా లేదని అంటున్నాను. ఇక్కడ సభకు వచ్చాము గనుక, ఏదో group parties పెట్టుకునో, పార్టీ ప్రోగ్రాములు పెట్టుకునో, సభ్యత్వము వున్న అయిదు సంవత్సరములలో ఏదో విధంగా oppose చేస్తూ మాట్లాడడము భావ్యము కాదని నా సోదర సభ్యులకు హెచ్చరిక చేస్తూ, యీ Land Revenue Surcharge Bill ను అందరు ఏకగ్రీవముగా బలపరచాలని వినయపూర్వకముగా కోరుతూ, దీన్ని నేనుకూడ నా హృదయపూర్వకముగా సమర్థిస్తున్నాను.

SRI S. RANGANATHA MUDALIAR:—Mr. Deputy Speaker Sir, I welcome this legislation wholeheartedly. Having regard for the financial condition of this State, I expected that this Bill was going to be passed automatically. But great was my surprise to see such a lengthy discussion on this Bill for over a day and which has not ended even to-day; and what is more surprising is, that one or two members belonging to the Government party expressed in their speeches resentment and indignation and also a spirit of rebellion. It is rather surprising, but many surprising things happen in this Assembly. But I should say that every subject of the Andhra State worth his salt must support this Bill and support every measure of the Government calculated to improve its finances. Often, the slogan is raised that the

3rd February 1956]

SRI S. RANGANATHA MUDALIAR

State by such measures is deliberately breaking the back of the ryot. But in India who is not a ryot? Every measure, every legislation imposing taxation ultimately falls on the ryot, because more than 75 per cent of the population are ryots. So, whatever be the legislation, let it be sales-tax, let it be tobacco-tax, let it be any other tax, it must ultimately fall on the ryot. So, there is no use saying that the ryot should not be burdened and that there are other persons who can be taxed. Who are the other persons? My friend yesterday suggested why not the Government servants be called upon to agree to a reduction of 10 per cent of their pay. By all means they will do it. It is left to the State and if the State considers it necessary and if the State calls upon the public servants to make certain sacrifice, they will certainly do it. They have no option. And there are others, we the members of this House, we should also come forward making some sacrifice on behalf of the State. All of us are given double first-class or 1½ first class in fares. Why not we also come forward with suggestion that we are ready to sacrifice to the extent that we are willing to travel in the third class. That will be a good gesture on our part. Let us see how much such a sacrifice would work out and let it be one rupee. To that extent we will be serviceable to the State. It may be said that third class travel would be very inconvenient, but Mahatma Gandhi was travelling in third class. Similarly, we can consent to travel in third class. We can tell the Government that during the sittings of the Legislative Assembly that the Railway Company may be asked to run special bogies for the use of the legislators on different lines. Only legislators will be accommodated in those third class trains and there will be no difficulty or inconvenience. Why not we make some such sacrifice? Let not the Assembly charge us with room-rent. There are beautiful rooms built for us. Let us sacrifice Rs. 2½ from our daily allowance. Let us see how it works and if this is going to help the State, we shall certainly be glad that we too have made contribution

SRI S. RANGANATHA MUDALIAR]

towards the stabilisation of the finances of the State. So everyone is prepared and we are also sons of the land. Public servants also are ultimately sons of the ryots. So there is no use, in season and out of season, raising the slogan that the ryot's back is broken and the country is ruined. I appeal to my friends to open their eyes to the financial condition of this State. The Government was faced with a deficit of 4 crores during the last budget and the Government is not able to balance it and this time we are faced with another deficit of 4 crores. And on the huge sums of money that are being borrowed from the Central Government interest is accumulating at tremendous rate. What with such a situation, with huge deficit staring us in the face, what with the ambitious plans under the Second Five-Year Plan waiting to be implemented where are we to go for money if we should be grumbling like this at every stage? Every morning we hurl an artillery of questions against the Cabinet, why this has not been done, why that has not been done, whether a particular thing has been done, if not what is the cause of the delay and so on. During all the time when we are putting the question, we seem to forget the financial position of the State. Therefore I appeal to the Hon. Members not to make much fuss but to openly see what the exact position is. We must take inspiration from the heroic Briton, who submitted himself to every inconvenience, and ungrudgingly and voluntarily put himself to every sacrifice during the Second World War. Why not we take example from him? Why should we not get inspiration from him? Let us put ourselves to all sorts of conceivable sacrifices for the sake of the State.

Now coming to the Bill proper, my objection is to clause 4 Sir. The entire clause, in my humble opinion has to be deleted. It throws unnecessary and cruel burden upon the ryot. The ryot in 90 per cent of the cases is ignorant. The ryot does not know the name of his land, the extent of his land, how much land is comprised in a single patta and how much land is

3rd February 1956]

SRI S. RANGANATHA MUDALIAR

comprised in a joint patta. It will be a hardship to expect the ryot to make a declaration and that too a correct declaration. My submission is that the village account No. 10 (kulavari) contains full information. When there is that information, it only remains for the Tahsildar or the Revenue Inspector to issue a demand. Therefore my submission is, that this clause will unduly create unnecessary hardship to the ryot and it ought to be deleted. And what is more surprising is, a penal clause is added that any false statement if made intentionally was going to be visited with the dire punishment of fine not exceeding Rs. 1,000. That is simply horrid. It will be not only just but expedient that this clause and the consequential clause 7 ought to be deleted. I request the Government to pay its due consideration to this suggestion.

Another submission I wish to make is with regard to the schedule. With regard to people paying land revenue exceeding Re. 1 and not exceeding Rs. 10 some consideration should be given to people paying a revenue of Rs. 1-2-0, Rs. 1-3-0, Rs. 1-4-0, Rs. 1-6-0, Rs. 1-7-0 and like that. All these fractions up to Rs. 1-8-0 may be declared negligible and even if a ryot should pay Rs. 1-1-0 or Rs. 1-4-0 or Rs. 1-7-0 may be treated under clause 1 and under that clause one anna only may be collected from such people. I think this is a reasonable suggestion and it will be just also. Therefore I request the Hon. Minister that in all cases where the land revenue paid is more than one rupee and less than Rs. 1-8-0, the fraction exceeding one rupee may be ignored and only Re. 1 be levied from the ryots. With these observations I close my speech.

SRI S. JAGANNADHAM:— ఉపాధ్యక్షా! రెవిన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును బలపరచడమో లేక వ్యతిరేకించడమో అర్థం కావడంలేదు. అసలు ఎలక్షన్ల తరువాత 5, 6 సమావేశాలలోను ప్రతి సారీ ఏదోవిధముగా బిల్లు ప్రవేశపెడుతూ రైతుల నెత్తిపై ఏదో విధముగా భారము మోపడం జరుగుతూ వున్నది. ఇప్పుడు ఈ సెలక్టు కమిటీ బిల్లును రెవిన్యూ మంత్రిగారు ప్రవేశపెడుతూ ఒక సంవత్సరం మాత్రం అమలులో

వుంచుతాము, తరువాత తీసివేస్తాము అన్నారు. ఇప్పుడు దీనికి గ్యారంటీ ఏమిటి? సంవత్సరం తరువాత మరొక సంవత్సరం వరకు పొడిగించుదాము అని చెప్పవచ్చును. దానిని వ్యతిరేకించడానికి అవకాశం లేకపోవచ్చును. తరువాత రెవిన్యూ మంత్రిగారు బిల్లు ప్రవేశపెడుతూ ఇది లోటు బడ్జెటు భర్తీ చేసుకునేందుకు పంచవర్ష ప్రణాళికను సక్రమముగా అమలు పరచుకునేందుకు డబ్బు అవసరం కాబట్టి ఈ పన్నులు వేసి డబ్బు వసూలు చెయ్యవలెనని మంత్రిగారు సెలవిచ్చారు. నేను పన్నులు వెయ్యవలెననే విధానాన్ని బలపరుస్తున్నాను కాని పన్నులు ఎవరిమీద వెయ్యవలెను, ఏవిధముగా వెయ్యవలెను అనేదిముఖ్యంగా ఆలోచించవలసి వున్నది. ఇప్పుడు ప్రవేశ పెట్టిన బిల్లులు అన్నికూడా రైతులమీదనే పన్నులు వేస్తున్నాము గాని రాష్ట్రములో ప్రతివారి మిద ఈ పన్నులు పడలేదు. ఇప్పుడు మన పంచవర్ష ప్రణాళికను సక్రమముగా అమలు పరచవలెను, దేశాన్ని అభివృద్ధిపరచి ఔన్నత్యానికి తీసుకుపోవలెను అంటే నిజముగా డబ్బు కావలెను. అయితే యీ పన్నులను రైతులమీద రుద్దకుండా అనేకమంది భాగ్యవంతులమీద పట్టణాలలో ఎన్నో వేల రూపాయలు ఆర్జిస్తున్నవారు వున్నారు. ఇళ్లమీద ఎక్కువ అద్దెలు వసూలు చేస్తున్నవారూ ఉన్నారు. వారికి ఈ పన్నులు ఏవిధంగానూ తగలడంలేదు. ప్రకాశం మంత్రివర్గం దిన దిన గండముగా వున్నాకూడా రైతులమీద పన్నులు వెయ్యలేదు. గోపాలరెడ్డి గారి ప్రభుత్వం రైతులమీద పన్నులు వేస్తున్నారని రైతులు చెబుతున్నారు. పన్నులు వెయ్యకూడదని నేను అనలేదు. సాధారణ రైతులకు రు. 25/—, 50/—లు శిస్తు చెల్లించే రైతులకు వారికి కావలసిన సౌకర్యములను సకాలములో వారికి కలుగజేస్తే రూపాయకి 0-1-0 గాని, 0-2-0 గాని రూపాయికి రూపాయిగాని ఇవ్వడానికి సిద్ధముగా వున్నారు. కాని వారికి సకాలములో సహాయం జరగడం లేదు. ఉదాహరణకు రైతులకు agricultural loans, నూతుల అప్పులు యిస్తున్నారుగాని అవి సకాలములో అందడం లేదు. తక్కిన తాలూకాల గురించి నేను చెప్పలేనుగాని నరసన్నపేట తాలూకాలో సాధారణ రైతులు అంటే రు. 25 ల పట్టాదార్లు దరఖాస్తులు పెట్టినపుడు తాసీల్దారుగారు రు 100 లు వరకు వసూలు చేస్తున్నారు. 100 రూపాయలు ఎవరైతే యిచ్చివున్నారో వారికే యీ loans మంజూరు చేయడం జరిగింది. తక్కిన వారికి మంజూరు చేయడము జరగలేదు. ఆ మంజూరు చేయడంలో కూడా ఒకరికి 100 ఎకరాలు, 50 ఎకరాలున్న పట్టాదారులకే మంజూరు చేయడం జరిగింది. 100 రూపాయలు తహశీలుదారుకు యిచ్చినట్టయితే వారికి ఖాతరు లేకుండా పోతుంది. 400 రూపాయలు తీసుకుపోయి ఆ గ్రామములో వున్నటువంటి ఆయా రైతులకు నూటికి బస్తాన్నర ధాన్యం వడ్డీకి ఇస్తున్నారు. దానివల్ల వారు మరొక 50 per cent లాభాన్ని పొందుతున్నారు అట్టి పరిస్థితులలో సాధారణ రైతుకు అది అందకుండా పోతున్నది.

నూతులు త్రవ్వించడానికి కూడా యిచ్చే loans చాలవరకు తరువాత subsidy క్రింద convert చేసివున్నారు. సాధారణ రైతులు నూతులు త్రవ్వించి loans పెట్టినపుడు తహశీలుదారుకు మామూలు అందలేదని ఆ list లో ఎక్కించకుండా నూతులు త్రవ్వలేదని report చేసి కల్లంలో వున్నటువంటి వరికుప్పలు జప్తుచేసి నానా అల్లరి చేయడం జరుగుతున్నది. ఇప్పటికి చాలా reports వచ్చి ఉన్నాయి. Collector కు పంపించి ఉన్నాము. దానిపై చర్య జరగలేదు. అందుచేత యిట్లాంటి అక్రమాలు జరుగుతున్నవారికి సకాలంలో సరైనటువంటి సౌకర్యం కలుగజేసినట్లయితే వారు ఎంతపన్ను అయినా చెల్లించగలరు. ఇప్పుడు యీ dry crops కు నీరు ఎంతయినా కావలసివున్నది. Concerned supervisor కు మామూలు యిస్తేనేగాని నీటి సరపరా చేయకుండా వున్నారు. కనీసం యీ సాధారణ రైతు, 25 రూపాయల నుంచి 50 రూపాయలు శిస్తు చెల్లించే రైతు సంవత్సరానికి యీ విధంగా లంచాల మూలంగా 50 రూపాయల నుంచి 100 రూపాయల వరకు పెట్టినప్పుడు ప్రభుత్వానికి 25 రూపాయలు శిస్తు చెల్లించడానికి ఏ విధంగా వెనుదీయడు. ఆ ఖర్చులు తగ్గినట్లయితే చెల్లించగలడు. అందుచేత పన్నుల విధానం కూడదని మాత్రం చెప్పటలేదు. కాని ఆ సౌకర్యాలు సకాలంలో అందజేయాలని చెబుతూ ఆ విధంగా అందజేసిన తరువాత అటువంటి పన్ను విధించినట్లయితే బాధాకరంగా ఉండదని మనవిచేస్తూ నాకు యీ అవకాశం ఇచ్చినందుకు Deputy Speaker గారిని అభినందిస్తున్నాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :—అధ్యక్షా! మన రాష్ట్రంలో పన్నులు వేసుకోడానికి తెచ్చినటువంటి bills లో యిది చాలా ప్రధానమైనటువంటి bill. ఇప్పటికప్పుడే సుమారు 2 కోట్ల రూపాయలు మనం క్రొత్తగా elections అయిన తరువాత యీ శాసనసభ ప్రారంభమయినప్పటినుంచి 2 కోట్ల రూపాయలవరకు పన్నులు వేసుకుంటూ వచ్చాం. ఈ పన్నులు తెచ్చినప్పటికీ లోటు budget గానేవున్నది. ఖర్చులు ఎక్కువ అయిపోతున్నాయి. మనం మనదేశాన్ని ముందుకు తీసుకుపోవాలంటే planning సక్రమంగా అమలు జరపాలంటే డబ్బు కావాలి. డబ్బు కావాలంటే పన్నులు తప్ప వేరే గత్యంతరంలేదు. పన్నులు వేయడానికి అగపడే జనం ఎవరయ్యాఅంటే-1 ఎకరం, రెండెకరాలు సెంటో కుంటో వుండే పాటక జనంతప్ప పెద్దవాళ్ళజోలికి పోవడానికే మాకు భయం, అందువల్ల పన్నుల విధానం యిలావుండకతప్పదు అనేటటువంటి పద్ధతిలో మనం పన్నులు వేయడం జరిగింది. అంతేగాని అసలు యీనాడు మన ఖర్చు తగ్గించుకోడానికి వీలున్నదా ? దుబారా ఖర్చులో కొంతయినా తగ్గించగలమా? తగ్గించి, మిగిలిన budget లోటును పూర్తిచేయడానికి ఏమయినా ప్రయత్నం జరుగుతున్నదాఅంటే అదిమాత్రం ఎక్కడా అగపడడంలేదు.

SRI PILLALAMARRI VENKATESWARLU]
ఉద్యోగుల నియామకం దగ్గరనుంచి మిగిలిన ఏవిషయం తీసుకున్నప్పటికీ కూడా ఖర్చులు తగ్గించకుండా అవసరమైనవాటికి ఖర్చులు పెట్టకుండా అనవసరమైనవాటికి ఎక్కువ ఖర్చులుపెట్టడం చూస్తున్నాం. ఆ side ప్రభుత్వ కృషి ఏమాత్రం మనకు యిక్కడ కనపడడంలేదు. అంతేకాదు, ఈరోజున పన్నులు వేసుకునేముందు యీ పన్నునుగురించి ఆలోచించుకునేముందు అసలు మనం ఎందుకువేయాలో ఆలోచించాలి. ప్రభుత్వం రెండవ పంచ వర్ష ప్రణాళిక తీసుకువచ్చింది. వారు యిచ్చిన లెక్కలప్రకారం యీ 5 సంవత్సరాలలోనూ 450 కోట్ల రూపాయలు పన్నులుగా తీసుకోవాలి. అందు కని మనం యిక్కడ 200 కోట్ల రూపాయలు పన్నులు రైతులనుంచి వసూలు చేయాలనేటటువంటి విధంగా బయలుదేరుతుంది. కేంద్ర ప్రభుత్వం 450 కోట్ల రూపాయలు భారతదేశం మొత్తంమీద పన్నుల రూపంలో వసూలు చేయడానికి ప్రయత్నంచేస్తూ మనకు భాగంగా 20 కోట్ల రూపాయలు వసూలు చేయమని మనలను కోరింది. అయితే అసలు All India Government యొక్క పన్నుల విధానం సక్రమంగా వున్నదా అనేది ఆలోచించుకోవాలని విజ్ఞప్తిచేస్తున్నాను. ఎందువల్లనంటే, ఇక్కడున్నటువంటి Ruling Party, Central Government లో వున్నటువంటి Ruling Party రెండూ ఒకటే. ఇక్కడ తమ అభిప్రాయం ఖచ్చితంగా తెలియజేసినట్లయితే ఒకరకంగా Centre మీద ఒత్తిడి తీసుకురావడానికి వీలుంటుంది, అది ఏమయినా జరిగిందా అనేది యీరోజున నా ప్రశ్న. కేంద్రంయొక్క విధానం మామూలు పేద ప్రజానీకంమీద ఎక్కువ పన్నులు వేయడమేగాని ధనవంతులమీద కోటీశ్వరులమీద వేయడం కాదు. అంతేకాదు. Tata లకు, Birla లకు, అటువంటి వారందరికి అనేకకోట్ల రూపాయలు వడ్డీలేకుండా అప్పుయిచ్చింది. Indian Steel Company కి 18 కోట్ల రూపాయలు అప్పుయిచ్చింది. వడ్డీలేకుండా వాళ్ళ యిష్టంవచ్చినప్పుడు తీర్చుకోవచ్చు.

THE HON. DR. B. GOPALA REDDI:— పరిశ్రమలను ప్రోత్సహించడానికి చేసిన సహాయం.

SRI PILLALAMARRI VENKATESWARLU:— వాళ్లు లేకుండా పోవాలనికాదు. వాళ్లుండాలి. వాళ్లు లేకుండా పోయినట్లయితే ప్రభుత్వమే ఆ పరిశ్రమలను నడుపుతుంది. కార్మికులకు ప్రజలకు ఎక్కువ సహాయం కలుగుతుంది. అందువల్ల యిన్నికోట్ల రూపాయలు వాళ్ళకు ఒకప్రక్కన అప్పుగా యిస్తున్నారు. దానికి చెప్పేటటువంటి కారణం ఏమిటి ? వాళ్లకు ఇవ్వకపోతే మనకు పరిశ్రమలు అభివృద్ధి కావు. Incentive వుండాలి అంటున్నారు. నేను యీ విషయం ఎందుకు చెబు

3rd February 1956]

[SRI PILLALAMARRI VENKATESWARLU

తున్నానంటే చంద్రమౌళిగారిని కూడా ఆలోచించమని అడుగుతున్నాను పెద్ద పెద్ద కోటీశ్వరులకు పారిశ్రామికులకు Mill యజమానులకు incentive కలగడానికి కోటానుకోట్ల రూపాయలు అప్పయిస్తున్నారు రైతు ఎక్కువ పంటలు పండించడానికి incentive అక్కరలేదా ? ఎక్కువ incentive రావాలంటే ఎక్కువ పన్నులు వేయడమేనా గోపాలరెడ్డిగారి కార్యక్రమం ? ఇంకేమన్నా వున్నదా ? Union excise duties తీసుకున్నా సరే, అవి ప్రజలు కట్టేవి, పెంచారు. వాళ్ల Corporation tax గొప్పవాళ్లు చెల్లించే Income-tax కు వచ్చేటటువంటి ఆదాయం తగ్గింది. వాళ్ళనుంచి వచ్చేటటువంటి ఆదాయం, సంవత్సరానికి 22 కోట్ల రూపాయలు తగ్గింది. మనమీద వేసేటటువంటి taxes 84 లక్షల దగ్గరనుంచి 124 లక్షలవరకు పెరిగింది. 60 కోట్ల రూపాయలు మామూలు excise duties క్రింద పెంచారు. 22 కోట్ల రూపాయలు corporation tax తగ్గించారు. ఎందువల్ల మీదృష్టికి తీసుకువస్తున్నానంటే పెద్ద భక్తుల్లాగ కేంద్ర ప్రభుత్వంను అనుసరించడం జరుగుతున్నది. వాళ్ళేవీ తప్పులు చేయకుండా వుంటారని మనం ధైర్యంగా కూర్చోడం జరుగుతున్నది. వారు అవలంభించే పన్నుల విధానం ముఖ్యంగా పేద ప్రజానీకానికి వెనుకపడిన రాష్ట్రాలకు నష్టం కలిగే విధంగా కేంద్ర ప్రభుత్వం పన్నుల విధానం వున్నదని స్పష్టంగా కనబడుతున్నది.

THE HON. DR. B. GOPALA REDDI:—పార్లమెంటు ఎన్నికల ప్రచారం ఇప్పుడే ప్రారంభించారా?

SRI PILLALAMARRI VENKATESWARLU:—రాష్ట్ర elections కు కూడా పనికివస్తుంది. తరువాత యింకొక విషయం. Zamindars కు యెంత నష్టపరిహారం యిస్తున్నాం? సుమారు ప్రతి సంవత్సరం 20 లక్షల రూపాయలు నష్ట పరిహారం యిస్తున్నాం. భారత దేశం మొత్తం మీద 450 కోట్లు నష్టపరిహారం క్రింద యిస్తున్నాం. నేను అడుగుతున్నాను 5 సంవత్సరాలైనంతవరకు పరిశ్రమలనుఅభివృద్ధిచేసుకొనేంతవరకు ఆ 450 కోట్ల నష్టపరిహారం ఆపేస్తే జమీందార్లెవరైనా తిండిలేక మాడిపోయి చచ్చిపోతారేమోననేభయం మీకేమైనా వున్నదా? నాకు మాత్రం ఆ భయం ఏమీలేదు. వారెవరూ చావాలని కోరిక లేదు. ఈరోజున పరిశ్రమలు అభివృద్ధి చేసుకొని దేశం ముందుకుపోవాలంటే వెనుకబడిన ప్రాంతంమీద ఎక్కువగా పన్నులు వేసి గోపాలరెడ్డిగారు యింకా 116 కోట్లు, 100 కోట్లు యిస్తాం అని ప్రజల ఒత్తిడి తీసుకరావడమేనా? లేకపోతే ఆంధ్రదేశంలో యీనాడు వున్నటువంటి పన్నుల భారం మోయగలదా అనేటటువంటిది examine చేశారా అంటే చేయలేదు. మనం examine చేసుకోడానికికూడా అవకాశం

SRI PILLALAMARRI VENKATESWARLU]
యీయటంలేదు. యీనాడు నేను అడుగుతున్నాను, ఆంధ్ర దేశములో వున్న పెట్టుబడులు, ఆంధ్ర దేశానికి వచ్చే అదాయము మిగిలిన ప్రాంతాలతో పోల్చి చూడండి. మనము యెక్కువ పన్నులు కట్టుతున్నామో తక్కువ పన్నులు కట్టుతున్నామో లెక్కలు వేయండి. ఎవరిమీద యెంతెంత పన్ను పడుతుందో లెక్కలువేయమనండి. అదేమీ లేకుండా ఏదో కేంద్ర ప్రభుత్వం వేయమన్నది. వేయకపోతే మన రాష్ట్ర పరిపాలన జరుగదంటారు. కేంద్రము మీద ఒత్తిడి తీసుకరావడానికి మారుగా యీ విధంగా రోజుకొక పన్ను తీసు కొచ్చి వేస్తున్నారు. సభ్యులలో మనస్పూర్తిగా, హృదయపూర్వకంగా అంగీకరించినటువంటి సభ్యుడు ఒక్కరుకూడా లేరని నేను ఘంటాపథంగా చెప్పగలను. మనమేమైనా పన్నులు తక్కువగా చెల్లిస్తుంటే, మనకు ఎక్కువ సౌకర్యాలు కలుగజేసినపుడు మామీద వేయండి పన్ను కట్టుకుంటా మని చెప్పవచ్చును. ఈనాడు మనకు వున్న ఆదాయాన్ని మించి పన్నులు చెల్లించుకుంటున్నాము. అలాంటపుడు దీనిని దృష్టిలో పెట్టుకోకుండా మనము ఊరకే పన్నులు చెల్లించుకోవాలి వేరే మార్గము లేదని చెప్పడం మాత్రము మంచిది కాదని గోపాలరెడ్డిగారికి మనవి చేసుకుంటున్నాను. అంతేకాదు. మేము ఏమి చెప్పినా కూడా బ్రిటిష్‌వాండ్ల మీదికి పోతారు. ఇదంతా బూజుపట్టిన సిద్ధాంతాలని చెప్పుతూ వుంటారు. నేను యీ రోజున అడుగుతున్నాను. సంవత్సరానికి రూ. 150 కోట్లు ఇంగ్లాండుకు పోతూవున్నది మన దేశమునుంచి లాభాలపూర్వకంగా. 5 సంవత్సరాలకు 750 కోట్ల రూపా యలు పోతున్నది. మనము ప్రజలమీద మాత్రం పన్నులు వేస్తూ వుంటాము. ఎవరి కోసము? బ్రిటిషువాండ్లు మన దేశమునుంచి 750 కోట్లు దోచుక పోతుంటే మనము 450 కోట్ల రూపాయలు భారత దేశంలో అదనంగా పన్నులు యెందుకు వేసుకోవాలి. దీనిని ఆపమని కోరవలసిన అవసరము లేదా? ఈనాడు ప్రతి సమస్యకూడా ప్రధానమైన సమస్యగా మన ముందుకు వస్తున్నది. ఏదో ఎక్కడకు బ్రిటిష్‌వాండ్లు తీసుకపోతోన్నారులే, ఏమి జరుగు తుందిలే అనే స్థితిలోనికి వచ్చాము. సంవత్సరానికి యీ 150 కోట్లు రూపా యలు మన దేశములో వుండేటట్లయితే మన ప్రజలమీద యింత యెక్కువ పన్నులు వేసుకోవలసిన హీనస్థితి, దుస్థితి గోపాలరెడ్డిగారికి కాని మనకు కాని పట్టేటటువంటిది కాదు. కాని ఎందువల్ల ప్రయత్నము చేయలేదు. ఈ ప్రయత్నము చేయవలసివున్నదా లేదా? వారు అంగీకరించకపోయినా కనీ సము యీ విషయాన్ని ఆలోచించమని మీ కందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈనాడు కాదు. రేపైనా సరే, రేపు కాకపోతే ఎల్లుండైనా సరే, 2 సంవత్సర ములో లేక 3 సంవత్సరములలోగా నైనా సరే యీ సమస్య పరిష్కారమై తీరాలి. మన ప్రజలంతా పన్నుల భారంతో కృశించిపోతున్నారు. అలాం టపుడు పరిశ్రమలు దెబ్బ తినిపోతాయి. ఈ విషయము మరచిపోయేటట్ల యితే మనము యెక్కువగా ముందుకు పోలేము అనేటటువంటి విషయాన్ని

[SRI PILLALAMARRI VENKATESWARLU

మంత్రివర్గ దృష్టికి తీసుకువస్తున్నాను. తర్వాత యీ పన్నుల విధానానికి వచ్చినపుడు కేంద్రప్రభుత్వ మేమిచేస్తుంది? ఈ విషయంలో మాకేమి సంబంధము లేదని చెప్పుతారు. ఏదో ఆ ప్రభుత్వము వేరు, యీ ప్రభుత్వము వేరు. వారికి వీరికి సంబంధంలేనట్టు అంటారు. కాని అసలు ప్రధానంగా మనము పన్నులు వేసేకార్యక్రమం ముందు ముఖ్యంగా land revenue system సక్రమంగా ఒక పద్ధతిలో నడువాలంటె ముందు చేయవలసిన ప్రయత్నమేమిటి? Land Reforms ముందు తీసుకొచ్చి పరిష్కారం చేయవలసిన అవసరముంది. Land Reforms యే విధంగా వుండబోతున్నాయనే idea యేదో ఉండాలి. తరువాత యెవరికి యెంత భూమి వుంటుందో తేల్చుకొన్న తర్వాత మనము యెవరి దగ్గరనుంచి ఏ విధంగా పన్నులు వసూలు చేయాలనే సమస్య వస్తుంది. ఎన్ని సంవత్సరాలనుంచో అధికారంలో కూర్చున్నా సరే, ఇప్పుడు రెండు తడవలుగా మన గోపాల రెడ్డిగారు ఆర్థిక మంత్రిగా పనిచేయడం జరిగింది. ఎన్నో సంవత్సరముల నుంచి అధికారములోవున్న పార్టీ యీ land reforms ను ఆలోచించి ముందుకు తీసుకొచ్చారా? కమిటీలనువేశారు. ఇదివరకే అనేక కమిటీలను వేశారు. ప్రకాశం కమిటీ, సుబ్రమణ్యంకమిటీ, రాఘవేంద్రరావు కమిటీ కమిటీల మీద కమిటీలు అనేక కమిటీలు వచ్చినాయి Reports వచ్చినాయి. అన్నిటికంటె ముఖ్యమైనది Congress వారి Agrarian Reforms Committee Report వచ్చింది. అందరికీకూడాఆమోదకరంగా ఉంది report. అదేమి అమలు జరుపలేదు. Reforms తీసుకొచ్చి ముందు పెడితే సీలింగ్ పెట్టాలని ప్లానింగ్ కమిషన్ నిర్ణయించేసింది. సీలింగ్ పెట్టండని చెప్పింది, All India Congress Working Committee కూడా తీర్మానం చేసినట్టు గుర్తు. All India Congress నాయకులు యీ రోజున ప్రధాన మంత్రిగా వున్న జవహరలాల్ నెహ్రూగారు కూడా సీలింగ్ పెట్టాలి, వెంటనే పరిష్కారం కావాలని కోరుతున్నారు. మన ప్రభుత్వ మెందువల్ల ముందుకు రాదు? ఎంత సీలింగ్ పెట్టుతుందో ఎందుకు ప్రకటించరు? ఊరికే పన్నులు వేసి తీసుకపోతే సరిపోతుందా? ఎంత సీలింగ్ పెట్టుతున్నారో తెలిస్తే మిగిలిన భూమిని పంచడానికి వీలు వుంటుంది. ఇప్పుడు రాజుగారికి చాల కష్టముగా వుంది. ఆయన రెండు వేలు, మూడు వేల రూపాయలు అదనంగా పన్నులు కట్టుకోవలసి వస్తుంది. కాని సీలింగ్ పెట్టితే ఆయనకు పాతిక యకరాలో 30 యకరాలో వుంటుంది. అప్పుడు వారికీ కష్టము వుండదు. కాని యీ సీలింగ్ పెట్టకుండా అటులనే సందిగ్ధావస్థలో వుంటె యెప్పుడైనా కష్టమే. రాజుగారు మేము అంతా కోరేది యీ సందిగ్ధావస్థనుంచి బయట పడవేయండి జనాన్ని అని. మీరు యెంత సీలింగ్ పెట్టబోతున్నారో ఖచ్చితంగా చెప్పండి. మిగిలిన పొలము యెంత వుంటుందో ఆలోచించుకోడానికి వీలు వుంటుంది. కమిటి వేశారు. ఆ కమిటీ రిపోర్టు

[3rd February 1956

SRI PILLALAMARRI VENKATESWARLU]
తయారుచేసినది. ఎలాంటి రిపోర్టో ఏదో తెలియదు. ఇంతవరకూ బయటికి రాలేదు. ఈ విధంగానేమో మనయొక్క విధానము సాగుతూ వున్నది. తర్వాత యింకొక విషయం కూడా ఆలోచించండి. మాటిమాటికి మా నెత్తి పైన పెట్టుతారు. Enquiry Committee Report వచ్చింది. పన్నులు వేసుకోమన్నది దాని ప్రకారం మేము పన్నులు వేస్తున్నామని Taxation Enquiry Committee Reportలో మరొకటి వ్రాశారు. మొట్టమొదటమీరు Agricultural Income tax విషయం ఆలోచించండి అని నేను అడుగుతున్నాను. Agricultural Incometax విషయం యెందుకని ఆలోచించరు మీరు. అనేక రాష్ట్రాలలో వేస్తున్నారు. మీరు చెప్పతున్నారు దానివల్ల వచ్చే ఆదాయము తక్కువని. ఎంతైనా సరే 2 లక్షలో, మూడు లక్షలో 4, 5, 7 లక్షలో యెంత వచ్చినా సరే. తక్కువ ఆదాయము వచ్చే రాష్ట్రాలలో కూడా యీ విధంగానే యీ Agricultural Income-tax తీసుకొచ్చిపెట్టడం మనం చూచాము. అలాంటప్పుడు మనముకూడా వచ్చినంతవరకూ Agricultural Incometax పెట్టాలి. Agricultural incometax పెట్టవలసిన అవసరాన్ని గుర్తింపజేయుటకు యీ Taxation Enquiry committee report లో ఒకచోట వ్రాశారు. దానివల్ల ఎంత ఆదాయము వస్తుందని కాదు ప్రధానము. Greater equity ఏర్పడుతుంది. greater equity ఏర్పడడానికే యీ Agricultural income-tax తప్పకుండా ప్రవేశపెట్టంతని చెప్పతున్నారు. పట్టణాలలో వుండేవారు బ్రహ్మానంద రెడ్డి గారి లాంటివారు యే 10 వేలో 20 వేలో సంపాదించుకుంటే వారిమీద మాత్రము Income-tax వేస్తారు. కాని పొలముమీద వచ్చేటటువంటి ఆదాయము 50 వేలో, లక్ష రూపాయలో వున్నప్పటికీ సరే వాండ్లమీద ఏమి Income-tax లేదు. ఎందువల్ల యీ disparity వుండాలి? దానియొక్క అవసరము యెందుకు వచ్చిందని నేను ప్రశ్నిస్తున్నాను. ఈ రోజున ప్రథమంగా యీ disparties ను తొలగించడానికే Agricultural Income tax అనేది మొదట ఆలోచించవలసివుంటుంది. 3 వేల రూపాయల పైన వుంటే వేయాలంటున్నారు. అనేక సూచనలు వున్నాయి. 15 వందల రూపాయలపైన కూడా Agricultural Income-tax వేయాలనే సూచన వుంది, దానిని తగ్గించవచ్చును. ఎక్కువ చేయవచ్చును. సంవత్సరానికి 5, 6 వేల రూపాయలు వదలివేస్తే పైన వుండేటటువంటిదానిపైన రూపాయకు రూపాయి Agricultural income tax వేస్తే మనకు కావలసిన డబ్బు సంపాదించుకోడానికి వీలు వుంటుంది. ఐతే యీ ప్రభుత్వము యింత radical మార్పు తీసుకొనుందని నేను ఆశించడం లేదు. ఎందువల్ల? ధనికులు, భూస్వాములు కష్టపడుతున్నారు పాపము. ఈ భూస్వాములంతా ప్రభుత్వాన్ని చూచి భయపడవలసింది యీ రోజు. కాని యీ ప్రభుత్వమే భూస్వాములపైన ఆధారపడి వారేమి చేస్తారో అనిచెప్పి భయపడి యీ

3rd February 1956]

[SRI PILLALAMARRI VENKATESWARLU

రకంగా చేస్తున్నారనే అనుమానము కూడా కలుగుతున్నది. ఈ మాట నేను చెప్పేవానిని కాను. ఈనాటి ప్రభుత్వము ప్రకటించిన బిల్లుకు, గతములో యీ ఆంధ్ర ప్రభుత్వమే ప్రకటించిన బిల్లుకు వుండే వ్యత్యాసము చూడండి. మిగిలిన ప్రాంతాలలో వున్న వ్యత్యాసము చూడండి. పైకి పోను పోను పెద్ద వాండ్లపై యెక్కువ వేస్తూవస్తారు. కాని 5 వందల పైన చెల్లించే వాండ్లపైన యెందువల్ల తగ్గించారో చెప్పగలరా? కావలసివుంటే దీనిలో point out చేసి చూపిస్తున్నాను. ఈ పుస్తకము గోపాలరెడ్డి గారు అందరికి సప్లయి చేశారు. దీనిలో చూడండి. Proposals for raising additional land revenue in the Andhra State అని ఆంధ్ర ప్రభుత్వం ప్రకటించినది. దీనిలో క్రిందటి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించినటువంటి బిల్లులో మొట్ట మొదట 150 రూపాయలకు యీ surcharge లేదు. అందులో over and above 500 rupees కు 0-12-0 in each rupee అని వేసి వున్నది. నేను అడుగుతున్నాను. ఈ రోజున ఆదాయము కావాలని 150 రూపాయలకు మేము పరిమితము యివ్వలేము అని అంటున్నారు. ఈ 5 వందల రూపాయలపై వాండ్లకు 0-12-0 ఎందువల్ల తీసివేయవలసివచ్చింది? నేను amendment move చేయాలంటె గవర్నరు permission యివ్వాలి. లేకుంటే నాకు అవకాశం లేదు. గోపాలరెడ్డిగారి ఉద్దేశ్యము నిజంగా యెక్కువ ఆదాయం కావాలనేటట్లయితే 5 వందల పై చిలుకు చెల్లించే వాండ్లకు యెందుకు తగ్గించవలసివచ్చింది? పూర్వము పాపము సంజీవరెడ్డి గారు తీసుకొచ్చి ప్రవేశపెట్టిన బిల్లులో 5 వందల రూపాయలు పైన చెల్లించేవాండ్లకు రూపాయకు ముప్పావులా వుంటే యిది యెందువల్ల తొలగించవలసి వచ్చింది? ఈ రోజున ఆదాయము యెక్కువ చేయుడానికి సహాయం చేయాలని అడుగుతున్నారు. మేము చెప్పేది సహాయం చేయడానికి సిద్ధంగా వున్నాము. మేమైతే అన్యాయంగా వుంటామకదా. అందరి ఆస్తులను లాగుకోవాలని చెప్పుతాముకదా? రూపాయకు 0-15-0 వాండ్లపై వేయుమంటున్నాము. వారే చెప్పారుకదా. మాకంటే 0-3-0 తక్కువ. ఈ ముప్పావలా ఆయినా యెందువల్ల తొలగిందో మంత్రిగారు యేమైనా సమాధానం చెప్పగలరా ? చెబుతారు. నాకు తెలుసు మంత్రిగారు చెప్పబో యే సమాధానం 5 లక్షల మంది పట్టాదారులమీద 6 లక్షల రూపాయలు వసూలు చేస్తూవుంటే 626 మంది పట్టాదారులమీద 6 లక్షలు వసూలు చేస్తున్నాము. ఇంత యెక్కువ చేస్తున్నామని వారు చెప్పవచ్చు. ఈ 626 పట్టాదారులక్రింద యెన్నిలక్షల యెకరాలు వుందో చెప్పితే సరి అయినటువంటి సక్రమైనటువంటి సమాధానం అవుతుంది. 626 పట్టాదారులు లక్షలాది యెకరాలు చేతుల్లోపెట్టుకొని ఎంతో సారవంతమైన భూములను చేతులో పెట్టుకొని రైతులను కూలీలను నానా కష్టాలకు గురిచేస్తుంటే వాళ్లు యెక్కువ శిస్తు చెల్లిస్తున్నారని చెప్పడం విచారించవలసిన విషయము. అది ఒక పెద్ద

SRI PILLALAMARRI VENKATESWARLU]

మొత్తం క్రింద మనము తీసుకొచ్చి చెపుతూవుంటే దాంట్లో సబబు ఏ మాత్రం వున్నదా అని నేను ప్రశ్నిస్తున్నాను. శ్రీ గోపాలరెడ్డిగారు ఏ రైతుకు exemption యీయరాదని చెబుతున్నారు. కాని Madras Government వారు తెచ్చిన చట్టములో సన్నకారు రైతులకు exemption ఇచ్చారు. రూ 50 ల లోపు పన్ను చెల్లించే వారికి ఆ చట్టము వర్తించదు. అదే విధముగా ఒక limit పెట్టి పేద వాళ్లకు యీ surcharge వుండదు అని ప్రకటించమని కోరుతున్నాను. ఇది చాలా అవసరం అని చెప్పతున్నాను. ఈనాడు రైతులు ఎక్కువ పన్ను చెల్లించడంలేదు అనటం పొరబాటు. ఒక land Revenue ని మాత్రమేకాదు. మనకు వసూలయ్యేటటువంటి పన్నులన్నీ కూడా రైతుమీదనే వసూలు అవుతున్నవన్న విషయాన్ని మాత్రం మనము మరచిపోకూడదు. అలాంటప్పుడు sales tax దగ్గరనుంచి, స్టాంపు డ్యూటీ దగ్గరనుంచి, కోర్టుఫీజు దగ్గరనుంచి ప్రతి పన్నును రైతు చెల్లిస్తున్నప్పుడు మీరు ఇంకా రైతు పన్ను చెల్లించడంలేదు, అంటే యింకా యెంతపన్ను రైతు యెంతవరకు చెల్లించగల్గుతాడు ? అతనికి శక్తి యెంతవుంది ? ఒక ఎకరం పొలమువున్న అతనికి యీ రోజున మీరు అదనముగా పన్ను వేయటానికి పూనుకొంటున్నారు. రూపాయకి అణా చొప్పున 10 రూపాయలకు పైన చెల్లించే వారికి రూపాయకి 2 అణాలు అదనపు పన్ను వేసున్నారు. ఒక యెకరం పొలమువున్నా మావైపు 10 రూపాయలకుపైన చెల్లిస్తాడు. అలాంటి వాళ్లకు అణాలు (రూ 1-4-0 లు) అదనపు పన్ను పడుతుంది. దీనితోబాటు 20 అణాలమీద రూపాయకు 5 అణాలు చొప్పున సెస్సులు చెల్లించుకోవలసివుంది (Interruption-surcharge మీద సెస్సులు ఉండవు). ఇప్పుడు మీరులేదంటే దాంట్లో clear గా వ్రాయండి. Educational cess అనే దానిని మొత్తం పన్నుమీద వసూలు చేస్తున్నారు. surcharge మీద సెస్సులు వేయరని బిల్లులో వ్రాయలేదు అందువలన ఇవ్వన్నీ కలుపు కొన్నప్పుడే ఇంకా పన్ను యెక్కువ అవుతుంది. 10 రూపాయలలోపు పన్ను కట్టేవారు surcharge చెల్లించలేని స్థితిలో వున్నారనే విషయము మరచిపోకూడదని మంత్రివర్గం వారిని కోరుతున్నాము. కాబట్టి మద్రాసు ప్రభుత్వం చేసినట్లు 50 రూపాయల లోపుపన్ను చెల్లించేవాళ్లకు మినహాయింపు అయినా యివ్వండి. అది గూడా యియ్యరు అనే అనుమానముతోనే మేము 30 రూపాయల లోపు చెల్లించేవారిని మినహాయించవలెననే సవరణ యిచ్చాము. అందువల్ల యివన్నీ చూచినప్పుడు మాత్రం యీ బిల్లులో exemption యెక్కడా ఇయ్యకుండా వుండడం అనేది యే మాత్రం సరిగా లేదు. దీంట్లో తప్పకుండా exemption యివ్వాల్సిన అవసరమువుంది. అయితే యీ సందర్భములో కొన్నివాదనలు తీసుకురాబడ్డాయి. మనము 10 రూపాయలకు exemption యిచ్చేటట్లు అయితే, లేకపోతే ఒక యెకరం పొలమువుండేవారికి exemption యిచ్చేటట్లు అయితే, 5 ఎకరాలు

3rd February 1956]

[SRI PILLALAMARRI VENKATESWARLU

మెట్టవున్నట్టి వారికి exemption యిచ్చేటట్లు అయితే యెంత తక్కువ వస్తుందనే లెక్కలేమీలేవు. మాలెక్కల ప్రకారము 10 రూపాయలు వారికి exmption యిచ్చేటట్లు అ తే 3 లక్షల రూపాయలకంటె యెక్కువ నష్టంరాదు. కాబట్టి కనీసం 10 రూపాయల వాళ్లనైనా exempt చేసి పేద వాండ్లమీద యీప్రభుత్వానికికూడా కనికరమువుందనే అభిప్రాయంయెందు వల్ల కలిగించకూడదు అని అడుగుతున్నాను. అంతేకాదు. ఈ రోజున వాళ్ళు కట్టుకోలేని స్థితి వున్నదనికూడా ప్రభుత్వంవారి దృష్టికి తీసుకురావా లనుకుంటున్నాను. తరువాత మరో విషయం చెప్పవలసిన అవసరంగూడా వుంది. ఈ సందర్భములో అనేక మంది సభ్యులు తాము రైతులమని చెప్పుతున్నారు. ఇవి గ్రామాలకు, పట్టణాలకు, తగాదాలక్రింద మాట్లాడు తున్నారు. ఆదేమిగూడలేదనే విషయం మాత్రం దృష్టిలో పెట్టుకోవాలి. రైతు అన్నప్పుడు మేము అనుకోవటం మామూలుగావున్న చిన్న చిన్నవాళ్ల విషయమేకాని, వేలాది యెకరాలుండి లక్షలాది రూపాయలు సంపాదించే వారి విషయం మాత్రముకాదు. అనేకమంది యీ వేళ గ్రామాలలో వున్నంత మాత్రాన వాళ్లంతా రైతులైనట్టికీగూడాకారు. అందులో కొంత మంది వందయెకరాలు, రెండువందల యెకరాలుఉన్న పెద్ద పెద్ద భూస్వా ములేఉన్నారు. అంతేకాదు జమిందారులు యీ రోజున మన కళా వెంక ట్రావుగారు యిచ్చిన దానమువల్ల 15 వేల యెకరాలు వున్నవారుగూడా వున్నారు. వీళ్లనుగూడా రైతులక్రింద భావించడం ఎన్నటికీగూడా సబబు కాదు. యేదో కొంత పరిమితంపెట్టి, 20 యెకరాలో యెంతో కొంత సీలింగుపెట్టి, మిగిలిన వాళ్ల విషయం ఒక విధముగా ఆలోచించవలసివుంది. వీళ్ల విష యము యింకొక విధముగా ఆలోచించవలసియున్నది. తరువాత surcharge వేసేటప్పుడు commercial cropsను దృష్టిలో పెట్టుకొని ఒక distinction తీసుకొనిరావలసిన అవసరముగూడావుంది. Food cropsను పండించే రైతులను దృష్టిలో పెట్టుకొని మనము యీ బిల్లులో తప్పకుండా రైతాంగానికి కొంత మినహాయింపు ఇయ్యాల్సినటువంటి అవసరమువున్నదని మాత్రము మంత్రివర్గంయొక్క దృష్టికితీసుకొని వస్తున్నాను. లేకపాయేటట్ల అయితే యీ బిల్లువల్ల ప్రజానీకానికి చాలా యిబ్బంది కలుగుతుంది, భరించ లేనటు వంటి స్థితి మాత్రం వస్తుంది అనేటటువంటి విషయము మరచిపోగూడదని మాత్రం తెలియజేస్తున్నాను. తరువాత మంత్రివర్గంవారు ప్రజాఅభిప్రాయం మాకు వ్యతిరేకముగా ఎక్కడారాలేదన్నారు. నేను యీ రోజున అడుగు తున్నాను. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకముగాలేదని చెప్పుతున్నారే అవసరం అయితే తరువాత retrospective effectప్యాసుచేద్దాము; ముందు ఈబిల్లును ప్రజాభిప్రాయానికి పంపిస్తూ మీరెందుకు యిది చేయగూడదు అని అడుగు తున్నాను, ఈ పన్ను ఈసంవత్సరంనుంచో ఇంకాక్రిందటి సంవత్సరంనుంచో వెయ్యటానికి అయినా మేము వొప్పుకొంటాము. పార్టీ విభేదాలుగూడాలేకుండా

SRI PILLALAMARRI VENKATESWARLU]

అంతాగూడాచంద్రమౌళి గారితోవెళ్ళి అదే ప్లాటుఫారముమీద యెక్కడైనా సరే వారి యిష్టమువచ్చినచోట మీటింగు పెట్టుకుందాము. వారినియోజక వర్గములోగాని, మా నియోజకవర్గంలోకాని లేకపోతే గోపాలరెడ్డిగారి నియోజక వర్గములోగాని, యెక్కడైనాసరే మీటింగు పెట్టుకోనియ్యండి. ప్రజాభిప్రాయము దీనికి అనుకూలముగా వుండేటట్లయితే మేము ఆమోదించటానికిసిద్ధముగా వున్నాము. ఎక్కడ ప్రజాభిప్రాయం అనుకూలముగావుంది. ఈ రోజున యెవరెవ్వరు యెంత మోయగలరో అంతంత పన్ను వెయ్యకుండా అందరిమీద పన్ను వేయడం జరుగుతున్నది. ఎక్కువ మొయ్యకలిగిన వాళ్ళమీద తక్కువ పన్ను 10 వేల రూపాయలో 20 వేల రూపాయలో 5 లక్షల రూపాయలో 6 లక్షల రూపాయలో ఆదాయంవచ్చే వాళ్ళమీద ఒక వెయ్యో రెండు వేలో రూపాయలు యెక్కువగ వేసినావాళ్ళకేమి బాధలేదు. వంద రూపాయలు ఆదాయమువచ్చే వాళ్లకి ఒక్క రూపాయ యెక్కువ వేశామంటే ఆరూపాయవల్ల యెంతోబాధ పడ్తారు. ఇలాంటి విషయాలన్నిగూడా మనం దృష్టిలో పెట్టుకోకుండా ఈ బిల్లును ఈ విధముగా తీసుకొనివచ్చి మన ముందు పెట్టడం అనేది సరికాదు. కాంగ్రెసు పార్టిలోనుంచిగూడ దీనికి వ్యతిరేకమువచ్చింది. మనం యిక్కడనే కూర్చొని అభిప్రాయాలనుగూడా విన్నాము. ఇప్పుడు ముఖ్యమైనటువంటి విషయముమీద కాంగ్రెసు పార్టీవారు చక్కగా తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేసినందులకు వారినందరినీ అభినందిస్తూన్నాను. ప్రతివారుగూడ అదే విధముగా వ్యక్తం చేయాలని కోరుతున్నాను.

"మీరంతా మీమీ నియోజకవర్గాలకు పోయివచ్చారుగదా, ప్రజలంతా మిమ్ములను ఈ బిల్లును బలపరచమన్నారా? ప్రజలు ఎప్పటికీ అలా అనరు అని నా నమ్మకము. ఈ రోజున ప్రజలయొక్క కొనుగోలు శక్తి ఏమైనా పెరిగిందా? ఈ రోజున ధరలలో ఏమైనా స్థిరీకరణ శక్తి ఉన్నదా? అని అడుగుతున్నాను. వేరుశనగ ధర స్థిరీకరణ కాబోతున్నదా? Food crop ధర స్థిరీకరణ కాబోతున్నావా? ఈ ధరలన్నీకూడా ప్రతి సంవత్సరముకి ఒడుదుడుకులుగా తయారైనవి. ఇవన్నీ బొంబాయిలోనూ, కలకత్తాలోనూ కూర్చున్నటువంటి కొంతమంది పెట్టుబడిదారులు చేతుల్లో ఇవన్నీపెట్టుకొని కూర్చున్నారు. వీటన్నింటిని తీసుకువచ్చి వేయడము మన వల్లకావడములేదు. ఇవి సరే. మన చేతుల్లో లేనప్పుడు ఊరికే పన్నులు వేయడము ఒక్కటే మన చేతుల్లో ఉన్నది. ఆ పన్నులనే మనము వేసుకుంటూపోతున్నాము. ఈ బిల్లుకూడా pass అయినట్లయితే సుమారు ఏ $2\frac{1}{2}$ కోట్ల రూపాయలో వస్తుంది. ఇంతటితో ఆగిపోతుందా అని అడుగుతున్నాను. ఇంకావేసే పన్నులు ఏమిలేవని మీరుహామి ఇవ్వగలరా? లేదు ఈ పుస్తకము చదివినట్లయితే చాలా భయముగా వుంటున్నది. ఇంకావేస్తే పన్నులు 2, 3 ఉన్నాయి. Commercial crop క్రింద ఒకటి వేస్తు

3rd February 1956]

[SRI PILLALAMARRI VENKATESWARLU

బోతున్నారు. Water rate 8½% ఎక్కువ చేయబోతున్నారు. భూమి శిస్తులో ఏవో అవకతవకలు ఉన్నాయి, వాటన్నింటిని సరిచేయాలంటున్నారు. అట్లా సరిచేసినట్లయితే ఇంకా 50 లక్షల రూపాయలు వస్తుంది. మొత్తం మీద ఇంకా 2½ కోట్ల రూపాయలవరకు మంత్రిగారు మనమీద పన్నులు వేసినట్లయితే ఎవరూకూడా ఆశ్చర్యపడవద్దు. ఇది ఏదో పార్టీ ప్రశ్న క్రింద చెబుతున్నదికాదు. అట్లా అయినట్లయితే మేము 20 ఎకరాలపైన ఉండే టటువంటి భూమి అంతాకూడా తీసుకొనండి అని పెడుతున్నాము. పార పాటున చంద్రమౌళిగారు ఏదైనా ఒక బిల్లు ప్రకటించినట్లయితే, 20 ఎక రాలు మాగాణీ, దానికి సరిపోయేటంత మెట్ట వదలివేసి మిగిలిన భూమి అంతాకూడా తీసుకొని పంచిపెట్టండి అని పెడుతున్నాము అది పార్టీ సమస్య. దానిని మీరు వ్యతిరేకించవచ్చును. అనుకూలించవచ్చును. ఈ రోజున అదికాకుండా ప్రతి ఒక్కొక్క బిల్లువేసి తీసుకొనివచ్చి నవ్వుడు నోరు మెదపకుండా ఆమోదించాలిసిన అవసరము ఉన్నదా అని అడుగు తున్నాను. పోనీ అంతటితో ఆగారా అంటే లేదు. మొన్న betterment tax ఒకటి తీసుకువచ్చి పెట్టారు. అది ప్రతి ప్రాంతముమీద పడ బోతున్నది. ఎకరానికి మొత్తముమీద ఈ చిన్న పన్నులు అన్ని చూచుకొన్నట్లయితే 50 రూపాయలో, 70 రూపాయలో చెల్లించవలసివస్తున్నది. ఆ విధముగా వారికి వచ్చేటటువంటి ఆదాయము ఎప్పుడూ వసూలు చెయనంత బాగము తీసుకుంటున్నారు. 70 రూపాయలు అంటే, ఎకరాదాయం 100 రూపా యలు వస్తుందో లేదో ? రు 100 లు వచ్చినప్పటికైనా సరే, రు 150 లు వచ్చినప్పటికైనా సరే సగానికి సగము ప్రభుత్వము కాజేస్తున్నది. ఇంత ఎక్కువ పన్నులువేసే విధానంనుంచి ఎట్లా బయటపడడము ? అందువల్ల మనం ఒక విషపు circle లో ఉన్నాము. దాంట్లో brake అయి పోవలసిన అవసరము ఉన్నది. మేము ఇదివరకు అనేక పర్యాయాలు చెప్పాము. ఎక్సైజు పద్దులవల్ల, ముఖ్యంగా గుంటూరు జిల్లాలో రైతాంగము పండించేటటువంటి పొగాకువల్ల 20 కోట్ల రూపాయలు మనకు ఆదాయము వస్తున్నది. విశాఖపట్టణం రేవులోనుంచి పోయేవాటివల్ల 2 కోట్ల రూపాయలు అక్కడ వసూలు అవుతున్నది. అది మనకు వస్తున్నదో, రావడములేదో తెలియదు. కనీసం ఈ రెండింటిలో 2 కోట్ల రూపాయలు వదిలితే ఎట్లా ఉంటుంది? ఇంకా మద్రాసుకు పోయేటటువంటిది ఎ తో మనకు తెలియ కుండా ఉన్నది. మాకు ఒక్క దమ్మిడీకూడా ఇవ్వనక్కరలేదు. ఈ 20 కోట్ల రూపాయలను మనకు వదలవలసిన అవసరం ఎంతో ఉన్నదని మనము కేంద్రాన్నిగూడా విజ్ఞప్తి చేసుకుందాము. అవి వచ్చేమార్గాలు అన్నీకూడ వాళ్ల చేతులలోనే పెట్టారు. చీరాలలోనే I.L.T.D. కంపెనీని ముట్టుకోవడానికి వీలులేదు. పెద్ద పెద్ద వ్యాపారములుచేసే విదేశ వ్యాపారస్థులమీద ఏ విధ మైన పన్నులు వేసేటటువంటి అధికారము మనకులేకుండా ఉన్నది.

SRI PILLALAMARRI VENKATESWARLU]
అలాంటి పరిస్థితులలో మనము ఏమి చెయాలి? కేంద్ర ప్రభుత్వముతో దెబ్బలాడాలి. మీరు ఒక తీర్మానం ప్రవేశపెడితే మేముగూడా దానిని ఆమోదిస్తాము. అప్పుడు దానిని కేంద్రానికి పంపుదాము.

ఈ నాడు ప్రెసిడెంటుగారు ఒక ఆర్డినెన్సు ప్యాసుచేసినట్లు పేపర్లో ఉన్నది. ఇతర రాష్ట్రాలనుంచి మనకు రావలసిన సేల్సు టాక్సు కొన్ని లక్షలు ఉన్నదని చెబుతున్నారు."

THE HON. DR. B. GOPALA REDDI:—"వసూలు చేసింది refund చేయమని సుప్రీము కోర్టువారు తీర్పుచేశారు. అది ఇప్పుడు ఈ ఆర్డినెన్సుకు సంబంధములేకుండా పోతుంది. అంతేకాని కొత్తగా ఏమి లేదు."

SRI PILLALAMARRI VENKATESWARLU:—"ఇప్పుడు వసూలు చేసినది కాదు. ఇదివరకే వసూలుచేసి, వాళ్ళదగ్గర పెట్టుకున్నది మనకు రావాలి. అందువల్ల ఇవన్నీగూడా మనకు ఆదాయము వచ్చే మార్గాలే. ఇంకొక సూచనకూడా చేస్తున్నాను. ఈ విధముగా పన్నుల భారమును ఎక్కువచేసే ముందు దుబారా ఖర్చు ఎక్కడ అయినా ఉంటే తగ్గించాలి. అంటే development programmes తగ్గించమని కాదు. అవి తప్పనిసరిగా ఉండవలసిందే. P.W.D. లో సగానికి సగము దుబారా ఖర్చులు జరుగుతున్నాయని మనందరముకూడా ఖచ్చితంగా చెప్పగలము. ఇవన్నీకూడా మనము సరిచేసుకొనవలసిన అవసరము ఉన్నది. ఈ రోజున మనం జమీందారులకు 30 లక్షల రూపాయలు నష్టపరిహారము ఇస్తున్నాము. చంద్రమౌళిగారు జమీందారులకు మిత్రులని, వారికి అనుకూలంగా ఉంటారని అనుకోను. ఈ నాటికికూడా నా అభిప్రాయము అదే. ఈ నాడు జమిందారులలో ఉండవలసిన వారంతాకూడా మీ పార్టీలోవున్నారు. వారందరికి ఒక చిన్న తీర్మానంచేసి పంపించండి. "మీరంతాకూడా ఈ రోజున దేశభక్తులు. మీరుకూడా దేశముకొరకు పాటుపడుతున్నారు. మీకు ఇవ్వవలసిన నష్టపరిహారం మేము ఇప్పుడు ఇవ్వలేకుండాఉన్నాము. అందువల్ల మీరు 5 సంవత్సరములవరకు ఆగండి" అని ఒక తీర్మానం పంపించండి. రవ్వంతకూడా ఈ రోజున దేశభక్తులే, గాంధిటోపీలుపెడుతున్నారు. అట్లా తగ్గించుకొనేందువల్ల వారికి వచ్చే ఇబ్బందులు లేవు. అప్పుడు మనం ఈ 30 లక్షలతో కొంతవరకు లోటును భర్తీచేసుకోగలము. ఈ బిల్లుయొక్క అవసరముకూడా అప్పుడు వుండదు. మేము కోరినటువంటి 30 రూపాయలు లోపు exepmtion ఖచ్చితంగా ఇచ్చితీరాలని మనవిచేస్తున్నాను. అది ఒప్పుకోకపోనట్లయితే దేశంలో అసంతృప్తి కలుగుతుంది.

3rd February 1956]

[SRI PILLALAMARRI VENKATESWARLU

"ముఖ్యముగా వెనుకబడ్డ ప్రాంతాలలో జగ్గయ్యపేట, నందిగామ తాలూకాలు రాయలసీమ ప్రాంతాలలో చాల అసంతృప్తి కలుగుతుంది. ఇంత అన్యాయము కలిగించవద్దని కోరుతున్నాను. మెట్ట ప్రాంతములో ఆ స్టేట్‌లోని ప్రజలందరుకూడా చాలా యిబ్బందులు పడుతున్నారు. ధరలు స్థిరీకరణ లేవన్న విషయం మంత్రిగారు మరచిపోతున్నారు. ధరలు స్థిరీకరణ వుంటే ఎంతో ఆదాయము వస్తుంది. అసలు బ్రతుకుతారనే నమ్మకం కూడా ఎవరికీలేదు. జగ్గయ్యపేట, మునగాల పరగణాలలో పంటలు చాల అధ్వాన్నముగావున్నాయి. నిజముగా వారికి రిమిషను యివ్వాలని అడగాలి. అటువంటి పరిస్థితుల్లొ ఈ పన్నుభారము వారికి కలిగించినందుకు నేను చాల విచారిస్తున్నాను."

SRI G. RAMI REDDI:—"అధ్యక్షా, రెవిన్యూ మంత్రిగారు ప్రతిపాదించి నటువంటి ఈ బిల్లును నేను ఏమాత్రము బలపరచలేకుండా వున్నందుకు విచారిస్తున్నాను. ముఖ్యముగా కాంగ్రెసు అధికారములోకి రాకముందు వచ్చినతరువాతకూడ దేశానికి రైతు వెన్నెముక అన్నారు. రైతు యొక్క ఆర్థిక దుస్థితి చాలా హీనంగా వున్నదన్నారు. 100కి 30 మంది పల్లెలలో జీవిస్తున్నటువంటి ప్రజానీకము రైతులే అన్నారు. వారిని అభివృద్ధిలోకి తీసుకురావాలని వారి ఆర్థిక పరిస్థితి పెంపొందించాలని దృక్పథముతో యావత్తు రాజకీయ పార్టీలకే నడుస్తున్నారు. మన గాంధీమహాత్ముడు కూడా ఈనాడు రైతులు అట్టడుగున వున్నారు. వారిని అభివృద్ధిలోకి తీసుకురావాలని అట్లా తీసుకొనివచ్చినప్పుడే దేశానికి శ్రేయస్కరము శుభదాయకము అని అన్నారు. చాలాకాలమునుంచి కాంగ్రెసు అయితే నేమి, ప్రజానీకం అయితే నేమి దేశానికి రైతే కావాలని బోధించువారు యీనాడు యీరాష్ట్రానికి రైతుకుటుంబములో నుంచి వచ్చినవారే మనకు ప్రధానమంత్రిగా వుండడము నిజముగా అది మనయొక్క భాగ్యము అని అనుకొన్నాము. ఈనాడు ప్రవేశపెట్టినటువంటు యీసర్‌చార్జి బిల్లును మీరు రైతులుగా వుండికూడా, మా పట్లచూపినటువంటి నిర్దాక్షిణ్యతకు నిదర్శనమని యింకా గోపాలరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండి, రైతుబిడ్డగా వుంటూ ఎక్కువ గ్రామాల్లో వున్నటువంటి రైతుల దైనందున కష్టాలు సంపూర్ణంగా గ్రహించినటువంటి రైతుత్వములో యీబిల్లును ప్రవేశపెట్టారా? లేకుంటే గ్రామానికి ప్రజలకు అతీతంగా వుండేటట్టు ప్రవేశపెట్టారా అని మనం ఆలోచించవలసిన విషయముగా ఏర్పడుతున్నది.

"ప్రథమ పంచవర్ష ప్రణాళిక రైతులకు సంబంధములేకుండా గ్రామాలకు సంబంధము లేకుండా పైనుంచి క్రిందకు రావడము జరిగింది. కొన్నాళ్లకు ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ప్రారంభము కాబోతున్నది. ఇది రైతాంగము అభివృద్ధికి, గ్రామాలయొక్క అభివృద్ధికి శ్రేయోదాయకముగా వుండాలని

ప్రహించాము. కాని రైతులయొక్క సహకారము ఎక్కువగా లభించి, ఇప్పటికే అధిక పన్నుల భారముతో క్రుగ్గి పోతుంది. ఇంకా పన్నులు అధికము చేయడం న్యాయంకాదు.

"Direct Taxation ద్వారాను, indirect taxation ద్వారాకూడ రైతులమీద భారమువేస్తున్నారు. రైతునేమో దేశశ్రేయస్సుకోసం పంటలు ఎక్కువగా పండించమని అడుగుతున్నారేగాని రైతుకు కావలసినటువంటి అవసరాలను తీర్చేదానికి ప్రభుత్వం ఏ విధంగాను ఆలోచించడంలేదు కాని గోపాలరెడ్డిగారు ఏదైన ఉపయోగకరమైన పనులు ప్రారంభించమన్నపుడల్లా, డబ్బులేదు. డబ్బువిషయం ఏమిచెప్పతారు అని ప్రతిసారి అడుగుతున్నారు. ఇప్పుడుకూడా అదే ప్రశ్న అడుగుతున్నారు. మనము ద్వితీయ పంచవర్ష ప్రణాళికను సక్రమంగా సాగించి Central Government నుంచి ఎక్కువగా డబ్బును రాబట్టుకోవాలంటేగాని మన బడ్జెట్ లోటునుపూడ్చు కోవాలంటేగాని మనము క్రొత్త taxation వేయకతప్పదు అని వారియొక్క అభిప్రాయమైవుండవచ్చును. కాని ఈ ఆర్థికలోటును ఏ విధంగా సరిపెట్ట వలెనని వారు ఆలోచించినట్లుగా కన్పడలేదు. అరటాకు ముల్లుమీద పడినా అరటాకే దెబ్బ, ముల్లుబోయి అరటాకుమీదపడినా అరటాకే దెబ్బ అన్నట్లుగా తాను స్వయంగా రైతుగావుండి మొట్టమొదట నన్ను నేనే tax వేసుకొంటేనేగాని దేశములోవుండే ప్రజానీకానికి నచ్చచెప్పలేను అనే విధంగా వారు ఈ విధానాన్ని అవలంబించారా అని ఒక అనుమానం నాలో ఏర్పడినది. అదికాదు వారుచేయవలసింది. ప్రభుత్వముయొక్క ఆర్థిక యిబ్బందిని తొలగించాలంటె తాను స్వయముగా పరిశ్రమలను ఏవైనా నడిపి తద్వారా ఆదాయాన్ని సంపాదించే మార్గాలను అన్వేషించాలి. మీదు మిక్కిలి ఇప్పుడు అనరాదేమోగాని అనకతప్పడంలేదు. Prohibition తెచ్చిపెట్టాము. దీనివల్ల ఎన్నికోట్లు మన రాష్ట్రానికి నష్టంవచ్చాయో మన ముఖ్యమంత్రి అయితే నేమి తదితర మంత్రులయితేనేమి, ఇక్కడవున్న ప్రతివారుకూడ ఆలోచించవలసివున్నది."

THE HON. SRI A. B. NAGESWARA RAO :— "దీనివల్ల ఎన్ని కుటుంబాలు బాగుపడ్డాయో గుర్తించారా ?"

SRI G. RAMI REDDI :—"అదికూడా మంత్రిగారు బాగాఆలోచించాలి. వారికి స్వయంగా తెలియకపోవచ్చు. దొంగసారాయి కుటీర పరిశ్రమగా ఏర్పడి నానాటికి public యొక్క ఆరోగ్యము ఎట్లుచెడి పోతున్నదనే విషయము గుర్తించాలి. నిన్ననే పేపర్లలో చదివాను. రాజమండ్రిదగ్గర నవీనపద్ధతులలో సారాయికాస్తున్నటువంటి కేంద్రము పట్టుబడింది. దినమునకు 40 గ్యాలనులు నవీనపద్ధతులలో తయారు చేస్తున్నటువంటి factory బయటపడింది.

3rd February 1956]

THE HON. SRI A. B. NAGESWARA RAO:—"అది రాజ మండ్రిలో కాదు. Agency ప్రాంతములో".

SRI G. RAMI REDDI:—"Agency ప్రాంతములో కాదు రాజ మండ్రిదగ్గరే పేపర్లో చూస్తే తెలుస్తుంది. ఇలాంటి పెద్దపట్టణాలలోనే కాదు. పల్లెలలో చూచినట్లైతే ఈ prohibition కుటీర పరిశ్రమగా తయారైంది. ఇదికాదు అని చెప్పడానికి ఎవరుకూడ సాహసించలేరు. మనము ప్రజానీకానికి ఎక్కువగా సహాయంచేయాలని పెట్టుకొన్నటువంటి యీలాంటివికూడ ప్రజానీకానికి సహాయముచేయలేకుండా పోవడమేగాక మీదు మిక్కిలి వారి ఆరోగ్యాన్ని చెడగొట్టేవిగా తయారయ్యాయి. దీనివల్ల కోటానుకోట్ల రూపాయలు మనకు నష్టమువస్తున్నది. కాని గోపాలరెడ్డిగారు ఒకటి అడగవచ్చు పన్నులు ఏమివద్దు అంటున్నారు కాని ఆర్థిక సౌష్టవాన్ని పెంపొందించడానికి ఏమైనా మార్గాలున్నాయా, constructive criticism చేస్తున్నా లేక distructive criticism మొదలుపెట్టి యీ ప్రభుత్వాని విమర్శనా దృష్టితోనేచూస్తున్నారా అంటే అదికాదు. ఇప్పుడు private enterprise క్రిందవున్న పరిశ్రమను ప్రభుత్వమే స్వయముగా స్థాపించవచ్చు, కేంద్ర ప్రభుత్వము private పరిశ్రమవారలకు అప్పుయిస్తున్నదే ఆ సహాయాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వామేపొంది ఇంకా డబ్బు చాలకపోతే డబ్బు లేదనిచెప్పవచ్చు. మీయందు ప్రజలకు విశ్వాసముంటే మీకు ప్రజలయందు విశ్వాసముంటే మీరు ప్రజలదగ్గరకునేరుగావెళ్ళి అప్పులు ఎందుకుసేకరించలేరు? ధనవంతులైనవారిదగ్గర మీరు ఎందుకు తీసుకోలేరు ఈనాడు ధనవంతులకు taxation వేయకుండా direct and indirect taxation అంతాకూడా బీదవాళ్లమీదే వేసేదానికి కారణ మేమిటి అని అడుగుతున్నాను. మీదు మిక్కిలి చంద్రమౌళిగారు రైతు కుటుంబమునుంచివచ్చి రైతు అనుభవము కలిగివుండినవారు అయివుండి కూడా యీలాంటి taxation తమ స్వపక్షములలోనేవున్నటువంటి బేదాభిప్రాయమును గూడా నిరసించవేయడము శోచనీయంగావున్నది, కనుక యీ taxation విధముమార్చి వేరేరూపంగా వున్నవారికే వేసేలాగున. ప్రభుత్వము మరొకసారి ఆలోచించాలనికోరుతూ యీ అవకాశాన్ని యిచ్చినందులకు అధ్యక్షులవారికి నానమస్కారాలు అర్పిస్తూ విరమిస్తున్నాను".

THE HON. SRI K. CHANDRAMOULI:—"అధ్యక్షా,ఇప్పుడు ప్రవేశపెట్టినటువంటి బిల్లుమీద చాలామంది సభ్యులు మాట్లాడారు. అందుకుచాలా సంతోషము, సహజంగా ఎప్పుడు ఇటువంటి బిల్లులు వస్తున్నా ఎక్కువమంది తమ అభిప్రాయాలను ప్రకటించడం సంతోషమే కాని పదేపదే అదేవిషయాన్నిగురించి మాట్లాడవలసి

SRI K. CHANDRAMOULI] [3rd February 1956

వచ్చినప్పుడు పదేపదే ఆమాటలే వారుచెప్పడము ఆ సమాధానమైే మేము యివ్వడము యిది ఒక సాంప్రదాయంగా ఎర్పడుతుందనే భయము మాత్రము నాకువున్నది. ఇటువంటివి ఎప్పుడువచ్చినా బీదవాళ్లమీదే పన్నులు వేస్తు న్నారు, పెద్దవాళ్ల మీద వేయడంలేదు, ప్రజలమీద వేస్తున్నారు అని వెంకటేశ్వర్లు గారు అంటున్నారు. ప్రజలమీదవేయకుండా మరెవరిమీద వేయాలో నాకు తెలియడంలేదు. అది అట్లుంచండి. ఇంకా దీంట్లో అనేక విషయాలువున్నాయి. మనం ప్రధానంగా ఒక విషయం ఆలోచించవలసి యున్నది. మనదేశము ఆర్థికంగా చాలా వెనుకబడివున్నమాట నిజమే. మనది పేదరాష్ట్రము, ఇక్కడ వున్నవారు పేద ప్రజలు కాబట్టి ప్రజలమీద పన్నులేవీవేయకుండా మనకు అభివృద్ధికావాలంటున్నారు అభివృద్ధి విష యంలో మాత్రంగట్టిగా ముందడుగువేస్తాము. 96 అభివృద్ధులు చేసు కొందాము. దాంట్లో అందరు ఏకీభవిస్తాము అన్నప్పుడు మొదట కష్ట పడకుండా సుఖముకావాలన్నా పనిచేయకుండా భోజనము కావాలన్నా అది సాధ్యమయ్యే సూత్రమేదైనావుంటే యిక్కడ కూడా అది ఆలోచించ వచ్చు. కాని అటువంటి సూత్రము ఏదీ కన్పడడంలేదు. మనమువేసుకొనే టటువంటి పన్నులు సక్రమంగా వినియోగించాలి. ఒక దమ్మిడి పన్నువేస్తే దానికి యింకా 4 రేట్లు ఎక్కువ ఫలితము వచ్చేటట్లుచూడండి. ఆ విధంగా డబ్బును సద్వినియోగంచేయండి అనడంలో అర్థంవున్నది. కాని అసలు పన్నులువేయనక్కరలేదు. ఎవరిమీద వేయనక్కరలేదు. ఎవరో నలుగురు జమీందార్లు భాగ్యవంతులమీదమాత్రం వేయండి. తక్కువ వాండ్లమీద మాత్రంవేయకండి అని చెప్పడంమాత్రము న్యాయమైనటు వంటి విషయంకాదు. పన్ను ప్రతివారు భరించవలసినదేనని మీ అందరికికూడా తెలుసు. ప్రపంచములో అభివృద్ధి చెందినటువంటి ప్రతి దేశములోకూడ మొదట్లో వారు ఆర్థికంగా వెనుకబడివున్నటువంటి రోజులలో పన్నులుగా ఎక్కువగానేవేసి అభివృద్ధిచేసుకొన్నారు. అమెరికా దేశములో కూడా పన్నులేకపోతే వోటులేదనికూడాఅన్నారు. మనకు యింకా అంత దారుణమైన పనిలేదు. కాని మనకు పన్ను లేకపోతే అభివృద్ధి జరగడం సాధ్యంకాదు. అందువల్ల పన్నులువేయవలసిందే. వాటిని సక్రమంగా వినియోగించవలసిందే. అయితే మామూలుగా పన్నులువేయవద్దు కాని పన్నులు కావాలి అని చెప్పడంగూడా పరిపాటిఅయిపోయింది. తరువాత

చిన్నవాండ్లమీదే పన్నులువేస్తున్నారు పెద్దవాళ్లమీద వేయటంలేదు అంటున్నారు. దీంట్లో అందరిమీద పన్నుపడుతున్నది. రెండవది వెంకటేశ్వర్లుగారు కోరినటువంటి graded tax గూడా దీంట్లో వున్నది. అదికుడా వారు ఆలోచించాలి".

SRI PILLALAMARRI VENKATESWARLU:— "చాలాకొద్దిగావుంది".

THE HON. SRI K. CHANDRAMOULI:— "కొద్దిఅయినా సిద్ధాంతరీత్యా మనమిద్దరము ఒకటే. అందువల్ల దాన్ని కాదనడానికి వీలులేదు. కాబట్టి ఆ దృష్టితో చూచినప్పటికిన్నీ, పన్నులు పడుతూ వున్నాయి. కనుక వెనుకబడిన ప్రాంతాలని రాయలసీమ, పల్నాడు తాలూకా వాటన్నిటినీ తీసుకొనివచ్చి అనవసరంగా లేనిపోని అపోహలు ప్రజలలోకలుగజేసి వాళ్లను రెచ్చకొట్టడానికి ప్రయత్నం చేసేదానికన్నా నా ఉద్దేశ్యంలో వెనుకబడిన ప్రాంతాలలో ఎక్కడెక్కడైతే ప్రజలు వెనుకబడివున్నారో అక్కడి ప్రజలు బాగుపడాలి అన్నట్లయితే తప్పకుండా కొద్ది పన్నును విధిగాయిచ్చుకొని దానికి నాలుగురెట్లు యితర సహాయాన్ని పొందడానికి ప్రయత్నంచేస్తే తొందరలో అభివృద్ధి జరుగుతుందిగాని పన్నులు వేసుకోకపోతే మనము వెనుకపడిపోతామేగాని ముందుకురాము".

SRI PILLALAMARRI VENKATESWARLU:— "వెనుకబడిన ప్రజలు బాగుపడాలంటే వెనుకబడిన ప్రజలేవేసుకోవాలా ?"

THE HON. SRI K. CHANDRAMOULI:— "వెనుకబడిన ప్రజలతరపున వున్నటువంటి ప్రభుత్వమువెయ్యాలి. సభ్యులు బలపరచాలి' అని ఉద్దేశ్యము. అంతేగాని ప్రజలేవేసుకోవాలి అంటే మీరు మేము యిక్కడవుండనక్కరలేదు. వారిమీదవేసేపన్నుకంటే ఎక్కువ ఫలితాలను పొందడానికి మీరు ప్రయత్నించండి అని నా ఉద్దేశ్యము. అందువల్ల ఈ రూపాయల పన్ను తగ్గించండి రూపాయలపన్ను తగ్గించండి అని చెప్పేటటువంటిది సరియైనటువంటి వాదనకాదు, ప్రతివారు, బీదవారు కానివ్వండి, భాగ్యవంతులుకానివ్వండి అందరు తమశక్తికొలది పన్నును భరించాలి. ఎవరుగూడా పన్నునామీద వేయవద్దు అని చెప్పకూడదు".

SRI PILLALAMARRI VENKATESWARLU:— "మనదేశములో అసలు పన్ను చెల్లించనివాడు వున్నాడా"?

THE HON. SRI K. CHANDRAMOULI:— "మనము యింకా ఎక్కువగా అభివృద్ధి చెందటానికి అవకాశము వుంటుందని చెబుతున్నాను. పన్ను చెల్లించని మన సోదరులు చాలా మంది వున్నారనుకోండి (laughter). దేశములో బిచ్చగాళ్లు ఎంతోమంది వున్నారని వెంకటేశ్వర్లు గారు రోజూ చెబుతున్నారే వాళ్లు మాత్రము పన్ను కట్టడము లేదు. పేదవాళ్లు కూడా కొంత పన్ను కట్టవలసిందే. అయితే దానికి గూడా కొన్ని హద్దులు వుండాలి. అంతే దానిలో అర్థము వున్నది కాని, అసలు పన్నే కట్టనక్కరలేదని చెప్పే వాదన మంచిదికాదని నేను చెబుతున్నాను. పదే పదే యీ విషయాన్ని తీసుకొనిరావడం, ఏమంత సమంజసముగా లేదు. అయితే ప్రస్తుతము వున్న ప్రభుత్వ విధానము యీ సూత్రము మీద ఆధారపడి వున్నది. ఈ సూత్రాన్ని అమలు జరపడమే ప్రభుత్వము యొక్క ప్రస్తుత విధానము అని నేను మనవి చేస్తున్నాను.

పోతే రెండవ విషయము సామాన్యమైన రైతులమీద, ఒక ఎకరము, అర ఎకరము వున్నవారందరి మీద ప్రభుత్వము పన్ను వేస్తున్నది అని అంటున్నారు. ఇప్పుడు వున్నవారిలో రైతులు అనిపించుకునేవారు నూటికి ఎనభై మంది వున్నారని చాలా మంది సభ్యులు చెబుతున్నారు. ఇప్పుడు వీరందరు రైతులు, రైతు బిడ్డలు కాబట్టి వీరందరికీ మినహాయించమని సభ్యులు చెబుతున్నారు. కాని వీరినందరినీ మినహాయిస్తే, యిక ప్రభుత్వానికి పన్నువేయటానికే అవకాశము వుండదు. అందువల్ల రైతులకు సౌకర్యాలు కావాలంటే, ఒక విషయము మాత్రము గమనించాల్సి వున్నది. బ్రిటిషువారు వున్నప్పుడు వాళ్లు పన్నులు వేసి, ఆ వచ్చిన డబ్బు అంతా కూడ పట్టణములకే వినియోగించారు. పల్లెలలోని వారివైపు చూడనేలేదు వారికి ఏవిధమైన సౌకర్యాలు కలిగించనేలేదని అంటున్నారు. అయితే ఈ ప్రభుత్వము proportionate గా కాకుండా యింకా ఎక్కువగా కూడ, ముందు పల్లెలలోని వాళ్లకు సౌకర్యాలు యీ ధనముతో కలుగచేయటానికే వుద్దేశిస్తున్నది. ఈ విషయము మన కాంగ్రెసు సభ్యులకు తెలుసు కూడ. కాని మనము అనుకున్నంత ఎక్కువగా సౌకర్యాలు కలిగించలేక పోయినప్పటికినీ, కొంతవరకు కాకపోతే, కొంత వరకైనను ప్రభుత్వము చేయగలిగింది. ఆ విధముగా జరుగు

తున్నది. అందులో మాత్రము ఎవ్వరికి అభిప్రాయభేదము లేదు. అందు వల్ల నేను ప్రధానముగా మనవి చేసేది, రైతుఅనె వాడికి ఒక ఎకరము వున్నా సరే, ఒక్క రూపాయి కట్టేవారు అయినా సరే ప్రతివారు కూడ పన్నుఅనేది చెల్లించటానికి సిద్ధముగా వుండాలి. ఈ సూత్రాన్ని మాత్రము అందరు ఆమోదించవలసిందే. లేకపోతే, మన రాష్ట్రము కాదు గదా, మన గ్రామాలు కాదు గదా, మనము ఎవ్వరమూ కూడా అభివృద్ధికి పోవటానికి వీలులేదు. అటువంటి పాలసీ యీ ప్రభుత్వానికి యిష్టములేదు. ప్రజలు గాని, రైతులు కాని, ఎవరైనా సరే, అందరూ గూడ అభివృద్ధి చెందాలనే ప్రభుత్వము యొక్క అకాంక్ష. ఇది సాధ్యమైనంత త్వరగానూ, కావలసినంత వికాసవంతముగానూ చేయాలనే ప్రభుత్వముయొక్క ఉద్దేశ్యము. అటువంటి సిద్ధాంతాన్ని అమలులోనికి తీసుకొనిరావాలనే ప్రభుత్వము ఉదేశిస్తున్నది.

పోతే, మరొక విషయమును గురించి మాట్లాడారు, రామిరెడ్డిగారు. మనరాష్ట్రములో కూడా కల్లు, సారాయిలపై నిషేధం తీసివేయండి, దాని వల్ల చాలా డబ్బు వస్తుందని అన్నారు. ఈ విషయములో నేను అప్పుడే చెబుదామని అనుకున్నాను. కాంగ్రెసుయొక్క మూలసూత్రము మద్యపాన నిషేధమని అంటున్నాను. అవినీతి విధానము వల్లగాని, అవినీతి వృత్తుల మీద గాని, పన్నులు వసూలుచేసి తీసుకోవాలి అనే భావము మాత్రము యీ ప్రభుత్వానికి లేదు".

SRI PILLALAMARRI VENKATESWARULU:— "ఇది అన్ని రాష్ట్రాలలోను అమలు జరుగుతున్నదంటారా, లేదా?"

THE HON. SRI K. CHANDRAMOULI:— "అది వేరేసంగతి. ఈ ప్రభుత్వము యొక్క పాలసీనిగురించి నేను చెబుతున్నాను. అన్యరాష్ట్రముల విషయము యిప్పుడు మనకు అవసరములేదు. ఈ రాష్ట్రములో యీ ప్రభుత్వవిధానము సంగతి నేను చెబుతున్నాను. ఈ ప్రభుత్వ విధానము మంచిదా కాదా అనేదాన్ని గురించి ఆలోచించండి. వాడు ఎవడో కల్లుత్రాగు తున్నాడు, అక్కడ ఎవరో బట్టీ పెట్టుకొని దొంగతనంగా కల్లు త్రాగుతున్నాడు అనిఅంటే, గౌరవ సభ్యులందరు అటువంటివి జరుగకుండాచూచి, వాటినన్నిటిని గట్టిగా అరికట్టేటట్టుచేసి, అటువంటి అవినీతి పోయేటట్టుగాచేస్తే, మనము ఆర్థికంగానేకాదు

శారీరకంగా, ఆరోగ్యకరంగా, పుష్టివంతముగా అభివృద్ధిలోకి వస్తాము. అయితే మీరు అందరూ ఎవరైనా public గా త్రాగడము మంచిదేనని చెప్పినట్లైతే, నేను దానిని అర్థంచేసుకోగలను. అంతేకాని, త్రాగవద్దని ఒకవైపునచెబుతూ, రెండవవైపున కల్లు సారాయి తీసివేయవద్దని చెప్పడం సబబుకాదు. ప్రభుత్వము అటువంటి వ్యవహారము మాత్రముచేయదు.

మరొకవిషయము వున్నది. నేను ఈరోజున ఒకపెద్దవుపన్యాసము చేయ దలచలేదు. కాని ఒక విషయము మాత్రము చెబుతున్నాను. సభ్యులు యిక్కడ ఉన్నవారందరూ రైతులే మంత్రులుకూడా రైతులే, అయినప్పటికి గూడా రైతులమీదనే పన్నులు వేస్తున్నారెందుకు రోజురోజు పన్నులు వేస్తు న్నారే, వీళ్లుతప్ప యింకొకరు లేరా అని అంటే, నిజానికి వారందరు మన ప్రజలేకాబట్టి వారందరిమీద మనము పన్నులు వేసుకోకపోతే, యింకెవరి మీద వేయాలంటారు. అందరూ మన ప్రజలే గనుక, వారిమీద పన్నువేస్తే తప్పులేదని అంటాను. కాబట్టి మనకందరికి విశాలహృదయము వుండాలని అంటున్నాను. అంతేకాని వారు యెవరో పరాయివాళ్లుకారు. అంతా మనవాళ్ళే కాబట్టి, వారిమీద పన్నువేయడములో తప్పేమిలేదని అంటు న్నాను.

ఇకపోతే యింకొక విషయమువున్నది. ఈ బిల్లులో కొన్ని క్లాజుల విషయములో మాత్రము కొన్ని కష్టాలున్నవి, చిక్కులుకూడ వున్నవి అని అంటున్నారు. అయితే క్లాజువారీ చర్చవచ్చినప్పుడు వాటినన్నిటిని గురించి మనము ఆలోచించవచ్చును. కాని యిందులోవున్న రెండు మూడు ముఖ్య మైన విషయాలు యీ general discussion లోనే చెబుతున్నాను. వెంకటేశ్వర్లుగారు చెప్పడములో ప్రభుత్వము యిచ్చిన లెక్కలు అన్నీ తప్పు అని అన్నారు. ఈ లెక్కలు మాత్రము అందాజుగా వేయబడినవి కాని, అంతా కరెక్టు అని నేను చెప్పడములేదు. ఏదో ఉజ్జాయింపు లెక్కలను తేల్చాము అని నేను మనవిచేస్తున్నాను. అంతా కరెక్టుగా దమ్మిడీలతోసహా లెక్కలు సేకరించటానికి సావకాశములేదు గనుక ఏదో ఉజ్జాయింపు లెక్క లనే యిచ్చాము. ఇవి అన్నీ ఉజ్జాయింపు లెక్కలే కాబట్టి యీ లెక్కల ప్రకారము చూస్తే ఒక రూపాయినుంచి పది రూపాయలవరకూ పన్నుకట్టే పట్టాదార్లు పదకొండులక్షలమంది వున్నారు. వారిమీద వచ్చే సొమ్ముమాత్రము అయిదు లక్షలు. అయిదువందల రూపాయలుపైన శిస్తు చెల్లించే పట్టాదార్లు 638 మంది వున్నారు. వీరిఅందరివద్దనుంచి వచ్చేది నాలుగు లక్షలు

మాత్రమే. చూడండి ఎంత తేడావున్నదో? ఇన్ని రేట్లు అని చెప్పి యింకా యీ భాగ్యవంతులమీద పన్నులు వేయమని అంటే, యింతకన్న యెక్కువ పన్ను ఒక్కసారిగా వేస్తే, అదిన్యాయమేమో సభ్యులే ఆలోచించమని అంటున్నాను. (Inter-ruption—అన్యాయము.)

అన్నీ అన్యాయులేనని, వెంకటేశ్వర్లుగారు యిన్ని ఉపన్యాసాలు చేశారు. ఇక్కడ పేదవాళ్లందరిని ఉద్ధరించాలని అంటారు. ఎక్కడవున్న యినాందార్లను, అక్కడనుంచి తొలగగొట్టండి, బజారులోకి నెట్టివేయండి అని ఉపన్యాసాలు చేస్తారు."

SRI PILLALAMARRI VENKATESWARLU:—"మీ లచ్చన్నగారే అన్నారు."

THE HON. SRI K. CHANDRAMOULI:—"నేను అది మనస్సులో పెట్టుకొని మాట్లాడములేదు. కమ్యూనిస్టు సభ్యులు చెప్పినదాన్ని బట్టి మాట్లాడుతున్నాను. వీరందరు పేదవారిని ఉద్ధరించేవారుకదా! అందుకనే నేను చెబుతున్నాను. పేదవారిని ఉద్ధరించాలంటే, ఆ పేదతనములో కూడా, కొన్ని భేదములు ఉన్నవి. అందువల్ల, ప్రతిపక్ష సభ్యులు ఊరకనే ఉపన్యాసాలు చేస్తే అది అయ్యే పనికాదు. ఇప్పటికైనా వారి పద్ధతులు మార్చుకొని, అందరూ ఒక పద్ధతిమీదనడిస్తే బాగావుంటుంది. నేనుకూడ ఆ పద్ధతిమీద నడవటానికి సంసిద్ధముగానేఉన్నాను. అందువల్ల యిప్పుడు నేను చెప్పిన కారణములు చాలా సమంజసమైనవి, వాంఛనీయమైనవి. కాబట్టి గౌరవసభ్యులందరు యీ పన్ను విషయములో మాత్రము వ్యతిరేకించడము న్యాయముకాదు, ధర్మముకాదు. నేను మాత్రము వెంకటేశ్వర్లుగారు యీ పన్నును మనస్ఫూర్తిగా, హృదయపూర్వకముగా వ్యతిరేకిస్తూన్నారని అనుకోనుగాని, ఏదో కొన్ని విషయములవల్ల, యీ బిల్లును వ్యతిరేకిస్తున్నారని మాత్రము నేను అనుకుంటున్నాను.

ఇకపోతే యింకొక విషయమును గురించి మాట్లాడుతున్నాను. Retrenchment విషయములో ఆలోచించడములేదు. అంటే దుబారా ఖర్చువున్నమాట అయితే retrenchment చేయవలసిందే. అదిగూడా అవసరముంటే చేయవలసిందే. నేనుదానికి ఒప్పుకుంటున్నాను. అక్కరలేదని చెప్పడములేదు. దుబారా ఖర్చులు ఎక్కడైనా, ఏవైనా వుంటే వాటిని గురించి ప్రభుత్వము ఆలోచిస్తూనే వున్నది. ఆలోచించి, అటువంటి

దుబారా ఖర్చులు రాకుండా .అరికట్టటానికి మార్గాలు ప్రభుత్వము ఆలోచిస్తూనే వున్నదిగాని, కేవలము యిక్కడ departments ను పెంచాలని ఆవిధంగా పదిమందికి ఉద్యోగాలు యివ్వాలి, అనే దృష్టితో మాత్రము ప్రభుత్వము నడవడములేదు. కాబట్టి retrenchment విషయములో గాని, దుబారా ఖర్చులు తగ్గించడములోగాని, గౌరవ సభ్యులు ఏవైనా చక్కని సలహాలుయిస్తే, అవి అన్నీ ఆలోచించి, అమలుజరుపటానికి ప్రభుత్వము సంసిద్ధముగా వున్నదని మాత్రము చెబుతున్నాను.

ఇకపోతే, యీ బిల్లు విషయములో నాగిరెడ్డిగారు ఒక విషయము చెప్పారు. రాష్ట్ర గెజెటులో ప్రకటించినంతమాత్రాన లాభములేదు, జిల్లా గెజెటులోగూడా ప్రకటించాలని అన్నారు. అటువంటి విషయాలు మాత్రము దానికి సంబంధించిన క్లాజును చర్చించేటప్పుడు, ఆలోచించవచ్చును. అదులో యేమంత పెద్ద వ్యవహారము లేదు.

ఇదిగాక యింకొకటి ముఖ్యమైన విషయమువున్నది. బిల్లులోని నాల్గవ క్లాజునుగురించి చాలామంది సభ్యులు చెప్పారు. రైతులమీదనే బాధ్యత పెట్టి, ఉద్యోగస్తులమీద బాధ్యతలేకుండా చేయాలని ప్రభుత్వము యొక్క ఉద్దేశ్యము ఎన్నడూలేదు. కాని సభ్యులగూడ కొంతవరకైన ప్రభుత్వముతో సహకరించాలి అనే దృష్టి వుంచు కుంటే, ఆ విషయములో సరియైన విధానములో నడవటానికి, సవరణలు తీసుకొనిరావచ్చును. అవన్నీ ఆలోచిద్దాము. సక్రమంగా నడవటానికి ప్రయత్నము చేద్దాము. అందుకు ప్రభుత్వము సిద్ధముగానే వున్నది. అందువల్ల యీ బిల్లును సెలెక్టు కమిటీకి పంపడము గాని, ప్రజాభిప్రాయానికి పంపడముగాని, యిటువంటి అభిప్రాయము లేకుండా, వెంటనే యీ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను".

(At this stage Mr. Speaker resumed the Chair.)

MR. SPEAKER:—The question is—

"That the Andhra Land Revenue (Surcharge) Bill, 1956 be taken into consideration."

The motion was carried.

MR. SPEAKER:—The House will now proceed to consider the Bill clause by clause.

3rd February 1956]

*Clause* 3.

MR. SPEAKER:—Motion moved—

"That clause 3 do stand part of the Bill."

There are a number of amendments to this clause. There are five items in clause 3. For the first item there are a number of amendments. The first item runs thus:

Where the amount of land revenue payable is Re. 1 or less—Nil.

There are amendments which require that the exemption limit should be raised to Rs. 10, Rs. 30, Rs. 50 and Rs. 100. I shall put first the amendment to raise the exemption limit to Rs. 10. If that is lost, the other amendments need not be put to vote. for it automatically follows that the other amendments would be thrown out.

SRI PILLALAMARRI VENKATESWARLU:—ఎక్కువమందికి అవకాశం ఉండేటట్లు ప్రతి అమెండుమెంటుమీద ఓటింగు ఎందుకు పెట్టకూడదు.

MR. SPEAKER:—Then I shall start from the amendment raising the exemption limit to Rs. 100. So we shall start from Sri Vavilala Gopalakrishnayya's amendment which wants the exemption limit to be raised to Rs. 100.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—I am not moving my amendment to raise the exemption limit to Rs. 100. I shall move only my other amendment for raising the exemption limit to Rs. 10.

అధ్యక్షా! మంత్రిగారు చెబుతూ దానిని పబ్లికు **opinion** కు పంపవలెను, అంటే అది యిదివరకే చెప్పేరు అన్నారు. **Public opinion** అంటే పత్రికలు. అవి అందరికికూడా వెళ్ళవు. గజెట్టు కొంతమందికి మాత్రము వెళ్ళుతుంది. దినపత్రిక Editors కూడ అనుకుంటున్నారు. రూ **10** వరకు Exempt చేసేరని, తరువాత రూ **10** మీదకూడ వేస్తారని నిన్న అటు ఆంధ్రప్రభ **editorial** చూస్తే తెలుస్తుంది.

[SRI VAVILALA GOPALAKRISHNAYYA

"మరొక్క మాట 10 రూపాయలలోపు శిస్తుచెల్లించేవారిని surcharge నుంచి మినహాయించాలని ప్రభుత్వం చేసిన నిర్ణయంగూడా సహేతుకమైనది. పది రూపాయలకుమించని భూమి శిస్తును పూర్తిగా రద్దుచేయాలని మాజీ మంత్రివర్గంచేసిన నిర్ణయాన్ని సమ్మతించకపోవడములో చూపిన వివేకాన్ని దూరదృష్టిని ఈసందర్భములోగూడా ప్రస్తుతం ఈమంత్రివర్గం ప్రదర్శించింది. పది రూపాయలకు లోబడిన శిస్తును అసలే రద్దుచేసి పదిరూపాయలకు మించినశిస్తు చెల్లించేవారిపై యిప్పుడు సర్-ఛార్జి రేట్లను విధించడం కేవలం అసందర్భంగావున్నది".

అందువల్ల రూ 10 వారికి శిస్తు వెయ్యవద్దని వారుచెప్పేరు. పదిరూపాయలశిస్తురద్దుకు వ్యతిరేకులు అందుకే వివేకముగా ప్రవర్తించేరు అన్నారు. కాని మళ్ళీ ఆ పది రూపాయలు వేస్తామనే అవివేకమైనపని చెయ్యగూడదని వారు ఖచ్చితముగా చెబుతున్నారు. ఇంతకన్న public opinion వేరే చెప్ప నవసరంలేదు. ఇది largest circulated paper ప్రభుత్వాన్ని బలపరిచేది. Oppose చేసేదికాదు. రూ 10 లోపల పన్నులు వేస్తామనీ మొదట ప్రకటనలో లేదు. రెండవ పర్యాయము ఆంధ్రపత్రిక, అన్నిపేపర్లలోను ఉన్నది. 18 వ తారీఖున వారిమీదకూడా వేస్తామన్నారు. పేపర్లవారికి నోటీసు యివ్వలేదు. 10 రూపాయలవారిని మినహాయిస్తారనే అభిప్రాయమువున్నది. ఈ 10 రూపాయల విషయములో మీకు యింకోవిషయంచెప్పాలి. 1-10 పట్టాదార్లు ఎంతమందివున్నారు? 11 లక్షలమందిమీద వెయ్యబోతున్నారు. 37 లక్షల ఎకరాలభూమి మీకువచ్చేడబ్బు 2 లక్షల 80 వేలు మాత్రమే. కాబట్టి exemption ఇస్తే ప్రభుత్వానికి నష్టంలేదు. ప్రభుత్వానికి పెద్ద నష్టంవచ్చేది 1-10 కాదు. 10 నుండి 50 మొత్తానికి 5,26,000 పట్టాదార్లు వున్నారు. 27,74,000 ఎకరాలమీదవచ్చే assessment 92 లక్షలు వారివద్ద వసూలు 11,50,000 మీలెక్కల ప్రకారం Note on Castain Proposal అనేదానిలోవున్నది. కాబట్టి 25,35000/- కన్న ఎక్కువరావడానికి వీలు లేదు. రాజగోపాలాచారి మంత్రివర్గం రూ50/- శిస్తు వారిని మినహాయిస్తూ నిర్ణయంచేసేరు. ఇంతవరకైనా ఆధారముపొందకపోతే అన్యాయము రూ50 వరకు చెయ్యాలి, కనీసము రు 10/- అయినా మినహాయించేటట్లు ఆలోచన చెయ్యవలెను. దానికిమాత్రము ప్రజాభిప్రాయము వున్నది. కనుక యీ రూ 10/- శిస్తు మినహాయించవలయునని కోరుచున్నాను.

SRI B. SANKARAIAH:— అధ్యక్షా, ఇప్పుడుజరిగినచర్యను చూస్తే ప్రతిపక్ష సభ్యుల అభిప్రాయము ఏ విధముగానున్నదో స్పష్టముగా తెలుస్తుంది. అటువంటప్పుడు మంత్రిగారు ప్రతిపక్ష సభ్యులు పన్నులు వేయవద్దంటున్నారనడం న్యాయంకాదు. ఈ రోజున ఆంధ్రుల పంట విలువ ఏవిధముగా ఉన్నదో చూస్తే యిది అన్యాయమని తెలుస్తుంది. డెల్టా

గ్రామాలలో ఎకరాకు 200/- 1000/- ఆదాయము వచ్చేవాటికి 7/- 8/- మాగాణికి వసూలు చేస్తున్నారు. వెనుకబడిన మాగాణికి కొన్నిచోట్ల ఎకరానికి 10/- 13/- 20/- కూడా వసూలు చేస్తున్నారు. ఇప్పుడు యీవిధమైన సర్-ఛార్జీ వేసినప్పుడు ప్రభుత్వానికి ఎంత వస్తున్నదో పరిశీలన చెయ్యనేలేదు. ఈ ఆదాయముచాలక అవస్థలు పడుతున్నవారి మీదేపడుతుంది కనుక కనీసము 10/- వరకైనమినహాయింపు చెయ్యాలిఅని కాంగ్రెసువారే అంటున్నారు. కరాచి కాంగ్రెసునుండికూడా చిన్నచిన్న కమతాలమీద పన్ను తీసివెయ్యాలని చెప్పుతున్నారు. యీ సర్-ఛార్జి వెయ్యడము ఏవిధమైనన్యాయమో మంత్రిగారుచెప్పడములేదు. ఎంతసేపుచెప్పినను ప్రతిపక్ష సభ్యులు పన్నులు వెయ్యవద్దంటున్నారనడమే జరుగుతుంది, తక్కువ ఆదాయమువారిమీద ఎక్కువపన్నులు వేయడం జరుగుతుంది K. V. Ramanayya Naidu గారు, భార్యా పిల్లల పేర పదిమందియింట్లో వుంటే పదిమందిపేర పట్టాలు ఉంటాయన్నారు.

ఈ విధంగా ఎకరానికి 7, 8 రూపాయలు 10 రూపాయలు లోపల శిస్తు చెల్లిస్తూ, ఆశిస్తుకూడా 10 మందిపేర చెల్లిస్తూ యీ విధంగా surcharge ని తక్కువ చెల్లించడానికి ఏ విధంగా ఆయన మాట్లాడినటువంటి దానికి సరిపోతుందో యిక్కడున్నటువంటి వాళ్ళందరికి అర్థం అవుతుంది. 10 ఎకరాలు, 20 ఎకరాలు వున్నటువంటి రాయలసీమ ప్రాంతాలలో గాని నెల్లూరు మెట్ట ప్రాంతాలలోగాని, ఒకసంవత్సరం పండితే ఒకసంవత్సరం ఎండితే ఒక సంవత్సరం పండనికామంవున్నది. ఈ సంవత్సరం చాలా ప్రాంతాలలో ప్రభుత్వమే remission యియ్యాలిసిన పరిస్థితివచ్చింది. అటువంటి పరిస్థితులలో అటువంటివాళ్ళమీద కనీసమైనటువంటి మినహాయింపు కోరితే వాళ్ళందరుకూడా పన్నులు ఎక్కువ వేయవద్దంటున్నారు. అసలుపన్ను వద్దంటున్నారనిచెప్పి ఆరోపించడం అనేది న్యాయంకాదు. ఇప్పుడయినప్పటికికూడా మంత్రివర్గం మోయగలిగేటటువంటి వారిమీద మోయగలిగినంత వేయాలి. ఇప్పుడుఎక్కువవేయ వచ్చినటువంటివాళ్ళమీద ఇదివరకే అనేకప్రదేశాలలో పంటలవారిశిస్తులు వేసేటటువంటి పద్ధతికూడావున్నది. ఎందువల్ల పంటల వారి పెట్టాలి? చెఱకువేసినప్పుడు ఎకరానికి 100 రూపాయలు ఆదాయం వస్తుంది. అటువంటప్పుడు పన్ను ఎందుకు హెచ్చించకూడదు? ఆ విధంగా యిదివరకు పొగాకుమీద పన్ను హెచ్చించివున్నారు. చాలచోట్ల graded అనేది పెట్టినప్పటికీకూడా వున్నటువంటి వాళ్ళమీద యీ surcharge వల్ల చాలతక్కువగా పన్నుపడుతున్నది. 4, 5, వందల ఎకరాల ఆదాయంవచ్చి 10 రూపాయలశిస్తు చెల్లించేవారికి 10 రెండ్లు 20 అణాలు 1-4-0 పడితే అదే వెనుకబడినటువంటి ప్రాంతాలలో 10 రూపాయలు ఒక ఎకరంమీదనే పడుతుంది. రెండు సంవత్సరాలు పండకుండావుంటే ఒకసంవత్సరము మాత్రం పండవచ్చు. అటువంటి ప్రదేశాలలో ఎంతో అన్యాయం జరిగేదానికి

SRI B. SANKARAIAH] [3rd February 1956

వున్నది. ఇది కాంగ్రెసు తీర్మానాన్ని అనుసరించినప్పటికీకూడా మంత్రి వర్గం ప్రతిపాదించవాల్సినటువంటిది కాదు. ఈ విధంగా యిప్పటికయినా కనీసమైనటువంటి సవరణ. ఆఖరుకు 10 రూపాయలకైనా తగ్గించాలనేటటువంటి సవరణకూడా ఒప్పుకోకుండావుంటే ఏ సిద్ధాంతంమీద యిప్పుడు యీ పన్నులు తీసుకొనివేస్తున్నారు? కాంగ్రెసు తీర్మానం దీనికి విరుద్ధముగా వున్నది దేశంలో ప్రజాభిప్రాయము దీనికి విరుద్ధముగావున్నది. దీనిని మంత్రివర్గం ప్రజాభిప్రాయం అని చెబుతున్నారు. వాళ్లు అనుకున్న ప్రజాభిప్రాయం దేనినిబట్టి చెబుతున్నారు? మనకున్నవి 3 దిన పత్రికలు. ఈ 3 దిన పత్రికలుకూడా 10 రూపాయలు శిస్తుమీద surcharge వేయవద్దని చెప్పాయి. ప్రజాభిప్రాయం యిల్లా వుండగా రూపాయి శిస్తుకట్టే వాళ్ళందరికికూడా పన్ను వేస్తాంఅని చెప్పడం న్యాయంకాదు. ఈ విధంగా చిన్నచిన్న రైతులు కర్నూలుకు అనేక ప్రాంతాలనుండివచ్చి మేము యీ విధంగా remission లకోసం జరుపుతూవుంటే మాబోటి ఆదాయంరానటువంటి వాళ్ళమీద surcharge వేయడం ఏమిన్యాయం? ఎకరానికి 400, 500, వేయి రూపాయలు సంపాదించే వాళ్ళమీద అక్కడ యింకా ఎక్కువ ఎందుకు వేయకూడదు? అని అనేకమాట్లు యీ అసెంబ్లీలో తెలియజేశాము. ఇప్పడున్నటువంటి పన్నుల విధానం ఆంధ్రరాష్ట్రంలో చాలా అన్యాయంగా వున్నది. ఎకరానికి 400 వచ్చేదగ్గర 4-0-0 పన్ను వున్నది. 50 రూపాయలు, 20 రూపాయలు రానిచోటకూడా 13-0-0, 15-0-0, 20-0-0 పన్నులున్నాయి. దీనిని సవరించాలని చెప్పాము. కనీసం యీ surcharge వేసినప్పుడైనా రెండు మూడురకాలుగా వేయవచ్చు. వ్యాపారపంటలు పండే ప్రదేశం, డెల్టా ప్రదేశం non-delta ప్రదేశం మెట్ట ప్రదేశం అని విభజించి అక్కడ వచ్చేటటువంటి system మీద surcharge వేసినప్పుడు కొంతవరకైనా న్యాయంగా వుండేది. ఒక బస్తా రెండుబస్తాలు రాగులు, జొన్నలు పండేటటువంటి దానికి ఒకే రకమయినటువంటి surcharge వేసి చెఱకు పండేటటువంటి దానికే ఒకే రకమైనటువంటి surcharge వేయడం న్యాయంకాదు. ప్రభుత్వపక్షసభ్యులైనా ప్రజలకు యీ విధంగా వేయడం న్యాయముఅని చెప్పగలరా? పెన్నానది delta క్రింద మేమున్నాం. 300, 400, 500 ఎకరాలు గోపాలరెడ్డిగారికి భూములున్నాయి. చంద్రమౌళిగారికికూడా డెల్టాలోనే ఉండవచ్చు. డెల్టాగ్రామంలో ఎకరానికి ఎంతఆదాయం వస్తుందోకూడా తెలుసును. అందువల్ల ఎక్కడయితే ఆదాయం ఎక్కువ వస్తుందో అక్కడ సాధ్యమైనంత తక్కువగా పడేటట్టు యీ firka పద్ధతి పెట్టారు. మోపూరులో భూమివున్నది, బుచ్చిరెడ్డిపాలెంలో వున్నది. ఈ విధంగా వుండేటటువంటివాళ్లు firka firka విడదీసి ఎకరానికి 700, 800 ఆదాయం వచ్చేటటువంటివి తగ్గించి యీ విధంగా ఆదాయం చాలక కుటుంబం ఎక్కడికోపోయి కూలి చేసుకునేటటువంటి పరిస్థితులలో వున్నటువంటి వాళ్ళమీద surcharge వేయడంఅనేది చాలాఅన్యాయం.

ఇది ప్రభుత్వపక్షసభ్యులుకూడా నచ్చచెప్పేవిషయం కాదు. నేను delta ప్రాంతములలో ఎకరానికి 13 రూపాయలపన్ను, కనీసం 10 రూపాయల శిస్తు మీదనయినా surcharge తీసివేయకపోవడం చాలా అన్యాయం. ఇప్పటికయినా ముఖ్యమంత్రిగారు డెల్టా గ్రామాలలో చాలా ఆదాయం వచ్చేటటువంటి పరిస్థితులను స్వయంగా తెలిసికొని మాగాణిమీద పన్ను తగ్గించి యీ విధమైనటువంటి non-delta గ్రామాలలో 2, 3 సంవత్సరాలలో పీ బస్తీలకో పోయి కూలీచేసుకుంటూ రోజులు గడుపుకుంటూ యీ పంటమీదనే ఆధారపడి బ్రతకలేనటువంటి వాళ్ళమీద ప్రభుత్వం మళ్ళాపన్ను వేయడం అన్యాయం ఇప్పటికైనా యీ విధంగా సవరణ అంగీకరించాలని కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

SRI P. SATYANARAYANA:— అధ్యక్షా! ఈ పన్నుల విషయంలో యించుమించుగా సభ్యులందరూకూడా సిద్ధాంతరీత్యా అంగీకరించినవారే! కాకపోతే యీ gradation దగ్గర మాత్రమే అభిప్రాయభేదం వస్తున్నది. 30 రూపాయలలోపు వాళ్లకు శిస్తు మినహాయించినట్లయితే, 250 మించిన వాళ్లమీద, 500 మించిన వాళ్లమీద propose చేసినటువంటి షెడ్యూలు పెద్దది చేసినట్లయితె మొత్తం ప్రభుత్వం అనుకొన్నటువంటి మొత్తం అట్లాగే రాబట్టుకోవచ్చు. న్యాయం సాధింపబడుతుంది. ఆదాయం వస్తుంది. అనేటటువంటి ఉద్దేశంతో యిప్పుడు యీ సవరణలు చేయడం తటస్థించింది. అసలు యిదివరకు వున్నటువంటి land revenue సిస్టమే న్యాయసమ్మతమైనటువంటిదికాదు అందులో వున్నటువంటి principles అన్నీగూడా యిప్పటి ఆధునిక శాస్త్రజ్ఞులు పూర్తిగా out of date అని చెప్పారు. ఒక 500 రూపాయలు వ్యవసాయంమీద ఆదాయం సంపాదించేవాడు తనతోటి మరొక 500 రూపాయలు సంపాదించుతూవుండే వుద్యోగంలో వున్నా, వ్యాపారంలోవున్నా, యితర వృత్తిలోవున్నా, పరిశ్రమలోవున్నా వ్యవసాయదారునివలె పన్నుల భారం అతను యేమీ భరించడంలేదు. పరిశ్రమలు, వ్యాపారం మొదలైనటువంటి వృత్తులలో లేనటువంటి పన్నుల బారం యీ ఒక వ్యవసాయంలోనే వున్నటువంటివారికి మాత్రమే యింత పన్నుల భారం వుండటం అనేటటువంటిది కేవలం మన వెనుకబడిన తనానికి గుర్తేకాని అంతకంటె మరేమీకాదు. న్యాయంగా పన్నులను యెవరైతే భరించగలరో వారిమీద మాత్రమే వేయవలెను అనేటటువంటి తీర్మానం న్యాయమైనటువంటి సూత్రం. దానిని అన్నివిషయాలలోనూ అంగీకరించారు. అందుచేతనే Income-tax లో 4,000 రూపాయల ఆదాయము గలవారిని exempt చేసి ఆపైన మళ్లీ రూ. 1,50,000 ఆదాయం వచ్చినట్లయితే రూ. 1-12-0 పన్నువేసి ఆపైన 5 percent వరకు surcharge వేయడం చేశారు. అందుచేత land revenue కి ఒక principle మిగతా అన్నింటికీ మరొక principle యీ రకం అయినటువంటి వ్యత్యాసం ఎంతమాత్రం

సబబుగాలేదని యిటీవల అధునిక శాస్త్రజ్ఞులంతా చెప్పారు. క్రమంగా యీ పద్ధతిలోకి రావలసివుంటుందని Taxation Enquiry Committee Report లో కూడా చెప్పబడివున్నది. ఈనాడే land revenue పూర్తిగా రద్దుచేయడం అసాధ్యమైనప్పటికీ కొత్త సిద్ధాంతంలో వున్నట్టి హంశాలను యిప్పటినుంచీకూడా మనం ప్రవేశపెట్టకతీరదని అందుకోసమేయీ cess లు, అందుకోసమే agricultural income-tax లు అనిగూడా Taxation Enquiry Committee వారు చెప్పివున్నారు.

అందుచేత 10 రూపాయలు లోపుగా పన్ను చెల్లించేటటువంటి రైతుల విషయంలోగూడా యిప్పుడు ధరలు బాగా పడిపోయినాయి కాబట్టి యిప్పుడు యీ యెక్కువపన్ను వేయగూడదనే వాదనగూడా కొందరు చెప్పుతున్నారు. ధరలు పడిపోయినాయనే విషయం కేవలం చిన్న రైతులకు సంబంధించినదే కాని, బాగా పెద్దరైతులకు సంబంధించినదికాదు. Tax సంబంధించినంత వరకూ ధరలు పడిపోతూ వున్నటువంటి సమయంలో ప్రభుత్వం ఆదాయం కోసము యెవరిమీద యెటుల పన్నువేయాలనే అంశమువేరు. ఏదో రెండవ పంచవర్ష ప్రణాళికలో బ్రహ్మాండమైన పథకాలు మనము తయారు చేశాము. వీనికోసము దేశములో పన్నులు వేయాలనేటటువంటి విషయము రెండవ అంశము. ఈ రెండవ పంచవర్ష ప్రణాళికలోకూడా చాలమట్టుకు Socialistic Pattern గా తయారు కావాలని మనము అంటున్నాము కనుకనే 5 వందల రూపాయలకు మించినవారిపైన పన్నువేయడం యెంతఅవసరమో 50 రూపాయలలోగా వుండేటటువంటి వారిమీద పన్ను తగ్గించడముగూడా అంతే అవసరమైవుంటుంది. అందుచేత యిపుడు కనీసము యీ 30 రూపాయలులోపు పన్ను చెల్లించేవారిని మినహాయించి రెండువందలు అంతకు పైన చెల్లించెవారిపైన surcharge కనుక పెంచినట్లయితే ప్రభుత్వం అనుకున్నటువంటి అంకెను సరిపెట్టి ఆదాయము ప్రభుత్వానికి చేగూర్చవచ్చును. ఆవిధంగా చేసినట్లైతే దేశములో, సమాజములో కొంతవరకు న్యాయము సాధించినవారము ఔతాము.

THE HON. SRI K. CHANDRAMOULI:— నేను ఒకటి ఒప్పుకున్నానండి. దీనిని వెంకటేశ్వర్లుగారుగూడా ఒప్పుకుంటారు అనుకుంటాను—చిన్న వాండ్లు కానివ్వండి పెద్ద వాండ్లు కానివ్వండి అందరి మీద కాస్తో కూస్తో పన్ను వుండాలనేటటువంటిది అసలు సిద్ధాంతము. అందువల్ల యీ సవరణ మూలసిద్ధాంతానికి విరుద్ధము. అసలు యిది అభివృద్ధికరమైన విధానానికి విరుద్ధము కాబట్టి యీ సవరణను ఆమోదించగూడదని కోరుతున్నాను.

3rd February 1956]

SRI PILLALAMARRI VENKATESWARLU:— అధ్యక్షా! On a point of information, మేము మాటిమాటికి అసలు పన్నులు వేయవద్దంటున్నామనీ, ఇపుడు యెవరిమీద పన్నులులేవని యిపుడే పన్నులువేయడం ప్రారంభిస్తామని మంత్రిగారు అంటున్నారు. ఈ పన్నులు కాస్తో కూస్తో ప్రతివాడు చెల్లిస్తునాడు. ఇపుడు యీ పన్ను చెల్లిస్తున్నారు. ఎక్కువగా surcharge వేస్తున్నాము. కాని వేసేటపుడు యేదో కొంత consideration చూపండని చెప్పుతున్నాము. అంతేకాదు అసలు పన్నులే లేవని యేదో క్రొత్తగా వేయడం ప్రారంభించామని, మేము పన్నులు వేయ వద్దు అంటున్నామని అంటున్నారు. ఈ రోజున పన్నులు వేయాలంటు న్నాము. 5 వందల పైవాండ్లమీద slab increase చేయాలంటున్నాము. వీరే తగ్గించారు. ముందున్న ప్రభుత్వము ముప్పావల పెట్టితే వీరే అర్ధ రూపాయ చేశారు.

THE HON. SRI K CHANDRAMOULI:— ఒకటి quote చేస్తూ, యింకొకటి quote చేస్తామంటే లాభములేదు. ఒకసారి 10 రూపాయలకు తగ్గించాలంటారు. ఒకసారి 30 రూపాయలకు పరిమితము పెట్టాలంటారు. ప్రస్తుతమున్న ప్రభుత్వముయొక్క విధానము మూలసూత్రము యిది. అందువల్ల ఆ సూత్రము ప్రకారం దీనిని ఆమోదించింది.

MR. SPEAKER:—Then I shall start from the exemption limit of Rs. 50.

SRI G. NAGESWARA RAO:—Sir, I beg to move:

"That in item 1 of clause 3 substitute the figure 'Rs. 50' for the figure 'Re. 1'."

The amendment was duly seconded.

The amendment was put to vote and lost.

MR. SPEAKER:—Then comes the amendment of Sri Venkateswarlu to raise the exemption limit to Rs. 30. That is what his amendment is in effect.

SRI PILLALAMARRI VENKATESWARLU:—Sir, I beg to move:

"That in item 1 of clause 3 substitute the figure 'Rs. 30' for the figure 'Re. 1'."

SRI PILLALAMARRI VENKATESWARLU]

ఇది చాల ముఖ్యమైంది కనుక మేము మంత్రివర్గ దృష్టికి తెస్తున్నాము. 30 రూపాయలులోపు కట్టేవాండ్లకు మినహాయించమని. 30 రూపాయలు అంటే మాగాణి ప్రాంతములో సుమారు రెండు ఎకరాలు మాత్రమే. మెట్ట తాలూకాలలో 10 ఎకరాల లోపు.

THE HON. SRI K. CHANDRAMOULI:—మెట్ట తాలూకాలలో వెంకటేశ్వర్లుగారికి information యిస్తాను. నాల్గణాలు వున్నది, 8 అణాలు వున్నది, 1 రూపాయ వున్నది, 1½ రూపాయ వున్నది, రెండు, మూడు, నాలుగు రూపాయలుకూడా వున్నది. కాబట్టి grades వున్నాయి.

SRI PILLALAMARRI VENKATESWARLU:—మేము ఈ information అంతా వారు యిచ్చిన పుస్తకాలలో చదువుకొన్నాము. దానిలో మూడు అణాల దగ్గరనుంచికూడావుంది. అదంతా సరే. అదికాదు. Average తీసుకొని చెప్పుతున్నాము. Exceptional cases వుంటే చూచుకుందాము. దీనితోబాటు average fix చేస్తామంటే అది మీరు ఒప్పుకోడానికి సిద్ధంగావుంటే మిగిలిన compromise కు మేము సిద్ధము. Average కూడా fix చేస్తాము. పోనీ, ఒక ఎకరానో, 2 ఎకరాలో, 3 ఎకరాలో, 5 ఎకరాలో మెట్టఒప్పుకోండి. ఒకఎకరముమాగాణి ఒప్పుకోండి.

THE HON. SRI K. CHANDRAMOULI:— వ్యాపారము కాదు.

SRI PILLALAMARRI VENKATESWARLU:—వ్యాపారముకాదు. వ్యవహారము.

The amendment was duly seconded.

The amendment was put to vote and declared lost. Sri Pillalamarri Venkateswarlu demanded a poll. Voting by counting of heads was taken. Ayes 15 and Noes 75.

The amendment was lost.

MR. SPEAKER:—Then we come to the amendment to raise the exemption limit to Rs. 10.

3rd February 1956]

SRI A. VENKATRAMA RAJU:—Sir, I beg to move:

"That in item 1 of clause 3 for the figure 'Re. 1' substitute the figure 'Rs. 10'."

The amendment was duly seconded.

The amendment was put to vote and declared lost. Sri Pillalamarri Venkateswarlu demanded a poll and the House divided thus:

*Noes.*

1. Hon. Sri B. Gopala Reddi.
2. Hon. Sri K. Chandramouli.
3. Sri P. Ranga Reddy.
4. Sri Vijayabhaskara Reddi.
5. Sri Kalluru Subba Rao.
6. Srimathi Ammanna Raja.
7. Srimathi N. Venkataratnam.
8. Srimathi B. Rukmini Devi.
9. Sri M. Bapaiah Chowdary.
10. Sri P. Bapayya.
11. Sri P. Basi Reddi.
12. Hon. Sri D. Sanjivayya.
13. Hon. Sri A. B. Nageswara Rao.
14. Sri K. Brahmananda Reddi.
15. Sri S. Brahmayya.
16. Sri N. Chenchurama Naidu.
17. Sri N. P. Chengalraya Naidu.
18. Sri Chitambara Reddi.
19. Sri V. Gopalakrishna.
20. Sri T. Gopalakrishnayya Gupta.
21. Sri S. B. P. Pattabhi Rama Rao.
22. Sri P. Thimma Reddi.
23. Sri N. Govindarajulu.
24. Sri P. Gunnayya.
25. Sri P. Gurraju.
26. Sri T. Jiyyardas.
27. Sri P. Kodandaramayya.
28. Sri Divi Kondiah Chowdary.
29. Sri K. V. Krishnavatharam.
30. Sri Raja Krishnam Raja Bahadur.

31. Sri L. Lakshmana Dass.
32. Sri T. Lakshminarayana Reddi.
33. Sri N. K. Lingam.
34. Sri Mahaboob Ali Khan.
35. Sri Sanda Narayanappa.
36. Sri P. Parthasarathi.
37. Sri D. Perumallu.
38. Sri M. Pothu Raju.
39. Sri Kottapalli Punnayya.
40. Sri M. Rajeswara Rao.
41. Sri Rajaram.
42. Sri D. Ramabrahmam.
43. Sri Raja K. Ramachandra Raju
44. Sri P. Ramacharlu.
45. Sri M. Rangayya.
46. Sri Rathnam.
47. Sri Reddi Kamayya.
48. Sri K. Santhappa.
49. Sri K. Appa Rao.
50. Sri Raja Sagi Suryanarayana Raju.
51. Sri P. Sreeramulu.
52. Sri N. Srinivasa Rao.
53. Sri A. C. Subba Reddi.
54. Sri Shaik Moula Saheb.
55. Sri Challa Subbarayudu.
56. Sri C. P. Thimma Reddi.
57. Sri T. Veeraraghavulu.
58. Sri K. Venkatramanayya.
59. Sri A. Venkatramaiah.
60. Sri G. Venkata Reddi.
61. Sri P. Venkatasubbaiah.
62. Sri A. Lakshmunaidu.
63. Sri R. Latchapatrudu.
64. Sri V. Kodandarami Reddi.
65. Sri Reddi Jagannadham.
66. Sri Kasim Venkata Reddi.
67. Sri M. Matcharaju.

*Ayes.*

1. Sri Vavilala Gopalakrishnayya.
2. Sri G. Rami Reddi.
3. Sri P. Narasimhappa Rao.

4. Sri P. Suryanarayana.
5. Sri S. Ranganatha Mudaliar.
6. Sri B. Adinarayana.
7. Sri G. Suryanarayana.
8. Sri Pillalamarri Venkateswarlu.
9. Sri S. Vemayya.
10. Sri G. Yellamanda Reddi.
11. Sri D. V. Subba Rao.
12. Sri B. Sankarayya.
13. Sri V. Visweswara Rao.
14. Sri P. Satyanarayana.
15. Sri S. Kasi Reddi.
16. Sri S. Seetharamayya.
17. Sri Mahammad Tahseel.
18. Sri M. Nagi Reddi.
19. Sri G. Ramunaidu.

Ayes 19, Noes 67. The amendment was lost.

MR. SPEAKER:—I shall now put item I to the vote of the House. The question is:

Where the amount of land revenue payable is Re. 1 or less—Nil.

The motion was carried.

MR. SPEAKER:—Items 2 and 3 of the table are now before the House for discussion.

There is an amendment in the name of Sri G. Nageswara Rao to fix a rate of two annas where the amount of land revenue payable exceeds Rs. 50 but does not exceed Rs. 100. Similarly there are amendments to fix a rate of six annas in the rupee where the amount of land revenue payable exceeds Rs. 250 but does not exceed Rs. 500 and twelve annas in the rupee on the entire land revenue payable where the amount of land revenue payable exceeds Rs. 500. As these seek to enhance the tax, they are not admissible. If there are any amendments, Hon. Members may move or else I will put the clause to vote.

SRI PILLALAMARRI VENKATESWARLU:—మా amendments అన్నీ move చేస్తున్నాము.

MR. SPEAKER:—Such of you who want to move your amendments may move. You must be specific about the amendments.

Item 2 of the table was put and carried.

SRI M. NAGI REDDI:—Sir, I move:

| | |
|---|---|
| " Where the amount of land revenue payable exceeds Rs. 10 but does not exceed Rs. 10 . | One anna in the rupee on the entire land Revenue payable. " |

MR. SPEAKER:—You are increasing the tax.

SRI M. NAGI REDDI:—In the Bill it is 'two annas for Rs. 10 to Rs. 100 whereas my amendment is 'one anna for Rs. 30 to Rs. 100'. Inasmuch as item 2 of the table is carried, my amendment would be 'one anna in the rupee for Rs. 10 to Rs. 100'.

The amendment was duly seconded.

MR. SPEAKER:—So, I will put the amendment of Sri M. Nagi Reddi to vote. The question is:

| | |
|---|---|
| "Where the amount of land revenue payable exceeds Re. 1, but does not exceed Rs. 00/. | One anna in the rupee on the entire land revenue payable. |

The amendment was lost.

SRI PILLALAMARRI VENKATESWARLU:—Sir, I move:

| | |
|---|---|
| "Where the amount of land revenue payable exceeds Rs. 100, but does not exceed Rs. 250. | Two annas in the rupee on the entire land revenue payable." |

The amendment was duly seconded.

MR. SPEAKER:—The question is:

| | |
|---|---|
| "Where the amount of land revenue payable exceeds Rs. 100, but does not exceed Rs. 250/. | Two annas in the rupee on the entire land revenue payable." |

The amendment was lost.

3rd February 1956]

SRI PILLALAMARRI VENKATESWARLU:— మా amendment పంపించిన తరువాత, వాటిని గవర్నరుగారికి పంపి వారికేమైనా అభ్యంతరము వున్నదేమో తెలుసుకుంటే బాగుంటుందేమోఅని అనుకుంటున్నాను.

MR. SPEAKER:—We have not been doing it till now.

SRI PILLALAMARRI VENKATESWARLU:—But we have to think over it, Sir.

MR. SPEAKER:—The interval is too short. Let us put a rule to that effect. Otherwise we will not be compelled to do it.

THE HON. SRI K. CHANDRAMOULI:—There is one amendment to take more than half as one. If the surcharge is more than Re. 0-8-0 we will take it as one rupee and there is no exemption for surcharge of less than Re 0-8-0. We accept the amendment.

Item 3 of the table was put and carried.

Items 4 and 5 of the table were put and carried.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—అధ్యక్షా! యీ table మీద రేటులను హెచ్చించాలని సవరణలు వున్నాయి.

MR. SPEAKER:—All enhancements are ruled out because we cannot do it without the permission of the Governor. All amendments which seek for increase of surcharge are not permissible under the rules and the Constitution.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— మేము పన్నులకు వ్యతిరేకిస్తున్నామంటున్నారు. ఎప్పుడు వ్యతిరేకిస్తున్నామని కాదు. మోయగలిగినవాళ్లమీద ఇంకా ఎక్కువ వేయడానికికూడ సిద్ధంగా వున్నాము. కాని మీరేమో మోయగలిగినవాళ్ళను విడిచిపెట్టి మోయలేనివాళ్ళమీద వేస్తున్నారు. అందువల్ల మోయగలిగినవాళ్ళను దృష్టిలో ఉంచుకొని మేము enhancement కోరాము. ఇక ముందైనా సరే వాళ్ళమీద మీరు ఎక్కువ వేయడానికి సవరణ తీసుకొనివస్తే మా వోటు తప్పకుండా మీకు వస్తుంది.

MR. SPEAKER:—I need not put the inadmissible amendments before the House at all because I will be wasting the precious time of the House.

SRI M. NAGI REDDI:—Sir, I move:

"For the words 'in any revenue firka' in clause 3, substitute the following:

'or by his family members and minor brothers in any part of Andhra State."

ఈ సవరణ యొక్క ఉద్దేశం చెబుతాను. "By him" అనడంలో ఒకరి పేరిట ఉన్న భూములు మాత్రము దీనిక్రింద వస్తాయి. ఇప్పటికే ఈ భూసంస్కరణలు వస్తాయని లేకపోతే ఇలాంటి పన్నులు surcharges పన్నులు వస్తాయనే ఉద్దేశం తోటి పెద్ద పెద్ద భూస్వాములు తమభూములను తమ భార్యా, మైనరు అన్నదమ్ముల పేరట పెడుతూ ఈ surcharge నుంచి తప్పించుకోడానికి ప్రయత్నాలు జరిగాయి. కనుక అయ్యన కుటుంబమైనటువంటి భార్యా, అన్నదమ్ములు వీళ్ళందరి పేరట వున్నటువంటి భూమిని మొత్తంగా లెక్కవేసుకొని, దానిమిద వేయవలసినటువంటి surcharge వేయకపోతే, ఏ పది లేక వంద రూపాయలో అలోపల శిస్తు క్రిందకు తీసుకొనివచ్చి, ఒకఅణా, రెండు అణాలుచొప్పున surcharge కట్టడంతప్పితే, నాలుగణాలు, ఎనిమిది అణాలు surcharge నుంచి తప్పుకోడానికి అవకాశాలు వుంటాయి. అంతేకాక, ఈ భూస్వాములు, పెద్ద పెద్ద వాళ్ళందరికి భూములు ఒక firka లోనేగాక, జిల్లా వ్యాపితంగా కూడ ఉన్నాయి. అనేక మందికి రాష్ట్రవ్యాపితంగా కూడ అనేక జిల్లాలలో ఆ విధంగా వున్నాయి.

THE HON. DR. B. GOPALA REDDI:—తెలంగాణాలోకూడ ఉన్నాయా?

SRI M. NAGI REDDI:— తెలంగాణాలో మనము యిప్పుడు వేయడానికి వీలులేదు. రేపు విశాలాంధ్ర వస్తే ఎలాగు వేస్తారు. ఇప్పుడు మన ఆంధ్రరాష్ట్రమునకు సంబంధించి వేస్తున్నాము. కాబట్టి రాష్ట్రములో ఏ జిల్లాలో ఎక్కడ వున్నప్పటికికూడాను వాటన్నింటిని కలుపుకొని దానిమీద surcharge పడేటట్లు చేయాలనేది ప్రధానమైన amendment అందులో ప్రధానంగా గోపాలరెడ్డిగారు, చంద్రమౌళిగారు పన్నులు వేయాలి, ఎక్కువ డబ్బు రావాలి అంటున్నారు గనుకను మేము చెప్పేటటువంటి సూచనవల్ల ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయము గూడ వస్తుందిగనుకను మా సవరణను ప్రభుత్వ పక్ష సభ్యుల, మంత్రివర్గము గూడ సంతోషంగా స్వీకరిస్తారని ఆశిస్తున్నాము.

(The amendment was duly seconded.)

3rd February 1956]

SRI PILLALAMARRI VENKATESWARLU:— అధ్యక్షా! ఇది revenue firka వరకే limit చేస్తే guarantee గా పెద్దపెద్ద భూస్వాములు దీంట్లోనుంచి తప్పించుకొని lower limits కు వచ్చేటటువంటి ప్రమాదము వున్నది మీరు దీంట్లో వేసినపన్ను అంతా రావాలి అనే వుద్దేశము మీకు నిజంగా వున్నట్లయితే, అతని భూమి అంతటికి tax వేయాలని మీకు వున్నట్లయితే, తప్పకుండా దీనిని సవరణ చేయవలసిన అవసరమున్నది. ఎంతమందికి ఈ విధంగా ఒక్క revenue firka లోనే కాకుండా, 2, 3, 4, 5 తాలూకాల వ్యాప్తంగా భూములున్నాయో మీకు తెలుసు. తెలిసిగూడ దీనిని revenue firka కు ఎందుకు limit చేశారు. నేను motives ఆపాదించడంలేదు. ఆ వుద్దేశం నాకులేదు. కాని మీరు ఇదే విధంగా వుంచితే మీకు రావలసిన పన్ను రాదు. ఈ సవరణవల్ల administrative difficulties గూడ వుండవు. రాష్ట్ర వ్యాప్తతంగా వుండేవి చూస్తే మొత్తం ఒక వంద వుంటాయేమో తాలూకాల వ్యాప్తితంగా అయితే 5, 6 వందలు వుంటాయేమో అంతే. దీనికి ప్రత్యేకంగా establishment గూడ అక్కరలేదు. యివి కరణాలదగ్గరనుంచి పంపిస్తారు. అక్కడ కూర్చొని list వేసి పదిమంది పేర్లు వ్రాయడానికి establishment ఎందుకంటాను. ఈరోజున అవిధంగా భూములు వుండేవాళ్ళు కొంతమంది వున్నారు. నాకు వారి పేర్లుకూడ బాగాతెలుసు. వాళ్ళకు ఇప్పుడున్న ప్రకారము tax తక్కువగా పడేటటువంటి ప్రమాదమున్నదని మరచిపోకూడదు. కనుక ఈ సవరణ ఎంతయినా అవసరమని చెబుతున్నాము. దీనివల్ల establishment ఎక్కువకాదు, complications కూడ ఏమివుండవు. యిది legal గా చెల్లుతుందో, లేదో pleaders ను అడగండి. State మొత్తంమీద అనేదానికి రెవిన్యూ ఫిర్కాకున్నూ legal గా ఏమి difference వుండదు. ఇక administrative difficulties అంటారా. ఒక revenue firka లో వుంటె మహా వందో, రెండు వందలు గ్రామాలు వుంటాయనుకుంటాను రెండువందల గ్రామాలనుంచి మీకు lists రావాలి. ఇప్పుడు మీరు వందలాది గ్రామాలనుంచి అంచనాలు తయారుచేస్తున్నారు. అలాంటప్పుడు మీకు ఇతర firkas నుంచి వచ్చేవి ఎన్ని వుంటాయి. మొత్తానికి కొన్నే వుంటాయి. కనుక మీరు ఇప్పుడు ఈ firka limit పెట్టిందిచూస్తే కొద్దిమంది escape అయ్యేదానికే మీరు అవకాశము ఇస్తున్నారుతప్ప మరేమిలేదు. బుద్ధిపూర్వకంగా కొంతమందిని దృష్టిలో పెట్టుకొని ఈ విధంగా చేస్తున్నారని నేను చెప్పను. అట్లా నేను చెప్పడంలేదు. కాని దానికి ఆశ్చర్యపడవలసిన అవసరంలేదు. ఈ రోజున కృష్ణాజిల్లాలో చూసినట్లయితే, తాలూకాల వ్యాప్తంగా భూములు వున్నటువంటివారు చాలమంది వున్నారు. అలాంటప్పుడు వారందరిమీద సరిగా tax పడకుండా వారిని ఎందుకు allow చేయాలి? కనుక ఈ విషయాన్ని చాలా serious గా ఆలోచించండి. ఈ నాడు తాలూకాల వ్యాప్తంగానే కాకుండా రాష్ట్ర వ్యాపితంగా కూడ

SRI PILLALAMARRI VENKATESWARLU]
భూములున్నవారు, నాకు తెలుసు మా యింటి ప్రక్కనే ఉన్న అతనికి తూర్పు గోదావరి జిల్లాలో ఉన్నాయి. విశాఖపట్టణం జిల్లాలో వున్నాయి. వేలకొలది రూపాయలు ఆదాయము వస్తుంది. అటువంటి అతనికి పన్ను ఎగగొట్టడానికి అవకాశమిస్తున్నారు. చిన్న చిన్నవాళ్ళకు ఈ అవకాశము లేకుండా వున్నది. మీరు ఏ చట్టము చేసినా, ఇదేవిధముగా చేస్తున్నారు. చిన్న చిన్నవాళ్ళు తప్పక పన్ను చెల్లించేటట్లు చూస్తారు. పెద్ద పెద్దవాళ్ళు ఎగగొట్టితే మీరేమి చేయలేరు. వారిని మీరు పట్టుకోలేరు. అయితే తత్ఫలితాలను కూడ మీరు ఆలోచించండని చెప్పుతున్నాను. అందరు తప్పకుండా పన్ను చెల్లించాలని మీ ఉద్దేశమయితే ఒక్క firka ను ఎందుకు limit గా పెట్టారు. firka పెట్టినవాళ్ళు తాలూకా ఎందుకు పెట్టకూడదు. కైకలూరు దివి తాలూకాలు ఇవన్నీ వరుసగా వున్నాయే. అక్కడ వేల కొలది ఎకరాలు స్వాధీనం చేసుకొని కూర్చున్నారే. అవన్నీ తీసుకోడానికి మీచేతకాదు సరికదా కనీసం వారిమీద పన్ను అయినా పడకుండా వాళ్ళను కాపాడడానికా మీరు ఇది తీసుకువచ్చారు. కనుక ఈ amendment ను గనుక accept చేయకపోతే, మేము దీనిని strong గా protest చేస్తాము.

SRI S. K. V. KRISHNAVATHARAM:— ఇప్పుడు మూడవ క్లాజులో మూడవ సబుక్లాజును గురించి చర్చ జరుగుచున్నది. యిందులో ఏమి వున్నదంటే,

MR. SPEAKER:—It is not correct.

SRI S. K. V. KRISHNAVATHARAM:—Sub-clause లోని 2 వ explanation గురించి నేను మాటాడుచున్నాను.

MR. SPEAKER:—We have not yet come to the explanation. We are in the main clause itself. "Lands held by the Pattadar himself or in the name of his family members or in the whole State".

SRI S. K. V. KRISHNAVATHARAM:— ఇప్పుడు యిందులో దీనివల్ల "Revenue Firka" అనడమువల్ల చాలా చిక్కులు వస్తాయి. అసలు principle of graded surcharge అనే దానికి భిన్నం జరుగుతుందని చెబుతున్నాను. కారణమేమిటంటే, ఒక్క జిల్లాలలోనే చాలా ఫిర్కాలలో ఒకే వ్యక్తికి ఆస్తి వుండవచ్చు, కాకపోతే అనేక జిల్లాలలో వుండవచ్చు. అలాంటప్పుడు ప్రతి ఫిర్కాలోనూ వుండే ఆస్తియొక్క వివరాలను గురించి ఆ వ్యక్తి declaration యిస్తూంటే; ఆ మొత్తముమీదనే విడివిడిగా surcharge కట్టినట్లైతే అది graded Surcharge క్రిందకురాదు. ఆ విధంగా కట్టటట్లైతే, ప్రభుత్వానికివచ్చే రెవిన్యూ

SRI S. VEMAYYA] [3rd February 1956

లోకూడ నష్టము వస్తుంది. ఉదాహరణకు ఏ అనే ఫిర్కాలో ఒక వ్యక్తి నూరు రూపాయలు శిస్తు చెల్లిస్తూ వుంటాడు. అదే వ్యక్తి యింకొక ఫిర్కాలో యింకొక నూరు రూపాయలు చెల్లిస్తూ వుంటాడు. ఆ విధంగా ఫిర్కాలో వుండే ఆస్తికి వేరే వేరే శిస్తు విడి విడిగా నూరేసి రూపాయల ప్రకారము చెల్లిస్తే, ఏ ఫిర్కాకు ఆ ఫిర్కాలో కట్టె శిస్తు ఒక యూనిటు క్రింద శిస్తు చెల్లిస్తాడు. అసలు graded surcharge అనే principle వున్నప్పుడు మొత్తము చేర్చి కట్టినట్లైతే, ఎక్కువగా కట్టవలసివుంటుంది. విడి విడిగా కట్టినట్లైతే తగ్గిపోతుంది. State మొత్తముమీద ఒక్కొక్క వ్యక్తికి యీ నాల్గవ క్లాజు ప్రకారము యిప్పుడు వున్నట్లుగా వుంచండి. తరువాత ఏమి జరిగినప్పటికినీ, ప్రస్తుతము యీ నాల్గవ క్లాజు ప్రకారము యథాతథంగా వుంటుందని మనము ఆలోచించుకున్నప్పుడు, యీ విధమైన declaration యిచ్చినపుడు యీ declaration ద్వారా స్టేటులో ఆ వ్యక్తికి ఎక్కడెక్కడ ఆస్తివున్నదో తెలుసుకో వచ్చు శిస్తు కూడ వసూలు అవుతుంది. Declaration యిచ్చే బాధ్యత ఆ వ్యక్తి మీదనే పెట్టవచ్చును. (Interruption) అది నాల్గవ క్లాజును గురించి చర్చవచ్చినప్పుడు అది మార్చుకోవచ్చు] కాని ఏదిఎలావున్నప్పటికినీ యిప్పుడు ఆ ఫిర్కాలోవున్న ఆస్తిని ఒక యూనిటు క్రింద తీసుకొని, శిస్తు వసూలుచేస్తే, అప్పుడు ఇది graded surcharge అనే principle కు విరుద్ధముగా వుంటుంది.

MR. SPEAKER:—It leads to so many other consequential amendments.

SRI S. K. V. KRISHNAVATHARAM:—That is why it is very important to examine this aspect of the question even now.

MR. SPEAKER:—The question arises which shall be the taxing agency, the Revenue Inspector or the Tahsildar or the Collector or the Board of Revenue.

SRI S. K. V. KRISHNAVATHARAM:—No doubt I realise it. That is why it becomes necessary to examine this aspect even now.

ఇప్పుడు ఒక Revenue firka లో ఎంత అయితే ఆస్తి వుంటుందో, దానిమీద కట్టేశిస్తును basis గాతీసుకొని surcharge వసూలు చేయాలని చెబుతున్నారు.

MR SPEAKER:—It is for the whole State.

SRI S. K. V. KRISHNAVATHARAM:—ఒకే firka లో నాలుగు అయిదుచోట్ల ఆస్తివుంటే, అప్పుడు విడివిడిగా declaration యివ్వ డము జరుగుతూవుంటుంది. అలాంటప్పుడు విడివిడిగానే శిస్తులు వసూలు చేయడం, surcharge వసూలు చేయడం జరుగుతుంది. కాబట్టి ఏ వ్యక్తి కైనా ఆస్తి ఎక్కడైనా సరే, మొత్తము ఎంతవుంటుందో, అంతా ascertain చేసి, ఆ మొత్తము భూమి యింత అని తేల్చుకుని, అప్పుడు అది 500 రూపా యల శిస్తుకు పైగావుంటే, దానికి యీ graded surcharge వేయవలసి వుంటుంది. అది State కు లాభము. పైగా principle కు విరుద్ధము కాదు.

MR. SPEAKER.—The Hon. Minister will explain the position.

THE HON. SRI K. CHANDRAMOULI:—ఒక్కొక్క ఫిర్కా లో వుండే ఆస్తిని వేరువేరుగా తీసుకునే దానికన్న State wideగా తీసు కుంటే, ఎక్కువ సౌకర్యముగా వుంటుందని, అది ఎక్కువ లాభకరముగా వుంటుందని చెబుతున్నారు. ఒక పట్టాదారుకు అనేక గ్రామాలలో భూమి వున్నప్పుడు, ఒక్కొక్క ఫిర్కాలో ఆస్తిని ఒక్కొక్క యూనిటుగా తీసు కొన్నప్పుడు, ఆ ఫిర్కాలోవున్న భూమిమీద ఎంత శిస్తుచెల్లిస్తున్నారో, అపన్ను మీదనే graded surcharge పడుతున్నది. కాని రెండవ ఫిర్కాలో వుండే దానిమీద పడదనికాదు. ఇంకొక ఫిర్కాలో భూమివుంటె దానిమీదకూడ వేరే పడుతుంది. కాని దీన్ని Statewideగా తీసుకుంటే, advantages వున్నవి, disadvantages వున్నవికూడ. ఒక్కొక్క ఫిర్కా ప్రకారము వేరే తీసుకుంటేగూడా advantages, disadvantages రెండూ వుంటవి. కాని యిప్పుడు యీ బిల్లు ఒక్క సంవత్సరమునకు మాత్రమే, అదిగూడ తాత్కాలికము అని అంటున్నాము గదా!

అందువల్ల ప్రజలకు రైతులకు ఎవ్వరికిగూడ ఎలాంటి యిబ్బందులు లేకుండా పరిపాలనములో సుళువుగా వుండటానికి యీ విధముగా ప్రస్తుతా నికి పెట్టాము. Statewide గా పెట్టినట్లయితే, చాలా చిక్కులు వస్తాయి. Administrative గా కూడా చాలా inconvenient గా వుంటుందని, ఆ విధంగా మొదటిసారిగా Statewide గా పెట్టలేదు. Statewide గా పెట్టితే దానికి కొంత additional establishment పెట్టవలసి వస్తుందని ఆలోచించాము. అందువల్ల ప్రస్తుతమునకు యిది తాత్కాలికము అంటు న్నాము. ఇది ఏవిధంగా పనిచేస్తుందో చూచుకొని, advantages, disadvantages, రైతులకు యిబ్బందులు, యింకా యితర విషయాలు అన్నీచూచుకోవచ్చు. ఇప్పుడు యీ విధంగా పెట్టినందువల్ల State కు వచ్చే పెద్ద నష్టము మేమి వుండదు. రెవిన్యూగూడ తగ్గేదికాదు. పెద్ద వారిమీద పడకుండా పోయేదిగూడ యేమిలేదు. అందువల్ల యిప్పుడు సభ్యులు లేవదీసిన point అనవసరమని అంటున్నాను.

3rd February 1956]

SRI M. BAPAYYA CHOWDARY:— అధ్యక్షా, ఇప్పుడు ఫిర్కావారీగా surcharge విధించటానికి కారణములు మంత్రిగారు విశదీకరించారు. నాగిరెడ్డిగారి సవరణలో "by him or any member of his family" అని మార్చమని అంటున్నారు. దాన్నిబట్టి ఏమి జరుగుతుందంటె bonafide transactions కూడ యిందులోకి తీసుకొనివచ్చి, అవి bonafide transactions కావు అని చెప్పటానికికూడ వీలుఅవుతుంది. Family అనేదిచాల loose term అవుతుంది. అంతేకాకుండా హిందూలాకు వ్యతిరేకము అయి, యీయాక్టులోని యీ సెక్షను ultravires కావచ్చు. అందువల్ల ప్రస్తుతానికి యీ సవరణలోవున్న "By him or by the members of his family" అనేది చాలా vague గా వున్నది. ఈ విధంగా వుంటే, bonafide transactions కూడ అరికట్టటానికి అవకాశము వుంటుంది.

THE HON. SRI K. CHANDRAMOULI:— నాగిరెడ్డిగారు మాట్లాడుతూ, అందరూ పట్టాలు విడగొట్టుకొని పోతారు, యితరుల పేర్రవాసి రిజిష్టరు చేస్తారనే కారణము చెప్పారు. ఆ విధముగా చేసేటట్లయితే, నిజానికి వారు యివ్వబోయే surcharge వారు ఖర్చుచేసే registration fees కు చాలదు. అంతజాస్తి ఎందుకు ఖర్చు చేయబోతారు? కాబట్టి నాగిరెడ్డిగారు చెప్పినదానిలో ఆధారము ఏమి కనపడతలేదు.

I can understand his point, if it is a permanent measure. But this is only a temporary measure.

SRI S. VEMAYYA:—I wish to clarify the position sir, ఇందులో "ఫిర్కా" అని చెప్పడములో ఒక విషయము గుర్తించవలసి వున్నది. ఏ వ్యక్తికైనా అనేక ఫిర్కాలలో భూములు వున్నందువల్ల దానికి prescribed forms లో అనేకచోట్ల నుంచి declarations పంపడమనేది advantageous ఎంతమాత్రము కానేరదు. పైగా భూములు అనేక చోట్లలో అనేక ఫిర్కాలలో వున్నందువల్ల యీ graded surcharge అనే principle క్రింద వసూలు చేయవలసిన actual సొమ్ము రాకుండా తగ్గిపోవడముకూడ కద్దు. యూనిట్లు అన్నిగూడ కలుపుకుని చార్జి చేసినట్లయితే పది ఫిర్కాల మొత్తమును ఒకేసారి తాలూకా యకౌంట్సులో యీ వ్యక్తికి యిన్ని యూనిట్లకున్ను యింతసొమ్ము కట్టుతున్నాడు అని తేలుతుంది గదా! అంతేగాని ప్రతిఫిర్కాలోనిది విడివిడిగా వుంటే, ఏవ్యక్తి ఎంత కట్టుతున్నది తేలదు. ఫలానా వ్యక్తి ఎంత కట్టుతున్నాడని తెలుసుకోవాలంటే, వెంటనే తెలుసుకోటానికి వీలుండదు. అందువల్ల తాలూకా మొత్తమునకు అన్ని

ఫిర్కాలలోది కలిపి వసూలు చేయడములో administrative difficulty యేమీకాదు. కాబట్టి రైతులుకూడ అనేకచోట్లలో అనేక ఫిర్కాలకు యీ forms సకాలములో సప్లయివేయటానికి సాధ్యపడక పోవచ్చు, సకాలములో అన్నిఫిర్కాలకూ అందకపోవచ్చు. అందుచేత మేము తెచ్చిన amendment వల్ల ప్రభుత్వానికి ఎక్కువగా surcharge వసూలుఅయ్యే సావకాశాలు వున్నవి. దానివల్ల రైతులకుగూడ ఎక్కువ అనుకూలముగా వుంటుంది. ఈ ఫారములు సప్లయిచేసే బాధ్యత ప్రభుత్వానికి తప్పిపోతుంది. కాబట్టి, యీ విధానమును పురస్కరించుకొని "ఫిర్కా" అనేమాటను తీసివేసి "any part of the State" అనే మాటలను చేర్చడము ఆమోదించమని కోరుతున్నాను. ఈ amendment యొక్క అవసరమును, వుపయోగ మును బాగా ఆలోచించి, యింకా దీన్ని ఎక్కువగా clarify చేయించి యీ సవరణ పెట్టినట్లయితే బాగావుంటుంది. ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయము కూడ వస్తుంది. వసూలుచేయడముకూడా చాలా సుళువైన మార్గము, రైతులకు యిబ్బంది వుండదు. కాబట్టి యీ సవరణ అంగీకరించమని కోరుతున్నాను.

SRI M. NAGI REDDI :—అధ్యక్షా, మంత్రిగారు చెప్పినదాన్నిబట్టి ప్రభుత్వానికి దండుగ ఏమిరాదు అని అంటున్నారు. కాబట్టి అది అంగీకరించ దగిన విషయము సామికాదు. ఇక్కడ అసలు విషయము ఒకటి వున్నది. ఒక ఉదాహరణ చెబుతాను ఆలోచించండి. ఒక వ్యక్తివల్ల నాలుగు జిల్లాలలో నాలుగు వందల శిస్తు వస్తుంది. అప్పుడు యీ నాలుగు వందల రూపాయలకు పైబడిన దానికి ఏవిధంగా charge చేస్తున్నారు?. నాలుగు వందలకు పైబడేటప్పటికి, అది నూరుకు అయిదు వందలకు మధ్య పడింది కాబట్టి, దానికి నాలుగు అణాలు వేస్తున్నారన్నమాట. అంతేకదా! అయితే అదే నాలుగు జిల్లాలలోనో, నాలుగు తాలూకాలలోనో, నాలుగు వందలకు వుంటే అప్పుడు ఎట్లాపడుతుంది? అంటే అప్పుడు రెండు అణాల చొప్పునే పడుతుందన్నమాట. కాబట్టి double the amount of surcharge ప్రభుత్వానికి రాకుండా పోవటానికి అవకాశాలు వున్నవా, లేదా ఆలోచించండి. ఇదిగాక ఏదో administrative difficulty వున్నదని మంత్రిగారు చెబుతున్నారు. ఏమిటి ఆ administrative difficulty? ఒక్కచోట వసూలు చేయడము మంచిదా? కాకపోతే యీ ఫారాలు అన్ని అన్నిచోట్లకు పంపి, అక్కడక్కడ చిన్న పర్సెంటేజ్‌లో వసూలు చేయడము సుళువా? ఇందులో ఏదికష్టమో మంత్రిగారినే గ్రహించమంటున్నాను. కాబట్టి యీ "administrative difficulty" అనే వాదన సరియైనదికాదు ఇది అంగీకరించతగింది కాదు. నేనుకూడ గ్రామానికి పర్మనెంటు గ్రామమునసబుగా వున్నవాణ్ణే. అందులోవున్న కష్టములునాకు తెలియకపోలేదు.

నాకు తెలుసును గనుకనే చెబుతున్నాను. మీ గ్రామానికి శిస్తు కట్టవలసిన ఒకవ్యక్తి మద్రాసులో వుంటూవుంటే, demand notice మద్రాసుకు పంపి వసూలు చేశాము. మద్రాసులో ఎక్కడో దూరములోవున్న మనిషి కట్టుతున్నాడా లేదా? అటువంటి వాడిని ప్రభుత్వం తప్పిస్తున్నదా? ఇప్పుడు ప్రభుత్వానికి రావలసిన అటువంటి దూరపు కేసులుగాని, ఇంకా ఇతరములగాని ఏవైనా బాకీలు వుంటున్నవా? యేమీలేదు. అంతా వసూలు అవుతూనేవుంది గదా! ఒక్కొక్కవ్యక్తికి ఎన్ని గ్రామాలలో భూమివున్నప్పటికినీ, ఆయనకు మొత్తము అన్నిచోట్ల దీన్ని చేర్చి, యింత భూమివున్నది, దానిమీద యింత శిస్తు అనియింత surcharge అని, వివరాలతో, ఆయన కాపురము వుంటున్న గ్రామానికి demand notice పంపితే, ఆయనకు చేరదా, ఆసొమ్ము వసూలు కాదా! ఆ విధంగా మొత్తం ఆపి దానిమీద శిస్తు దానిమీద graded surcharge అంతా కలిపి వసూలుచేయటానికి వీలువుంటుంది. ప్రభుత్వానికిగూడ యింత అని తెలుతుంది. ఎక్కువ సొమ్ము surcharge వల్ల రావటానికి వీలువుంటుంది.

ఇప్పుడు బాపయ్య చౌదరిగారు ఒకవిషయము చెప్పారు. ఏదైనా transaction చేస్తే, "అది bonafide transaction కాదు" అని తేల్చి చెప్పటమునకు వీలువుంటుందని అన్నారు. ఒక కుటుంబములో, భార్య, పిల్లలు minor brothers, అందరూ కలిసి వుంటున్నప్పుడు. అక్కడ ఒకచోట కాపురమువుండేది కనబడుతున్నప్పుడు, అది bonafide కాదు, కాపురము వుండడము లేదు అని చెప్పటానికి వీలువుంటుందా? ఆవిధంగా చూస్తే అది ప్రభుత్వానికి డబ్బు కట్టకుండా తప్పించుకోటానికి తప్ప వేరే యేమి కాదు. ఉదాహరణకు యిప్పుడు బాపయ్యచౌదరిగారి సంగతే తీసుకుందాము. వారి కుటుంబము, వారి మామగారి కుటుంబము, వారు యిల్లరికము పోవటమువల్ల, ఒకేచోట అందరు కలిసి ఏక కుటుంబముగా ఒకేయింట్లో వుంటున్నారు. మామగారిపేర ఒక యాభై ఎకరాలు, అల్లుడుగా వెళ్ళిన బాపయ్యచౌదరిగారి పేర యాభై ఎకరాలు వున్నదనుకొండి. ఇందులోనిది గాని, వేరేగాని, చౌదరిగారి భార్యపేర ఏమైనా యింకా పొలమువున్నదేమో అది యెవరికి తెలియదనుకోండి. అందువల్ల యిలాంటి పరిస్థితులలో యిప్పుడు వీరి యిద్దరిమీద surcharge వేస్తే ఒక్కొక్కరు 0-4-0 కట్టవలసిన surcharge యిద్దరు చేరి 0-2-0 కట్టటానికి తయారు అవుతారు. అప్పుడు ప్రభుత్వానికి రావలసిన 0-4-0 లు నష్టమే గదా! ఇప్పుడు బాపయ్య చౌదరిగారి విషయము, అది స్వల్ప వ్యవహారము కాబట్టి, అటువుండనివ్వండి. ఇక వందలు వేలు ఎకరాలు వేరేవేరే ఫిర్కాలలో, జిల్లాలలో, పలుచోట్లవుండే వారి విషయము యేమిటి? ప్రభుత్వము యీ విషయము గమనించిందా? కాబట్టి దీనివల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయము సగానికి సగము రాకుండా పోతున్నది. Administrative గా యీ శిస్తు వసూలు చేయటానికి కష్టము ఏవిధంగాను వుండదని నా అభిప్రాయము.

బాపయ్యచౌదరిగారికి స్వల్పంగా 50, 60 ఎకరాలు ఉండవచ్చును. పెద్ద పెద్దవారు కొంతమంది వేల ఎకరాలు ఉన్నవారు ఉన్నారు. అటువంటి వారికి చాలా చోట్ల భూములు ఉండడం మూలముగా మొత్తంలో ప్రభుత్వానికి సగానికి సగం తగ్గడానికి అవకాశములు ఉన్నాయి. ఏ ఫిర్కాలో, ఏ జిల్లాలో ఉన్నప్పటికి, మునసబు కరణాలు, పంపాలని ఆర్డరు పంపిస్తే ఇప్పటి మాదిరిగానే శిస్తులు వసూలు కావచ్చును. సర్‌చార్జికూడ వసూలు చేసుకోవచ్చును. కాబట్టి ప్రభుత్వ ఆదాయము పోగొట్టవద్దు. ఈ విధముగా చెయ్యడము అంటే భాగ్యవంతులమీద పన్నులు తగ్గడానికి, సర్‌చార్జి గ్రేడెడు సిస్టముతో పెడుతున్నామని చెపుతూ అవకాశము కలుగజేస్తున్నాము. పేదవారి మీద పడేవి కాని, పైసలతో ఖచ్చితంగా వసూలు చెయ్యడానికి తీసుకునే చర్యగా ఉంది. ప్రభుత్వం నిజముగా చట్టాన్ని అమలు పరచవలెను అంటే ప్రభుత్వ ఆదాయం రాబట్టవలెననే సదుద్దేశం ఉంటే ఈ విధముగా చెయ్యవలెను. టెంపరరీ పీరియడు అంటున్నారు. ఇదికూడా ప్రయత్నం చెయ్యండి. నూటికి నూరు పాళ్ళు అవకాశములు ఉన్నవి. ప్రభుత్వము అమలు జరుపవలెనని నా అభిప్రాయము.

SRI RAJA V. V. KRISHNAMRAJU BAHADUR:—అధ్యక్షా! ఇప్పుడు మీరు చెప్పిన దాని విషయమై చెప్పవలసెఉంది. వారు చెప్పిన ధోరణికి, ఉపన్యాసాలకు విరుద్ధముగా ఉన్నది. వారు సూచించినట్లు 1 నుంచి 100 వరకు ఉన్నవారు 555 వేలమంది ఉన్నారు. ఒక గ్రామంలో, ఒక ఫిర్కాలో, State లో అంటే ఎవరికి ఉపకారము జరుగదు. ఆ ప్రిన్సిపులు తప్పు. పేదలకు సౌకర్యములు కల్గించవలెనంటే గ్రామంలో అంటే చాలు! అదికూడా ఫిర్కా అన్నారు. జిల్లా అంటున్నారు. జిల్లా కాదు State అంటే ప్రతి వారిమీద ఎక్కువ పన్ను పడుతుంది. పేదవారికి బెనిఫిటు కలుగవలెనంటే ఒక గ్రామములో 10 ఉండవచ్చును. మీరు చెప్పినదాని ప్రకారం చేస్తే రూపాయవారు గూడ inovlve అవుతారు. హెచ్చు పన్నులు కట్టవలసివస్తుంది. బీద రైతు ఎక్కువ కట్టవలసివస్తుంది. మీ సిద్ధాంతరీత్యా కాబట్టి ఇది చాలా అన్యాయం. యదార్థముగా గ్రామము చూడవలెను. ఫిర్కా తప్పు అయితే స్టేటు అనడం అసంభవం అని చెబుతున్నాను. వెయ్యి రూపాయలు పెట్టుబడి పెట్టే పెద్ద భూస్వాములు సింగిలు పట్టావారు 41 మంది మాత్రము ఉన్నారు. జాయింటు పట్టావారు 39 మంది మాత్రం ఉన్నారు. స్టేటు పెట్టినా ఒకటే, గ్రామము పెట్టినా ఒకటే. అందుచేత ఈ విషయం జ్ఞాపకం ఉంచుకోవలెను. చిన్న రైతులకు కష్టము కలుగగూడదని ఈ principle పెట్టేరు. మా ప్రొపోజిషను ప్రకారం బీద రైతు involve అగుతారు కాబట్టి ఇది ఉపసంహరించవలెనని కోరుచున్నాను.

MR. SPEAKER:—It is a very ingenious argument.

3rd February 1956]

SRI PILLALAMARRI VENKATESWARLU:—వారికి సమాధానం చెప్పడానికి కాదు. అధ్యక్షా! చాలా ముఖ్యమైన విషయము మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఒక్క రెవిన్యూ ఫిర్కా అంటే ప్రక్క ఉండే భూమి కాదు, దానిలో కలపడానికి వీలు ఉండదు. అందువల్ల చాలామంది తప్పించుకుపోతారు, ప్రభుత్వానికి నష్టము వస్తుంది. గోపాలరెడ్డిగారు డబ్బు కావలెనంటున్నారు. మేము సహాయము చేస్తాము అంటున్నాము. వారు నిరాకరిస్తున్నారు, డబ్బు రాబడి పోతుంది కాబట్టి రెవిన్యూ ఫిర్కా అని పెట్టండి. జిల్లా, స్టేటు అంటే మరీ మంచిది. Administatrive difficulty అంతగా ఉండదు. రాష్ట్రం మొత్తము మీదంటే difficulties రావచ్చునని అనుకొనడం పొరపాటు. రాష్ట్రం మొత్తం మీద చూస్తే చిన్న చిన్న రైతులకు ఎంతమందికి పొలం ఉంటుంది. సాధారణముగా ఎవరికీ ఉండదు. మన తుని రాజాగారికి రెండు మూడు తాలూకాలలో కాదు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, విశాఖపట్నం జిల్లాలలో భూములు ఉండవచ్చును. అదే చిక్కుగా ఉన్నది. అందువల్ల మన ఉద్దేశ్యం నెరవేరాలంటే స్టేటుమొత్తము మీద అంటేనే సాధ్యపడుతుంది. అటువంటివారు కొద్దిమందే ఉంటారు. ఈ సవరణ పెట్టినా పదిమంది మాత్రమే ఉండవచ్చును. ఈ పదిమందిదీ లెక్క కట్టడం కష్టమా. 1000 రూపాయలమీదకన్న 10 రూపాయల మీద ఎక్కువ డబ్బు వస్తుంది. జిల్లా మొత్తము మీద అయినా accept చెయ్యకపోతే చాలామంది escape కావచ్చును. మీరు accept చెయ్యకపోతే రెవిన్యూ ఫిర్కా అనే మాట తీసివేస్తే State లో ఎక్కడ ఉన్నా అనే అర్థం వస్తుంది. Administrative difficulties తీసి పెట్టండి. అసలు principle accept చేస్తే రాష్ట్రములో ఎక్కడ పొలం ఉన్నాసరే అంతా కలిపి పన్ను వెయ్యవలెనంటే administrative difficulties సంగతి overcome కావచ్చును. లేకపోతే maximum ప్రయోజనంపోతుంది. ఆ విధంగా నిబంధనలు ఉపయోగించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ప్రత్యేకము ఏదో ఉద్దేశ్యముతో చేస్తున్నారని మీ దృష్టికి తెస్తున్నాము. డబ్బు కావాలనుకుంటే 2, 3 ఫిర్కాలలో కలిపి ఉండేవారిని తీసుకోవాలి. రాయలసీమలో తక్కువ మంది ఉన్నారు. కాని మా వైపు చాలామంది ఉన్నారు. తప్పించుకోవడానికి వీలు ఉంది. అందువల్ల ఫిర్కా సరిహద్దులలో పొలాలు తప్పించుక పోవచ్చును. ఎక్కువ ఆదాయం కావలెనంటే ఇది తీసివేసి ఫిర్కా అని, స్టేటని మేము చెబుతున్నాము. ఇంకో unit propose చెయ్యండి. ఇది కాదని మొండిగా కూర్చోడం మంచిది కాదని చెబుతున్నాను.

MR. SPEAKER:—If it is the same argument, please do not repeat it.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— అధ్యక్షా, ఇప్పుడు ఈ బిల్లులో తెచ్చిన తక్కువ strata, highest strata 500 నుండి 1,000 వరకు తప్పించుకుపోతారు. 500 నుండి 1000 పైగా ఉన్నవారు అందరూ కలిస్తే 630 మంది landlords ఉన్నారు. వారు చెల్లించేది 4 లక్షలు వారిమీద రూ 0-8-0 లు చెయ్యవలెనంటే వారు భయపడుతున్నారు. రెవిన్యూ ఫిర్కా అంటే వారికి తగలనే తగలదు. Highest strata మీద వేసినామనడమే తప్ప ప్రయోజనం ఏమీ ఉండదు. 100, 500 ఉన్నవారిని లెఖ్కవేస్తే 19,000 హోల్డింగులు మాత్రము ఉన్నవి వారు తప్పించుకొనవచ్చును. తక్కువ క్యాడగుకు రావచ్చును. చివరకు 0-2-0 strata కు ఒకడు నిలబడతాడు. కొద్దిమంది 0-4-0 strata కు వస్తారు. అందులో 0-8-0 complete గా eliminate అగుతారు. భారం అంతా 1-0-0 వారిమీద, 1-5-0 వారిమీద పడుతుంది. మద్రాసుప్రభుత్వంలో సర్‌చార్జి బిల్లులో స్టేటు మొత్తానికిఅని పెట్టింది. వారికి లేనికష్టం మనకు ఏమి వచ్చింది? స్టేటు మొత్తం అంటే అమలుపరచడం కష్టం అన్నది వారికి తెలియదా? 250 వరకు 0-2-0 పెట్టాలి 500 వరకు 0-4-0, ఆపైన 0-8-0 పెట్టాలి. Lower strata తగ్గించినా రాష్ట్రం మొత్తముగా నష్టం రాదు. రెవిన్యూ బోర్డు నోటీసు పంపుతుంది, వసూలు చేస్తారు.

ఇదిగాక ఒక్క సంవత్సరానికి అని చెపుతున్నారు. Land ceilings తీసుకొనిరావలెను. Land accounts అన్నీ వారి చేతులో ఉన్నవి. మన గవర్నమెంటు ఇంకా అచ్చు వెయ్యలేదు. రెవిన్యూ బోర్డు చేతులలో ఈ accounts ఉన్నవి.

అందువల్ల వాళ్ళు మళ్ళీ తాలూకాలో village వారీగా తయారుచేసినది యీ list. Revenue Inspector, revenue area అంతా సర్వే చేశాడు. మళ్ళా Tahsildar తనంతటకూడా చేశాడు. జిల్లా కలెక్టరు తనంతా చేశాడు. మళ్ళా ఎక్కడున్నా వుండేటట్లయితే notice పంపించేసి మీ పొలం ఎంతవున్నదో చెప్పమన్నారు. అది కొంతవరకు authoritative లెక్క కాదు. వాళ్లయిష్టం వచ్చినట్టుచెప్పారు. కనుక తప్పులుండవచ్చు. ఆ తప్పులను basis చేసి ఒప్పుకున్నప్పటికిని ఆ strata క్రిందికి రావడానికి అవకాశం వున్నది. అందువల్ల highest strata తప్పించుకునేందుకు యిది ఉపాయం అవుతుంది. కనుక highest strata వాళ్ళు తప్పించుకుంటే మాకు వచ్చే ఆదాయం క్రింద వాళ్ళమీద tax వేయడం అనేటటువంటి ప్రధాన point మీదనే నిలువబడ్డ వాళ్లవుతారు. పెద్దవాళ్లను రక్షించినటువంటి Bill అవుతుంది. అందువల్ల చిన్నవాళ్లను వదిలి పెట్టడంలేదు కనుక పెద్దవాళ్లను కూడా వదిలిపెట్టే ప్రయత్నం చేయగూడదు. న్యాయంకాదు, చిన్నవాళ్లమీద వేయడం, పెద్దవాళ్ళను అసలు వదిలి పెట్టగూడదని చెబుతున్నాను. అందు

3rd February 1956]

[SRI VAVILALA GOPALAKRISHNAYYA

వల్ల administrative difficulty లేదు. ఈ Bill మాత్రం validity లేకుండా పోతుంది. Result లేదు. Slab తీసుకు వచ్చినప్పుడు పై వాడు ఎక్కడున్నాడో మొత్తం తీసుకురావలసిన అవసరం వున్నది. అది తప్పిస్తే మాత్రం firka లో ఎంతమంది దొరుకుతారు? పెద్దవాళ్ళందరు తప్పించుకు పోతారు. వాళ్ళుగూడ 10 రూపాయలకో వందరూపాయలలోగానే వస్తారు. కనుక యిదివీల్లేదు. మళ్ళాఅలోచించండి. మొత్తం State కు కలిపి ఆలోచించండి అని చెబుతున్నాను."

SRI RAJA SAGI SURYANARAYANA RAJU:—"అధ్యక్షా! కొత్త point కాదు. ఇదివరకు చెప్పిన విషయాలలోనే తేడాలు వారితో మనవి చేస్తున్నాను. ఇందాక నాగిరెడ్డిగారు శలవివ్వడంలో బాపయ్యచౌదరిగారు, మామగారు కలసివున్నారు. అందుచేత యిద్దరికీ ఒకటే పన్నయి పోతుందన్నారు. ఒకటేపన్నుకాకుండా రెండు పన్నులు చెల్లిస్తున్నారన్నారు. కాని చంద్రరాజేశ్వరరావుగారున్నూ వారి అన్నదమ్ములున్నూ పంచుకున్నారు తరువాత ఆయన కుమార్లు ఆయన భార్య పంచుకున్నారు. ఇలా పంచుకున్నవారు ఎవరు ఉన్నారో వారికే తెలుసును. పెద్దవాళ్లు దగాచేసి పెళ్ళాలపేర కొడుకులపేర రాసినవాళ్లులేరు. ఇప్పుడు ఒక firka లోనే వందేసి రూపాయలచొప్పున 200 రూపాయలచొప్పున పన్ను తగ్గిపోతుందని శలవిస్తున్నారు. ఎక్కువవున్న వాళ్లకు ఒక firka లోనే వున్నాయి. వెయ్యేసి రూపాయల పన్నుయిచ్చేవాళ్లు కూడా ఒకవేళ రెండు ఫిర్కాలలో ఉండవచ్చు. 2000 రూపాయలచొప్పున రెండు ఫిర్కాలలో వచ్చేరాబడి వున్నప్పుడు పోనీ 0-8-0 రూ చొప్పున ప్రతి మూడవ firka లో వుంటే దానికే తగ్గుతుంది గాని కదమ దేనికి తగ్గదు. అందుచేత ఆవిషయంలో తమరు ఏమీఆలోచించ నవసరములేదని నేను భావిస్తున్నాను."

THE HON. DR. B. GOPALA REDDI:—"అధ్యక్షా! ఈ విషయము గవర్నమెంటువారు చాలా వివరంగా ఆలోచించే నిర్ణయం చేసినారు. మొదట మేముకూడా తాలూకాను ఒక unit గా పెడితే బాగుంటుందేమో అనికూడా అనుకున్నాం. తరువాత Board of Revenue వారిని అడిగితే మీరు గ్రామానికి పెడితేనేతప్ప సులువుగా యిది వసూలు కావడానికి వీలులేదని గ్రామాన్ని unit గా పెట్టమని చెప్పివారు కోరినారు. ఈ రెండింటికీ కొంత via media గా Revenue firka అని పెట్టడం తటస్థించింది. Revenue firka అంటే దాదాపు 17-18 గ్రామాలు వుంటాయి. దాంట్లో కొన్ని వేలమంది పట్టాదార్లు వుంటారు. వారందరికి ఏ ఏ గ్రామాలలో భూములు ఉన్నాయో verify చేయడానికి ఎంత staff కావాలో ఆలోచించండి. ఇప్పుడు మన ఆంధ్ర దేశములో

20 లక్షలమంది పట్టాదార్లున్నారు. Single పట్టాలమీద 1,024,000 మంది joint పట్టాలమీద 1,073,000 మంది వున్నారు. ఇందులో యీ joint పట్టాలమీద ఒక క్లిష్ట సమస్య వున్నది. అయనకు అయిదోవంతో, నాలుగో వంతో ఎంతో వుంటుంది మనకు సరిగ్గా లెక్కలుకూడా తెలియవు. ఆ పట్టా దారుకుకూడా తెలియదు. Joint పట్టాదారు firka లో యితర గ్రామాలలోపట్టాదారులు అంతాకూడా లెక్కవేసుకోడానికి యివి tabulate చేసుకోడానికి Revenue Inspector లకు పుణ్యకాలం అంతా అయిపోతుంది. రేపు మార్చి నెలలో కొన్ని జిల్లాలలో శిస్తు అయిపోతుంది. April లో యిది వసూలుచేయవలసి వున్నది. కాబట్టి కొన్ని లక్షలమీద వ్యవహారం ఎట్లా జరుగుతుందో మీరే కొంచెం దయచేసి ఆలోచించండి. ఇందాక క్రిష్ణంరాజ బహదూరుగారు యీ విషయంగురించి చెప్పారు. సరిహద్దు ప్రాంతంలో వున్నటువంటి చిన్న రైతులకుకూడా ఒక్కొక్కసారి దెబ్బ తగులుతుంది మీ principle ప్రకారం. అతనికి 7 రూపాయలు కట్టేటటువంటి భూమి ఒక గ్రామంలో వుంటుంది. ప్రక్కనవున్న గ్రామంలో యింకో 7 రూపాయలు కట్టేదుంటే యిప్పుడు మేము చెప్పినప్రకారం అయితే 0-1-0 అవుతుంది. వారు చెప్పినప్రకారం అయితే 0-2 0 కూడా అవుతుంది. కాబట్టి చిన్నవాళ్లమీద పడుతుంది పైవాళ్ళమీదకూడా పడుతుంది. సరిహద్దు గ్రామాలలో శ్రీ గోపాలకృష్ణయ్యగారు మద్రాసులో ఒక చట్టం చేసినారని చెప్పినారు. మద్రాసులో 500 రూపాయలకుపైగా శిస్తు కట్టేవాళ్లమీద surcharge వేసినారు. అక్కడ రెండురకములైన surcharge వేసినారు. Uniform surcharge రూపాయికి 0-2-0 వారు Local Boards కు మేము earmark చేస్తున్నాం అనేటటు వంటిది unit కు 0-2-0 surcharge వేసినారు. రెండోది పెద్ద పట్టాదార్ల మీద 500 పైగా కట్టినటువంటి పట్టాదార్లమీద 250 రూపాయలు మొదలుకొని లెక్కవేసుకొని రూపాయికి 0-2-0, 0-4-0, 0-8-0 లు వేసుకున్నారు. ఇటువంటివాళ్ళు బహు కొద్దిమంది వుంటారు. అందువల్ల late అయినప్పటికీ ఫరవాలేదు. ఏ Collector గారో, Deputy Collector గారోచూచుకోవచ్చు. ఇక్కడ మేము రెండు రూపాయలు కట్టేటటువంటి పట్టాదార్లు లేక 10 రూపాయలు, 12 రూపాయలు కట్టేటటువంటి పట్టాదార్లందరిని చూడవలసి వున్నది. 20 లక్షలమంది పట్టాదార్లున్నారు. అందులో joint పట్టాదార్లకు ఎంతెంతభాగం వున్నదో చూచుకోవలసి వున్నది. దీనినంతా చూచుకోవడానికి ఎంత establishment కావాలో ఆలోచించండి. ఇప్పుడు యీ firka basis మీదకూడాపని సరిగ్గా జరుగుతుందో లేదో అని భయంగానున్నది. ఎందుకంటే 17-18 గ్రామాలలో కొన్ని వందలమంది, వేలమంది పట్టాదార్లు ఉంటే ఎన్నెన్ని గ్రామాల్లో వారికి భూములు ఉన్నాయో, 2, 3 గ్రామాలలో వున్నాయో, 4, 5 గ్రామాలున్నాయో single పట్టాలున్నాయో joint పట్టాలున్నాయో యివన్నీ verify చేయడం

చాలా కష్టం. ఇవన్నీ ఆలోచించి Revenue Board గ్రామాలనే unit గా పెట్టమని చెప్పినప్పటికీకూడా Revenue Firka unitగా పెట్టడానికి కారణ మైనది. కాని ఎవరినో మనస్సులో పెట్టుకుని ఎవరికో exemption యివ్వడానికి ఏదో 0-8-0 కట్టాల్సినటువంటివారికి 0-4-0 కు చేయించే దానికోసం చేసినదికాదు. Administrative గా చాలా యిబ్బందు లున్నాయి. కాబట్టి యిది యింకా అనుభవం సాధించుకోవచ్చు. First time graded surcharge పెడుతున్నాం. మనకు తెలిసినంతవరకు ఆంధ్రదేశం యితిహాసంకు సంబంధించినంతవరకు graded system Moghul times లో గాని లేకుంటే British వారి time లో గాని ఎప్పుడూ లేదు. First time యీ graded surcharge అనే దానిని ప్రభుత్వం అమలులో పెడుతున్నాం. అటువంటి దీనిలో వున్నటువంటి సాధక బాధకాలు చూసుకోవలసి వున్నది. Joint పట్టాలు మొదలైనవన్నీ విడదీసి కొంత అనుభవం సంపాదించిన తరువాత యిది శాశ్వతమైన పక్షంలో-శాశ్వతం కాదని యీ Bill లోనే చెప్పినాం. శాశ్వతమైన పక్షంలో యిటువంటి సవ రణచేసుకోడానికి వీలవుతుందేగాని రేపుApril లో సంపాదించుకోవాల్సిన ద్రవ్యానికి ఆటంకం కలిగేటటువంటి amendment గా ఉండరాదు. మాకు నిజముగా ద్రవ్యం కావాలి. Administrative machinery అంతా మీరు paralyse చేసినట్లయితే మాకు యిచ్చేదేమీ లేదు. ఈ amendment మేము అంగీకరించడానికి వీలులేకుండా వున్నది."

THE HON. SRI K. CHANDRAMOULI:— "Clause 4 ను omit చేయదలచాము."

THE HON. DR. B. GOPALA REDDI:— "రైతుల మీద బాధ్యత పడుతుంది. వాళ్లు information యివ్వాల్సి వుంటుంది."

THE HON. SRI K. CHANDRAMOULI:—"Clause 4 delete చేయదలచాము. Consequential amendments వస్తాయి."

MR. SPEAKER:—I will put the amendment of Sri M. Nagi Reddi to the vote of the House in two parts.

The question is:

"Before the words 'in any revenue firka' substitute the words 'or by any member of his family and the minor brothers'."

The amendment was lost.

MR. SPEAKER:—The question is:

"For the words 'in any revenue firka' substitute the words 'in any part of Andhra State'."

The amendment was lost.

In view of this, all the amendments tabled to the Explanations are ruled out of order.

Clause 3 was put and carried.

*Clause* 4

MR. SPEAKER:—The Government have given an amendment and the Hon. Minister for Land Revenue will move it.

THE HON. SRI K. CHANDRAMOULI:—Sir, I move:
"Omit clause 4."

MR. SPEAKER:—The question is:

"Omit clause 4."

The motion was carried.

*Clause* 5.

MR. SPEAKER:—The motion is:

"That clause 5 do stand part of the Bill."

THE HON. SRI K. CHANDRAMOULI:—Sir, I move:

"In clause 5, omit the words 'in accordance with the provisions of section 4 in cases falling under that section, and'."

MR. SPEAKER:—The question is:

"In clause 5, omit the words 'in accordance with the provisions of section 4 in cases falling under that section, and'."

The motion was carried.

3rd February 1956]

SRI S. RANGANATHA MUDALIAR:—Mr. Speaker, Sir, the words 'in other cases' also, in line 6 of clause 5, should be deleted.

THE HON. SRI K. CHANDRAMOULI:—Sir, I accept the amendment. I move:

> "In clause 5, in line 6, omit the words 'in other cases'."

MR. SPEAKER:—The question is:

> "In clause 5, in line 6, omit the words 'in other cases'."

The motion was carried.

SRI S. VEMAYYA:—Sir, I move:

> "For the words 'in two equal monthly instalments in the' substitute the words 'within a period of'."

The amendment was duly seconded.

MR. SPEAKER:—The question is:

> "For the words 'in two equal monthly instalments in the' substitute the words 'within a period of'."

The amendment was lost.

SRI S. VEMAYYA:—Sir, I move:

> "Provided that amount should be realised in any number of times in any proportion within the time prescribed."

The amendment was duly seconded.

MR. SPEAKER:—That right is already there. Does the Hon. Member mean that the karnam won't agree if the villagers pay in two equal instalments?

SRI S. VEMAYYA:—Yes, Sir. He won't agree.

THE HON. SRI K. CHANDRAMOULI:—ఇది రైతు సహాయముకొరకే పెట్టినాము. రెండు instalments అని పెట్టామనుకోండి. యీ రెండు నెలలలోపల వేమయ్యగారు చెప్పినట్లుగా ఎప్పుడుకట్టినా తీసుకుంటూనే వుంటారు. శిస్తు collection గ్రామములో జరుగుతున్న విధానముకూడా చెప్పుతాను. గ్రామ మునసబు, కరణముగారలు ప్రతి రోజువచ్చి కూర్చుంటూనే వుంటారు. అందువలన వేమయ్యగారు చెప్పిన దానికి ఏమి అధారములేదు. రోజు, నిమిషము కట్టాలంటే ఇంకొక బిల్లు తేవాలి.

MR. SPEAKER:—Does the Hon. Member mean to say that the karnam will refuse to accept payment if it is due before 31st March.

SRI S. VEMAYYA:—They wont accept unless the instalment is equally paid within the time. There must be this proviso.

MR. SPEAKER:—Then, it is better if the word 'received' is substituted for the word 'realised'.

SRI S. VEMAYYA:—I have no objection, Sir.

MR. SPEAKER:—The question is:

"Provided that amount should be received in any number of times in any proportion within the time prescribed."

The amendment was lost.

Clause 5, as amended, was put and carried.

*Clause* 6.

MR. SPEAKER:—The motion is:

"That clause 6 do stand part of the Bill."

SRI S. VEMAYYA:—Sir, I move:

"For the words 'fifteen days' substitute the words 'a period of two months'."

15 దినాలలో appeal చేసుకోవడమనేది సాధ్యపడదుగూడా. 15 రోజులు అనేది స్వల్పకాలము. తప్పకుండా దీనిని అంగీకరించినట్లైతే ఇదేమి గవర్నమెంటుకు అంత పెద్ద నష్టము వచ్చేదికాదు. Time మాత్రము రెండు నెలలు యిచ్చినట్లైతే appeal చేసుకోడానికి అవకాశ ముంటుందని నా అభిప్రాయము.

THE HON. SRI K. CHANDRAMOULI:— ఈ వేళ demand notice వచ్చిందనుకోండి. Demand notice యిచ్చిన తర్వాత 15 రోజులు time యిస్తూవుంటాము.

MR. SPEAKER:—The question is:

"For the words 'fifteen days' substitute the words 'a period of two months'."

The amendment was lost.

SRI M. NAGI REDDI:—Sir, I move:

"For the words 'whose decision shall be final', substitute the following—

'Any person aggrieved by the decision of the Tahsildar within 15 days appeal to the District Collector whose decision shall be final'."

The amendment was duly seconded.

MR. SPEAKER:—What is the advantage to the ryot to go to the Board of Revenue?

THE HON. SRI K. CHANDRAMOULI:—I do not accept the amendment, Sir.

MR. SPEAKER:—The question is:

"For the words 'whose decision shall be final' substitute the following:

'Any person aggrieved by the decision of the Tahsildar within 15 days appeal to the District Collector whose decision shall be final'."

The amendment was lost.

Clause 6 was put and carried.

*Clause* 7.

THE HON. SRI K. CHANDRAMOULI:—Sir, I move:

"Omit clause 7."

MR. SPEAKER:—The question is:

"Omit clause 7."

The motion was carried.

*Clause* 8.

MR. SPEAKER:—Mr. S. Vemayya has given notice of an amendment to clause 8 which reads thus:—

"For the words "the following" in line 6 of clause 8, substitute the words 'for the purpose of realisation of the amount arrived under section 5 supra."

MR. SPEAKER:—The surcharge also may be treated as land revenue for purposes of realisation under that Act. That is the object.

SRI S. VEMAYYA:—Revenue Recovery Act కు సవరణచేసినట్లైతే బాగుంటుంది.

MR. SPEAKER:—So you are raising a point of procedure, that in this Act you can amend the Madras Revenue Recovery Act. Is it your point? You remember, three days back, we amended 100 Acts in one Bill. Your amendment as proposed does not fit in. I am ruling it out of order.

Clause 8 was put and carried.

*Clause* 9.

There is an official amendment to clause 9.

THE HON. SRI K. CHANDRAMOULI:—Sir, I move the following amendment to clause 9.

Sub-clause (2):—For item (*a*), substitute the following item, viz.,

(*a*) the furnishing of information required for the purpose of this Act.

(*b*) Re-number clauses 5, 6, 8 and 9 as clauses 4, 5, 6 and 7 respectively, and in clause 5 as so re-numbered for 'section 5' substitute 'section 4'.

MR. SPEAKER:—The question is: —

Sub-clause (2):—For item (*a*), substitute the following item, viz.:

(*a*) the furnishing of information required for the purpose of this Act.

(*b*) re-number clauses 5, 6, 8 and 9 as clauses 4, 5, 6 and 7 respectively, and in clause 5 as so re-numbered, for 'section 5' substitute 'section 4'.

The Government amendment is, for sub-clause (*a*) for the words 'submission of declarations' substitute the words 'furnishing of information required for purposes of this Act'.

The amendment was carried.

The other clauses will be consequently re-numbered.

MR. SPEAKER:—Sri S. Vemayya has given notice of an amendment to the following effect:—

"Delete sub-clause (3) of clause 9".

The Government also are moving a similar amendment. I am taking this as a Government amendment. The Hon. Minister for Revenue may move the amendment.

THE HON. SRI K. CHANDRAMOULI:—Sir, I move that sub-clause (3) of clause 9 be deleted.

MR. SPEAKER:—The question is:—

"That sub-clause (3) of clause 9 be deleted."

The motion was carried.

The other sub-clauses will be re-numbered accordingly.

MR. SPEAKER:—There are two amendments given notice of by Sri M. Nagi Reddi and Sri V. Visweswara Rao. The Hon. Members are not present in the House. The amendments are deemed to have been withdrawn.

Clause 9, as amended, was put and carried.

*Clause* 10.

THE HON. SRI K. CHANDRAMOULI:—Sir, I move that the following clause be added as clause 10.

"After clause 9 of the Bill, add the following clause as clause 10:—

10. *Power to remove difficulties.*—If any doubts or difficulties arise in giving effect to the provisions of this Act, the Government may make such orders as may appear to them to be necessary or expedient for the purpose of removing such doubts or difficulties."

MR. SPEAKER:—The question is:—

"After clause 9 of the Bill, add the following clause as clause 10—

10. *Power to remove difficulties.*—If any doubts or difficulties arise in giving effect to the provisions of this Act, the Government may make such orders as may appear to them to be necessary or expedient for the purpose of removing such doubts or difficulties."

The motion was carried.

Clause 2 was put and carried.

Clause 1 was put and carried.

The preamble was put and carried.

THE HON. SRI K. CHANDRAMOULI:—Sir, I move—

"That the Bill be passed into law."

MR. SPEAKER:—Motion moved—

"That the Bill be passed into law."

SRI PILLALAMARRI VENKATESWARLU:—అధ్యక్షా! ఈ బిల్లు యే వుద్దేశంతో చేశారో ఆ వుద్దేశ ప్రకారము అమలు జరుగుతుందనుకొంటాను. అంతే ధనవంతులకి లాభంకలిగేటట్లు మాత్రం కాదు. న్యాయంగా యెవరు యెంత పన్ను మోయాలో అంత పన్ను వెయ్యటానికి అన్ని విధాలా యీ బిల్లు సహకరిస్తుందని ఆశిస్తున్నాను. ఇప్పటికైనా యేమాత్రం అవకాశంవున్నా, చిన్న చిన్న వాండ్లమీద పన్ను తగ్గించేందుకు యీ దినం అయినా సరే, మనం Permanent Act చేసేటప్పుడు అయినా సరే ఆలోచించుకొని వారే పార్టీ మీటింగులో ఒక నిర్ణయానికి వచ్చి యింత దారుణమైన Act ను మరల ప్యాసు చెయ్యరని ఆశిస్తున్నాను.

SRI S. VEMAYYA:— అధ్యక్షా! ఇప్పుడు మంత్రిగారు ఇది ఒక సంవత్సరంకంటే యెక్కువ వుండదని చెప్పినారు. కాని ఒక సంవత్సరం కంటే పొడిగించమనే మాట మాత్రం వారు చెప్పలేదు. ఇక్కడ వున్నటువంటి ఒక్క విషయాన్ని మాత్రం వారు రూల్సు చేసేటప్పుడైనా దృష్టిలో పెట్టుకొనవలెనని నేను మనవిచేస్తున్నాను. Water charges మీద కూడా యీ పన్ను వసూలు చేయబడుతుందన్నారు. ఒక గ్రామంలో మెట్ట వుంటుంది. మాగాణీ వుంటుంది. మెట్ట భూములలో సామాన్యమైన పైర్లు వేస్తుంటారు. వారికి వచ్చే ఆదాయం చాలా తక్కువగా వుంటుంది. అయితే మెట్ట భూములలో నీరు సరఫరా చేయబడినట్లైతే తీరువా జాస్తీ కట్టవలసి ఉంటుంది. అందువల్ల మాగాణి ఒక యెకరమున్నవారు 10 రూపాయలు లేక 8 రూపాయలు కట్టవలసివస్తే ఒక ఎకరం మెట్ట భూమికి తీరువా జాస్తీ కలుపుకొని 12 రూపాయలకంటే ఎక్కువ పన్ను వుంటుంది. మాగాణీ రైతు కట్టవలసిన దానికంటే మెట్ట భూమిగల రైతు అదనంగా కట్టవలసిన పరిస్థితి వస్తుంది. ఒకే గ్రామంలో ఒకే తరహా అయిన భూములను సాగుచేస్తున్నటువంటివారు surcharge కట్టడంలో ఒకరు ఒక విధంగాను ఇంకొకరు ఇంకొక విధంగాను పన్ను కట్టడం జరుగుతుంది. ఈ వ్యత్యాసాన్ని

తొలగించినట్లయితే ఒకే రకమైన భూమిలో ఒకే రకమైన పంటలను పండించే వారిపై సమానంగా యీ సర్‌ఛార్జి విధింపబడుతుంది. అందువల్ల మాగాణీ రైతు తక్కువ కట్టడం, మెట్ట భూములు సాగుచేసేటటువంటివారు యెక్కువ కట్టడం జరుగదు. అంతేకాకుండా డిక్లరేషన్ పంపించేటప్పుడు prescribed form లోనే సమాచారం పంపాలనే విధానం అవలంబించినట్లయితే చాలా కష్టం. అంతేకాకుండా రైతులు ఎంత పన్ను యిప్పుడు చెల్లిస్తున్నారు అనే విషయమై వివరాలు వారిదగ్గర వుండవు. ఇందుకు వారు కేవలం గ్రామోద్యోగుల మీదనే ఆధారపడవలసివుంది. కాబట్టి ఎవరెవరు ఎంత కట్టాలో రైతులకు తెలియజేయాలని నేను మనవి చేస్తున్నాను.

THE HON. SRI K. CHANDRAMOULI:— అధ్యక్షా! ఈ బిల్లును గురించి చాలా తర్జనభర్జనలు జరిగాయి. కాని చాలా మంది గౌరవనీయులైన సభ్యులు దానిని ఆమోదించటము చాలా సంతోషకరమైన విషయం. ఈ బిల్లు యీ రూపంలో యీ ఫసలీకితప్ప యింకరాదని గట్టిగా చెబుతున్నాను. వెంకటేశ్వర్లుగారు ప్రభుత్వమువారు మరల దానిని extend చేస్తారు అని అన్నారు. ఈ రూపంలో దానిని మరల extend చేయమని మరీ మరీ చెబుతున్నాను.

SRI PILLALAMARRI VENKATESWARLU:— చిన్న చిన్న వారలను మినహాయిస్తూ పెద్దపెద్ద వాళ్ళమీద యింకా ఎక్కువ చేస్తూ దానిని extend చేస్తారా?

THE HON. SRI K. CHANDRAMOULI:— వేమయ్యగారు తీసుకువచ్చినటువంటి చిక్కులు అన్నీకూడా యీ rules ను frame చేసినప్పుడు సరిచేస్తాము. ఒక్కొక్కరి మీద యెక్కువ వేయాలని గాని, తగ్గించాలని గాని చేసే ఉద్దేశ్యంతో కాకుండా సమగ్రంగా న్యాయంగా యీ బిల్లు అమలుజరపడానికి ప్రయత్నంచేస్తాము.

SRI N. VENKAYYA:— అధ్యక్షా! First reading లో నాకు అవకాశము లేకపోయినా యిప్పుడు అయినా నా అభిప్రాయాలను సూచించడానికి ప్రయత్నం చేస్తాను.

MR. SPEAKER:— ఈ బిల్లు ఎట్లా అమలుజరుపాలో దానిని గురించి మాత్రమే మాట్లాడండి.

SRI N. VENKAYYA:— రివెన్యూ మంత్రిగారు యీ బిల్లు ఒక సంవత్సరము వరకే ఉంటుందని సూచించినందు చాలాసంతోషము. ఈ పన్ను వేయడమువల్ల ఇదివరకే యెన్నో పన్నులు భరిసూ చిన్నరైతులు

3rd February 1956] [SRI N. VENKAYYA

యే విధముగా బాధపడుతున్నారో అందరికీ తెలిసిన విషయమే. రకరకాలైన పన్నులు యిదివరకు విధించబడి వున్నాయి. అందువల్ల వచ్చే సంవత్సరం యిటువంటి పన్ను లేకుండా చేస్తారని ఆశిస్తున్నాను.

ప్రభుత్వంవారు బడ్జటు లోటును భర్తీ చేయడానికి మార్గాంతరాలు లేకనే యీ రైతులమీద పన్ను విధించడానికి పూనుకున్నారని అనుకొంటాను. మార్గాంతరాలు కొన్ని వున్నాయి. వాటిని గురించి ఆలోచించాలని వారికి నేను మనవిచేస్తున్నాను.

మన దేశములో కుటీర పరిశ్రమ అయిన నేతి పరిశ్రమ డాల్డా యొక్క పోటీవల్ల రోజురోజుకు క్షీణిస్తున్నది. డాల్డా అంత ఆరోగ్యకరమైనది కాదని అందరికీ తెలుసును. కాబట్టి డాల్డామీద సేల్సు టాక్సు విధించడము అవసరమని నేను సూచిస్తున్నాను. దానివల్ల అనేకమంది పేదలు బ్రతకడానికి అవకాశం వుంటుందని మనవిచేస్తున్నాను.

మన రాష్ట్రము మద్రాసు State నుంచి విభజింపబడిన తరువాత 11 జిల్లాల రాష్ట్రము అయింది. అలాంటప్పుడు ప్రాంతీయ ఆఫీసులు ఎక్కువగా అవసరము లేదనుకుంటాను. రెవిన్యూ బోర్డువంటి నిపుణులు చక్కగా ఆలోచించినమీదటనే నిర్ణయాలు చేస్తారు. మరల లోయరు డివిజను గుమాస్తాలు మొదలుకొని, సూపరింటెండెంటులు, డిప్యూటీ సెక్రటరీలు, సెక్రటరీలు అందరూకూడా చూచి మంత్రిగారికి పంపించితే వారు చూచుకుంటారు. రివెన్యూ బోర్డువారు సరిగా చూచిపంపిస్తారు కాబట్టి సరాసరిమంత్రిగారికి రావచ్చును. అప్పుడు యీ సిబ్బంది అంతా అనవసరము. అందువల్ల వారిని రద్దుచేసుకోవడమువల్ల కొంత ఖర్చు కలిసివస్తుంది. ఇలాగే ప్రతి department లోను దాదాపు 20 మంది పని చేస్తున్నారు. అందులో కొందరిని తగ్గించడానికి అవకాశం ఉంటుంది. దానివల్ల మంత్రులు కూడా స్వయముగా పరిపాలన చేసుకొనే అవకాశం కలుగుతుంది. సిబ్బంది తగ్గింపుకు కూడా ప్రయత్నము చేసి దానికిగూడా ఒక విచారణ కమిటీ వేసి ఫలితములు తెలుసుకొని కొంత తగ్గించుకోవచ్చునని కోరుతున్నాను.

MR. SPEAKER:—The question is:—

"That the Bill be passed into law."

The motion was carried and the Bill was passed into law.

*Amendment to the rules made under section 59-A of the Madras Hindu Religious and Charitable Endowments Act,* 1951.

MR. SPEAKER:—Mr. S. Ranganatha Mudaliar wants to move an amendment to the rules made under section 59-A of the Madras Hindu Religious and Charitable Endowments Act, 1951. He may now move the amendment.

SRI S. RANGANATHA MUDALIAR:—Sir, I move the following amendment:—

> "In rule 3 of the above rules, after the words '(Administration) Department' *add* the words 'The Executive Officer, Tirumalai-Tirupathi Devasthanams'."

The amendment was duly seconded.

MR. SPEAKER:—Amendment moved:—

> "In rule 3 of the above rules, after the words '(Administration) Department' *add* the words 'The Executive Officer, Tirumalai-Tirupathi Devasthanams'."

The amended rule will be in this form:—

> "In rule 3 of the above rules, remove the words 'Deputy Commissioner' and substitute the same by the words 'Executive Officer, Tirumalai-Tirupathi Devasthanams'."

SRI S. RANGANATHA MUDALIAR:—After the words '(Administration) Department'.

MR. SPEAKER:—Why do you go to the Administration Department. You need not go. You want a place for him.

SRI S. RANGANATHA MUDALIAR:—There is 'Executive Officer, Tirumalai-Tirupathi Devasthanams' after the words 'Administration Department'.

MR. SPEAKER:—The Committee shall consist of the Commissioner of the Hindu Religious and Charitable Endowments Administration Department and the Executive Officer, Tirumalai-Tirupathi Devasthanams.

The question is:—

> "In rule 3 of the above rules, after the words '(Administration) Department' *add* the words 'The Executive Officer, Tirumalai-Tirupathi Devasthanams'."

The motion was carried.

*The House then adjourned sine die.*

## APPENDIX.

VIDE STARRED QUESTION No. 292 AT PAGE SNPRA.

# RESOLUTIONS PASSED AT THE FIRST MEETING OF THE CENTRAL COUNCIL OF LOCAL SELF-GOVERNMENT HELD AT SIMLA, 23RD, 25TH JUNE 1955.

## RESOLUTION No. 1.

The Council considered the review of the progress made in regard to the implementation of the resolutions passed by the Panchayats Committee of the Second Conference of Local Self-Government Ministers and resolved as follows:—

(*a*) that in regard to the second resolution, the establishment of Panchayats in Backward and Tribal Areas requires special consideration and financial help and, therefore, special allotments should be made for this purpose from the funds at the disposal of the Central Government for the welfare of Backward Classes and Tribes;

(*b*) that the third resolution be again commended to the States;

(*c*) in regard to Resolution No. 15, it was generally agreed that there should be an intermediary unit of Local Self-Government between the Panchayats and the State and that this unit should have specific allocations of work. It may function not only as a supervisory body over the Panchayats but also as a co-ordinating agency and should also be given specific powers for carrying out other works. On the question of representation it was considered that there should be adequate representation of Panchayats on this body.

As regards the powers and functions *vis-a-vis* this unit and Panchayats it was felt that there should be a definite allocation of functions for the two bodies. It was, however, felt that the pattern could not be

uniform throughout the country in view of differing conditions and different stages of development in the States;

(*d*) as regards Resolution No. 18, there should be a definite scheme formulated for training of those serving on Panchayats in the Second Five-Year Plan of the States. This training should be open to all citizens. The attention of the Council was drawn to the training available for the staff of Local Bodies at various centres under the auspices of the All-India Institute of Local Self-Government.

### Resolution No. 2.

The Council considered the review of the progress made in regard to the implementation of the resolutions passed by the Local Bodies Committee of the Second Conference of Local Self-Government Ministers and resolves as follows:—

(*a*) the Council conveys its gratitude to the Government of India and the Planning Commission for the loans for Urban Water-supply and Drainage Schemes and subsidies for Rural Schemes. As these schemes are very important and have caught the imagination of the people throughout the country, the Council reiterates strongly the demands made in those resolutions. It is further recommended that the rate of interest on loans granted for the water-supply and drainage schemes in Urban Areas may be reduced;

(*b*) the Council reiterates the demands made in Resolution Nos. 4, 5 and 7.

### Resolution No. 3.

While reiterating Resolution No. 1 of the Committee of Local Bodies of the Second Conference of Local Self-Government Ministers, the Council considers that there should be a definite place for Local Bodies in the Second Five-Year Plan, keeping in view (*a*) their role in the implementation of Local Development Programmes and (*b*) the principles on which financial assistance is to be made available to them, not only by the State Governments but also by the Central Government to supplement their own resources. The Council, therefore, strongly recommends

that in the States and Central Second Five-Year Plans now under preparation, the development plans relating to the sphere of Local Self-Governing Institutions should be dealt with under a separate head.

RESOLUTION *No.* 4.

Resolved that the proposals of the Taxation Enquiry Commission and the Local Finance Enquiry Committee in respect of local finances be referred to the Executive Committee of the Council who shall request State Governments to furnish them with their views within two months and themselves report within another two months.

RESOLUTION No. 5.

Resolved that the question of funds for Local Development Schemes in the Second Five-Year Plan and creation of a development fund for the maintenance of schemes implemented in the plan period also be referred to the Executive Committee.

RESOLUTION No. 6.

The Council draws the attention of the State authorities to the urgent necessity of providing sanitary and hygienic conditions in the village areas. Health, Education and public co-operation are needed. The Council welcomes Shri Gulzarilal Nanda's note, dated the 21st June 1955 on this question and invites the State authorities to enlist the services of voluntary organizations for this work.

RESOLUTION No. 7.

This Council reiterates Resolution No. 6 of the Government Committee on Local Bodies of the Second Local Self-Ministers' Conference and resolves that as clearance and radical improvement of slum areas is of great national importance, it should be given the highest priority and that the Government of India should liberally subsidise the implementation of approved slum clearance schemes.

The Council advises the Ministers of the States to send in concrete plans for the removal and improvement of slum areas, which will perforce be a gradual

process, stating how much subsidy they require from the Centre and how much the State Government and Local Body can provide. These schemes should be included in every State's Second Five-Year Plan. The Council also advises all State Governments to restrict new buildings in urban areas except under planned development.

RESOLUTION NO. 8.

The Council recommends to all State Governments to take such steps as may be necessary—

(*a*) to secure active co-operation of citizens in the day-to-day working of Local Bodies, and

(*b*) to consider the advisability of making provision in Panchayat Act, where such provision does not exist, for ways and means for bringing about conciliation between litigants and for settling village disputes.

RESOLUTION NO. 9.

Resolved that an Executive Committee be constituted with the following members:—

(1) Union Minister for Health—*Chairman.*

(2) Minister for Local Self-Government, Bombay —*Member.*

(3) Minister for Local Self-Government, West Bengal—*Member.*

(4) Minister for Local Self-Government, Uttar Pradesh—*Member.*

(5) Minister for Local Self-Government, Andhra —*Member.*

(6) Minister for Local Self-Government, Mysore —*Member.*

(7) Minister for Local Self-Government, Pepsu—*Member.*

(8) Minister for Local Self-Government, Vindhya Pradesh—*Member.*